ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక



4 అణాలు
28-1-53

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



పంచతంత్రం
మిత్రలాభం
కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి
"ఊరూరా పర్యటిస్తూ-భిక్షాటన మొనరిస్తూ-ఒకనాడొక విప్రునింటి-కేగి భిక్ష మడిగాను.-ఇంతలోన ఆకాశం-చిల్లులు పడినట్లు వాన-కురియుట మొదలెట్టినది.
'వర్షానికి భయపడి' తల దాచుకొనగ ని'మ్మని నే నడుగగ ఆ బ్రాహ్మణుండు 'సరె లోనికి ర'మ్మనెను
'నే నాకచో నొదిగియుండ-ఆతనిపుడు తన భార్యను-పిలిచి యిట్లు చెప్పినాడు.
"పుష్య, విశాఖ, రేపు-ఉత్తరాయణ పుణ్యకాలము.-విప్రవరులను పిలిచి వారికి-అన్నదానము చేయవలెనే.-ఇంట సరుకులు ఏమివున్నవో-చెప్పవే త్వరగా!"
"అయ్యో దశ! మనయింట సరుకులు, సామాన్లూనా? ఎక్కడినుం-చొస్తాయి"
"ఓహో నువ్వెపుడింతే! ఎంత తెచ్చినప్పటికీ లేదు, చాలదంటావు!! అత్యాశకు పోతే ఆ ఆశబోతు నక్కలాగ భంగపాటు తప్పదు మరి!"
"ఆ కథేమిటి? దానినైన మేమి?
అధిష్ఠాన పురంలోన వేటగాడు ఒకడు కలడు.
వాడొకనాడడవి కేగి హరిణమ్మునొకదాన్ని చంపి తిరిగివచ్చుచుండగ నొక అడవి పంది ఎదురైంది
'ఆహా! నా భాగ్యమేమి?'-అని మురిసిన బోయవాడు-విండు-శరము సంధించి-పందిపైన విసిరాడు.
అమ్ము తగిలి అడవి పంది-కోపంతో ఘుర్ఘురిస్తూ-ఎగిరి ఎగిరి దూకివచ్చి-వేటగాని నొక్క వేటు-తోటే పరలోకానికి-సాగనంపి తనుకూడా-తాళలేక చచ్చింది.
ఇంతలోన నక్క యొకటి ఆకలితో ఉసూరు మంటు అచ్చటికే వచ్చింది.
"ఎవరి మొహం చూశానో! నక్కతోక తొక్కానో!! ఎంత తిండి దొరికిందో!!! ఆహా! జన్మతరియించెన్!!!!
"గట్టి చిక్కు-వచ్చినదే!-రుచ్యమైన లేడి కూనే-కమ్మనైన వేటగాడు-తీపి తీపి అడవి పంది;-ముందెవరిని తినవలెను??-ఓహో! ఇది వింటి నారి!-ఇది కూడా తినవచ్చును.-ముందిప్పుడు వింటి నారి-తిని పుదరం నింపుకొందు.-ఈ మాంసం ఎక్కడైన-దాచుకొని ప్రతిరోజూ-కొస్త కొస్త తింటాను."
ఆ విధముగ అత్యాశకు-పోయి నక్క-వింటి నారి-కరకరమని కొరికింది.-వింటినారి ఎక్కు పెట్టబడి యుండుట మూలంగా-తెగి తెగుటతోనే తపీ-మనుచు నక్క మూతి మీద-చావుదెబ్బ కొట్టినది;-నక్క చచ్చిపోయినది!

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 45
సంచిక 22
28.1-53


నందన మాఘ శుద్ధ చతుర్దశి బుధవారము



శ్రీరాములువంటి త్యాగధను
లను సృష్టించి అమరజీవి
యైన మహాత్ముడు.

విషయానుక్రమణిక

[illegible]



[రాగం : ధన్యాసి]

పరాకు సేయుట పాడిగాదురా
పరమపురుష వరదా ॥ప॥

సాధులపాలిటి సౌభాగ్యంబని
చాల నమ్మినారా ॥ప॥

ధన్యాసి రాగంలో, ధనుర్మాసంలో, ప్రాతఃకాల భజన చేయడం చాలా ప్రశస్తంగా ఉంటుంది. తెల్లవారుజామున నాలుగైదు గంటలకు సరిగ్గా స్నానాది అనుష్ఠానములను ముగించుకొని, ఏ రాముల వారి గుడిలోనో, ఏ గోపాలస్వామి కోవెలలోనో చేరి కంచుతాళముల జతయొకటి చేతితో పట్టుకొని పదిమందితో కలిసి సూర్యోదయము అయ్యేవరకు భజన చేసి, స్వామి వారి ప్రసాదమును అనగా, దధ్యోదనం గాని, చక్కెరపొంగలి గాని, పులిహోర గాని, ఒకటి రెండు కబళములు స్వీకరించి "శ్రీ అంజనేయవరద గోవిందా హరి" అని ఒక్కసారి సింహగర్జనం చేసి, గుడిలో జేగంట కొట్టి ఇంటికి చేరగానే, శీతకాలపు చలి అనేది సీతారాముల సన్నిధియందే, భవబంధవిమోచనమైనట్లుగా, హరించిపోతుంది. ఎంతో హుషారుగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు ఆ భజనలో లీనమైపోతే భోజనం కూడా ఎందుకనిపిస్తుంది. చలిబాధ లేకుండా చేసి, ఆకలిదప్పులు కూడా లేకుండా చేసి, ఒకవిధమైన బ్రహ్మానందం కలుగజేస్తే, అంతకన్నా యింకేమి కావాలి! ఆ రవ్వంతసేపయినా, యథాశక్తిగా దేహక్లేశము గాని, మనఃక్లేశము గాని లేకుండా ఆత్మానందం అనుభవించినట్లయితే, ఆత్మవిమోచన అనేది ఆ ముహూర్తంలో యత్నించిత్తు పొందినట్లే అవుతుంది. నిత్యము సంసారతాపత్రయము లలో బడి, గానుగ ఎద్దువలె ఇంటినుండి బజారుకు, బజారునుంచి యింటికీ, యింటినుండి కచ్చేరీలకూ, కచ్చేరీలనుండి యిండ్లకూ తిరుగుతూ విసివి వేసారిపోతూ ఉండే మానవులకు యీ లంపటములో నుండి ఎప్పుడైనా ఒకప్పుడు విమోచన అంటూ లేకపోతే, జీవితం చేదవుతుంది.

గృహస్థజీవితంలో సుఖం లేదనిగాని, సంసారం నిస్సారం అనిగాని వాదించడం వ్యర్థం. అడవిలో కూర్చుండి తపస్సు చేయడం ఎంతకష్టమైన సాధకమో, సంసారంలో ఉండే బాధ్యతలను విధ్యుక్త ధర్మములను సక్రమంగా నిర్వహిస్తూ నిగ్రహంతో వర్తించడంకూడా అంతే కష్టమైన సాధకమే. ఆత్మ పరిపక్వం కొరకై తపస్సు చేస్తూ యోగి ఎంత తపిస్తాడో, సంసార తాపత్రయముల మూలంగా సంసారి కూడా అంత తపిస్తాడు. ఉభయులూ కొన్ని జీవిత నియమ నిగ్రహాలకు బద్ధులై ఉండాలి. అయితే, యోగికిన్నీ గృహస్థుకున్నూ వ్యత్యాసం ఎక్కడ ఉందంటే, యీ సంసారంలో సౌఖ్యమే లేదంటాడు యోగి – ఈ సంసార సౌఖ్యం అనేది ఒక నిషావస్తువు వంటిదనిన్నీ, అది తాత్కాలికమైన ఉద్దీపన పుట్టించి కొంత ఖుషీ కలుగజేస్తుందేగాని, స్థిరమైన నిర్మలమైన ఆనందం కలుగజేయదనిన్నీ, రోగియైనవాడు వాదిస్తాడు. ఈ ప్రపంచ వ్యవహార కర్మకాండలో దిగినవాడు బురదగుంటలో దిగబడినట్లుగా, అంతకంతకు అందులో అనేక అవస్థలుపడి అంతు తెలియని అగాధంలోకి పోతాడని యోగుల భయము. మద్యపానం మొదలైన దుర్వ్యసనముల వంటిదే యీ సంసారవ్యామోహం అంటారు.

సంసారవ్యామోహంలో తగుల్కొన్నవారికి మోక్షమార్గం కన్పించదనిన్నీ అట్టివారు కూపస్థమండూకములాగున తమ యిల్లు, తమ ఇల్లాలు తప్ప తదితర జీవితపరమావధి లేదన్నట్లుగా అజ్ఞానులై ప్రవర్తిస్తారని ప్రహ్లాదుడు హెచ్చరించాడు. చిట్టచివరకు

యీ ప్రహ్లాదుడే, వివాహం చేసికొన్నాడు. అతని సంతతివాడే బలిచక్రవర్తి. లోకానికి ప్రహ్లాదుడు బోధించిన వైరాగ్యం స్వవిషయంలో వేరే విధంగా వర్తించింది. తండ్రియైన హిరణ్యకశిపునకు ప్రహ్లాదుడు ఉత్తరక్రియలు చేశాడు. "పరలోకక్రియలు చేసి భూసురోత్తములచేత నభిషిక్తుండయ్యె", రాజ్యపరిపాలనాభారం కూడా వహించి చాలా రాజ్యతంత్రం నడిపించినట్లుగా తెలుస్తోంది.

"కంటిరే మనవారు ఘనులు
గృహస్థులై విఫలులై
కైకొన్న వెఱ్ఱితనము"

అని గృహస్థాశ్రమాన్ని నిరసించిన మహానుభావు డితడు. ఇతడు సాక్షాత్తు వైష్ణవ భక్తుడు.

ఈ వైష్ణవభక్తిలో ఉన్న విశిష్టలక్షణమే యిది. ఎంత వైరాగ్యం అది బోధిస్తుందో అంత వ్యవహారబాధ్యతలను భరించడానికి సిద్ధం కావలెనంటుంది. శ్రీకృష్ణభగవానుడు కని పెట్టి తన పేరుమీదుగా ప్రతిపాదించిన గొప్పసిద్ధాంతమే ఇది. అర్జునుడు యుద్ధరంగంలో చాలా విషాదంపొంది తన సోదరులను బంధువులను యుద్ధంలో చంపడానికి మనసొప్పక వెనుకంజవేశాడు. ఆ సందర్భంలో అర్జునునకు అద్భుతమైన తత్త్వోపదేశం శ్రీకృష్ణుడు చేశాడు. "ఈ పని చేసే కర్తను నేనే" అని చెప్పుకొనుటకు తగిన కర్తృత్వం మనకు లేదన్నాడు. నీవు చేసే పని ఏదైనాసరే, "భగవంతుని ప్రీత్యర్థం చేస్తున్నాను" అని త్రికరణ శుద్ధిగా చెయ్యమన్నాడు. ఆ పనియొక్క ఫలిత పర్యవసానం కూడా నీ చేతులలో లేదు. ఫలితము కూడా భగవంతుని యిష్టానుసారమే నిర్ణయం అవుతుంది. కనుక నీవు చేసిన పనియొక్క ఫలితం ఫలానా విధంగా ఉండవలెనని కోరడానికి నీకు అధికారం లేదు. "కృష్ణార్పణం!" అని కృషి చెయ్యడమే నీవంతు. భగవంతునిమీద పూర్తిగా భారంవేసి నీవు యుద్ధం చేస్తున్నప్పుడు, ఆ యుద్ధాన్ని భగవంతుడే చేస్తున్నాడని గ్రహించాలి. కనుక, యుద్ధం, యుద్ధక్షేత్రం నీవి కావు. విజయం నీది కాదు. పాలం నీది కాదు. ఫలం నీది కాదు. ఈవిధంగా జీవితం భగవదర్పితంగా గడిపితే చాలు. నీవు వేరే యజ్ఞయాగాదులు ఏమీ చేయనక్కరలేదు. యోగాభ్యాసాలు కూడా చేయనక్కరలేదు. "సంతత శ్రీమన్నారాయణ పాదపద్మయుగళీచింతామృతాస్వాద సంధానుండవై" సంసారం చేస్తూ ఉండు. భక్తిప్రపత్తులతో భగవంతుణ్ని నమ్మి భగవంతుని బస్సులోకి ఎక్కి జీవయాత్ర సాగిస్తే, సరాసరి వైకుంఠపదవికి చేరుతావు. ఇంతకంటే సులభగ్రాహ్యమైన సుసాధ్యమైన తత్త్వోపదేశం ఇంకొకటి కన్పించదు.

"కృష్ణార్పణం!" అని కొట్టుకొన్నారు కురువీరులు. భారతసామ్రాజ్యం ఆ భారత యుద్ధం తర్వాత ఏమైంది? దాని ఫలితం విషయమై ఆందోళన పడవద్దని అదివరకే శ్రీకృష్ణుడు చెవి నిల్లుకట్టుకుని బోధించాడు. ఆ శ్రీకృష్ణులవారుకూడా భారతయద్ధానంతరం అవతారంచాలించారు. అటుతర్వాతనే కలియుగం ప్రారంభమైంది. వారు ధర్మప్రతిష్ఠాపనార్థం భారత యుద్ధాన్ని ప్రోత్సహించి జరిపించామన్నారు. శ్రీకృష్ణావతారం ఎందుకు వచ్చిందయ్యా అంటే ఈ లోకంలో ధర్మసంస్థాపన చెయ్యడానికి వచ్చిందన్నారు. కాని చిట్టచివరకు జరిగింది ఏమిటి? ఆ శ్రీకృష్ణులవారు అవతారం చాలించగానే కలియుగం ప్రారంభమైంది. కలియుగంలో ధర్మం నాలుగుపాదాలమీద నడువదుఅన్నారు.

ఈ కలియుగంలో వర్ణాశ్రమ ధర్మములు భ్రష్టమైపోతాయి అన్నారు. కాబట్టి శ్రీకృష్ణులవారు చేసిన ధర్మప్రతిష్ఠాపన ఏమిటి? ధర్మమునకు కళంకం వచ్చిన కారణంవల్లనే ఆయన అవతారం ఎత్తారు. ఆయన పోగానే ధర్మకళంకం మరింత విస్తరించి, కలియుగం ప్రారంభమైంది. ఉత్తరాయణ పుణ్యకాలంలోనే భీష్ములవారు అంపశయ్యమీద మరణించారు. భీష్ములవారు నిర్యాణంపొందిననాడే మకరరాశిలో సూర్యుడు ప్రవేశించిఉండవచ్చు. ఈమకర సంక్రాంతి సమీప కాలమే మహాభారతయుద్ధం జరిగినకాలమనిఊహించాలి. అప్పుడే భీష్ములవారు విష్ణుసహస్రనామాలను ఉపదేశించియున్నారు. వైష్ణవమతానికి గట్టి పునాది ఆనాడేపడింది. "శ్రీమతే రామానుజాయనమః" అనేరామానుజమతానికి ఆనాడే నామరూపాలు ఏర్పడ్డాయి.

రామానుజులవారు అవతరించి, ఆ వైష్ణవ భక్తిలో ఉన్న మూలతత్వం మరొక్కసారి సమూలంగా సర్వలోక సంగ్రహార్థంగా నిర్వచించారు. భగద్గీత అంతా శోధించి, ఒక్క విషయం నొక్కి వక్కాణించారు. "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ" అని భగవద్గీతలో ఉంది. అన్ని ధర్మములను విసర్జించి నన్ను

కళింగదేశపు చాటువులు-1

[నవరసోల్లసితమైన పదకవిత్వానికి, దండక కవిత్వానికి ప్రసిద్ధి చెందిన నడిమింటి రామజోగికవి పొడుము కాయతీరును గూర్చి చెప్పిన పద్యము.]

పుడమిని గుజరాతి నశి
కుడి పార్శ్వపు చన్ను మొలక కులికెడు దగు నీ
పొడికాయ తీరు వహవా
పొడసూపక మున్నె బుద్ధి పుట్టక యున్నే*

ఈతని భల్లాణ దండకము గూర్చిన పద్యము.

రాణదలిర్పఁ జెప్పెఁ గఘురాముని కంకిత మిచ్చినాడ భ
ల్లాణ చరిత్ర దండక మలక్ష్యము సేయగబోకు డాంధ్రగీ
ర్వాణ రసజ్ఞులైన కవి వల్లభులార! పరీక్ష సేయుడ
క్షీణ పదార్థ గర్భరససిద్ధమదీయ కవిత్వ తత్త్వమున్

[*విశాఖపట్టణ మండలమున బొబ్బిలియందు ప్రశస్తములైన తీరులు గల పొడుము కాయలు దొరకును. బొబ్బిలి పొడుము కాయలని ప్రసిద్ధి.]

సేకరణ: శ్రీ నిడుదవోలు వేంకటరావు.

కాలక్షేపం

ఒక్కనినే శరణుజొచ్చి ఉంటే అంతే చాలు - నీకు ముక్తిలభిస్తుంది. నియమ నిష్ఠలు గాని, యజ్ఞయాగాదులుగాని, యోగాభ్యాసాలుగాని, ఏమీ చేయనక్కరలేదు. వైష్ణవుడు యజ్ఞాలు చేసి కుండలములు చెవులకు తగిలించుకొని సోమయాజినని చెప్పుకో నక్కరలేదు. సంసారం విడిచి వానప్రస్థం గాని, సన్యాసంగాని స్వీకరించ నక్కర లేదు. వర్ణాశ్రమ ధర్మాలన్నీ విసర్జించినా సరే, నియమ నిగ్రహాది శౌచ స్నాన సంధ్యాది అనుష్ఠాన ధర్మములను విసర్జించి నాసరే, "ఓం నమో నారాయణాయ" (నారాయణునకు నమస్కరించుచున్నాను) అనే తిరుమంత్రం జపిస్తూ "సంతత శ్రీ నారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాద సంధానుండై" ఉంటే చాలు ఆత్మ పరిపక్వమై ముక్తి లభిస్తుంది.

పైన చెప్పిన అష్టాక్షరీ తిరుమంత్రం ఒక్కటే ముక్తికి మార్గం అన్నారు. యజ్ఞయాగాదులతోను, తపజప హోమాదులతోను అగ్రకులాలవారు మునిగి తేలుతూ ఉంటారు. రోజుకు ముమ్మారు స్నానములు చేసి మడిబట్టలతో తడిబట్టలతో ప్రొద్దుగడుపుతూ ఉంటారు. తమ సమీపానికీ సాన్నిధ్యానికీ యితర కులాలవారు రాకూడదనిన్నీ తాకకూడదనిన్నీ వాళ్ళు తాకితే, స్నానం చేసినవాళ్ళు మళ్ళీ సచేల స్నానం చేయవలెననిన్నీ వాదిస్తారు. ముక్తికి ఈ అగ్రకులాలవారి నిష్ఠలతో నిమిత్తం లేదు గనుక, భక్తి ఒక్కటే ముక్తిమార్గం కనుక, భక్తిసాధనలో అందరికీ సమాన ప్రతిపత్తి ఉండవలెనన్నారు. ఇదే రామానుజకూటం. అన్ని కులాలవారికీ సమాన

ప్రతిపత్తి అంటే ఏమిటి? అక్కడే వచ్చింది అసలైన నిసలైన పేచీ – తిరుమంత్రంలో ఉండే తిరుగుడు అంతా ఇదే. "శ్రీమతే రామానుజాయ నమః" అన్నవారందరూ శ్రీవైష్ణవులే. వైష్ణవులన్న తర్వాత అగ్రవర్ణమూ లేదూ అంత్యవర్ణమూ లేదు. అందరూ సమానకూటంగా ఉండాలి. "భాయి! భాయి!" అనాలి. అదే రామానుజ కూటం. అందరూ సహపంక్తిగా దధ్యోదనం వగైరా ప్రసాదాలు స్వీకరించడానికి అభ్యంతరం లేదు. సహపంక్తి భోజనాలు చేయడం పర్వదినాలలోనైనా సర్వసాధారణవిషయం కావచ్చునన్నారు. కాని, ఈ ఆహార విహార విషయాలలో ఎవరి రుచిభేదాలు వారివి. సాత్వికాహారం తినేవారు, రాజసాహారం తినేవారు, తామసాహారం తినేవారు, మద్యనిషేధం కలవారు, మద్యమాంసనిషేధం లేనివారు, అనేక రకాలవారు ఒక్క కూటంగా చేరినట్లయితే, ఎవరి సంస్కారవాసనలు వారివే అన్నట్లుగా నిలిచి ఉండవు. అది అసంభవం. లోకానుభవానికి విరుద్ధమైన విషయం. ఇంగువ వాసన గులాబీ పువ్వుకు అంటవచ్చు. కాని, గులాబీవాసన ఇంగువకు అంటదు. తామసాహారంలో ఉండే ఖుషీ, నిషా, సాత్వికాహారంలో సాధారణ మానవులకు కన్పించదు. పకోడీలలో ఉండే మజా పాలు తాగితే ఉంటుందా? ఈ విషయాన్ని ఆచార్యులవారు గ్రహించి ఉండినట్లయితే, యీ రామానుజకూటంవల్ల సామాన్యజనానికిగాని సంఘానికిగాని సంస్కారం సంక్రమిస్తుందని స్వప్నంలోనైనా భ్రమించి ఉండేవారు కారు. "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనే ధర్మనామూలంగా, ఏ నియమం లేకుండా యథేచ్ఛగా ప్రవర్తిస్తూ, "అడియేన్ దాసోహం" అంటే చాలు ననుకున్నారు. దాసుని తప్పులన్నీ ఒక్క దండంతో సరిపోతాయి అన్నారు. "తిరువడిఘళే" అని వైష్ణవస్వామికి పాదాక్రాంతుడై చక్రాంకితాలు పొంది, తిరుమార్ణం ధరించితే చాలు, తిరుపతికొండ ఎక్కినట్లుగా తిరుగు లేకుండా పరుగు పరుగున పరమపదం చేరవచ్చునని ఊహించారు.

"సతతము సంధ్యకున్ శుభము;
  స్నానజపాది విశేష సత్క్రియా
తతికిని మ్రొక్కు; దేవ పితృ తర్పణ
  చర్య కశక్తియుక్తుడన్;
మతి గరుణింప; నొక్క
  నియమస్థితిం – గంసరిపున్
    యదూద్వహున్
స్తుతి యొనరించి కల్మష
  విదూరుడ నౌదు ననన్యకర్మతన్."

తా॥ నిరంతరముగా సంధ్యావందనమునకు స్వస్తి చెప్పినాను. స్నాన జపాది సత్కర్మజాలమునకు ఒక సలాము; – దేవలకు పితృదేవతలకు తర్పణములు వగైరాతి పనులు చేయడానికి నేను అశక్తుడను... ఇక దేవుడు చాలా మేలుచేస్తే, ఒక్క నియమస్థితిమాత్రమే నాకు ఉంది. కంసారియైన యదునాయకుడను శ్రీకృష్ణుని స్తుతి చేసి, ఏ విధమైన యితర కర్మకాండలు లేకుండానే కల్మషరహితుడ నౌతాను.

(55-వ పేజీ చూడండి).

కళింగదేశపు చాటువులు - 2

[విశాఖ మండలమున శృంగవరపుకోటనివాసి కన్నెమురిలి చంద్రరాజు అను భట్రాజు చెప్పినచాటువులు.]

వాసనలేని పూలు, మగవానికి లొంగనియాలు, నీళ్లపై
వ్రాసినవ్రాలు, దానమున వాసి జెలంగని కేలు, సంతతో
ల్లాసములేని మేలు, బవరంబున రిత్తగు డాలదేల యా
శ్రీసతి మూర్తి మా*రఘుపురీనిలయేశ! రమేశ! కేశవా!

కీరములేని తోట, మదికిం దమి గూర్చని పాట, చేనికిన్
నీరములేని బాట, సభ నీతులు పల్కనిమాట, రస్తు వి
స్తారములేని పేట, నిను చాల నుతించనిపూట యేలయా
శ్రీరమణీయ మారఘుపురీనిలయేశ!, రమేశ! కేశవా!

సత్తువలేని గోడ, సరసంబుగ నుండని క్రీడ, భూమికి
న్నొత్తుగలేని మేడ, భువినెక్కడ చెల్లని మాడ, పాపముల్
†మర్త్యులు చేయుజాడ, మఱిమానవులెక్కని యోడధారుణిన్
రిత్తగదయ్య మారఘుపురీ నిలయేశ రమేశ కేశవా!

[శృంగవరపుకోట తాలూకా జామియందు నెలకొన్న జనార్దనస్వామిపై అతడు చెప్పినది.]


హీనము లేకనే, జగడ మిద్దఱకున్ సరిపోకనే, సమా
ధానము గాకనే, దొరకు డాలతు యెన్నగరాని మూకనే,
మానము కోకనే, యొకరిమర్మము లెంచుట యోర్వలేకనే
మానవలోకమందగుణమర్దన జామిపురీ జనార్దనా.

---

† పైని పేర్కొనబడిన "రఘుపురి" అనునది యీ మండలములోని చీపురుపల్లి తాలూకాలో నేడు 'రామచంద్రపురము' అను గ్రామము. ఇచ్చట నొక రామలింగేశ్వరస్వామి యాలయము గలదు. మహాప్రసిద్ధుడగు అడిదము సూరకవి తన రామలింగేశ శతకమును కృతి నిచ్చినది యీ రామ లింగేశ్వరునికే. అంతియేకాని కొందఱు విమర్శకులు వ్రాసినట్లు తూర్పుగోదావరీ మండలములోని రామచంద్ర పురము కాదు.]

* [ఇట్టిప్రాసలు ప్రచీన భాషా సంప్రదాయములననుసరించి సాధువులే.]

సేకరణ: శ్రీ నిడుదవోలు వెంకటరావు.



1951 వ సంవత్సరం జూలై నెల 20 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు, విశాఖపట్నం గాజుల వీధిలోని రెడ్నం రంగయ్యనాయుడుగారి మేడమీద, కొడుకుతండ్రిమీదకు లేచాడు.


"వాడీ యింటినుంచి ఎలా కదలడో నేచూస్తా" నంటున్నాడూ ఒక్కగా నొక్క కొడుకు భద్రం. ఈమాటలు విని రంగయ్యగారు ఎంతో కష్టంమీద మానం నిలుపుకున్నారు. భద్రం మేడమీదనుండి చరచర క్రిందకుదిగివచ్చి, భార్యమీద మిషన్ గన్ ఫైర్ లా మాటలు కురిపించి వీధిలోనికి వెళిపోయాడు. పార్వతి నిశ్చేష్టురాలై వంటయింట్లో గరిటపట్టుకుని నిల్చుండిపోయింది. ఇదివరకు భర్త యెన్నో మాట లన్నారు, యెంతగానో హింసించారు, అవసరమనితోచినప్పుడల్లా జవాబిచ్చింది; కానీ యిప్పుడు విన్న మాటలు యెప్పుడూ ఆయననోటివెంట రాలేదు.

ఆరు నెలలనుండి యింట్లో మెల్ల మెల్లగా రేగిన భర్త కోపం, వారం రోజులనుండీమరీ కూడూ అపూ లేకుండా విజృంభిస్తోంది. భర్త వెళ్లిపోయినా, ఆ మిడిగ్రుడ్లతో వికారంగా చూసిన చూపు, కోపంతో పొంగిన అట్టె పొడుగు కాని కొద్దిలావుపాటి శరీరం, హుంకరించేప్పుడు భయపెట్టే ముఖకవళిక ఆమె కళ్ళలోహత్తుకపోయినాయి. నిన్నటినుంచి యేదో సమయాన కళ్ళు తడుపుకుంటూనే వుంటోంది. ఒక్కొక్కసారి దుఃఖం పెల్లుబుకుతోంది. ఆమె సుంద్రని చామనఛాయముఖం గోక్కుపోయినట్లుంది. కూర గిన్నె క్రిందకు దింపి మంటవార్పి మేడమీదకు వెళ్లింది.

మొదట, గోడకు చారబడి కూర్చుని తలదించివున్న అత్తగారుకనిపించింది. ఆదగ్గరలోనే చుట్టవెలిగించి పాలుకుర్చీమీద కూర్చున్న భారీమనిషి ముఖంవేపు చూడబోయి తలదించింది. రంగయ్యగారు, "అమ్మా!" అని పిల్చారు. ఉత్కంఠతో గంభీరమైన మాటల ప్రవాహం వినటానికి అలవాటుపడ్డకోడలు, ముఖం యెత్తకుండా వుండలేకపోయింది. నాయుడుగారి ముఖంమీదపట్టె వర్ణాలు చెమటవల్ల కరగిపోతున్నాయి. ముడతలు తేరిన ఆ ముఖం మరింతగా ముడుచుకుపోయింది.

చుట్ట పారవేసి రంగయ్యగారు అలవాటుకొద్దీ మీసంమీదకు చెయ్యి పోనిచ్చిసర్దుకున్నారు.

సంధ్యాకాశపుటంచున యెరుపు రేఖల కాంతి కిటికీగుండా ప్రసరించి తలుపుకు చారబడి నిల్చున్న పార్వతిముఖంమీద పడుతోంది. రంగయ్యగారు "కూర్చో అమ్మా!" అన్నారు. పార్వతి అత్తగారి దగ్గరగా కూర్చుంది. ఆడపిల్లలులేని లోటు తీర్చిన పార్వతిని ఆయనకూతురుగా చూసుకుంటున్నా, ఆమెకోడలుగానే మెసలింది, మెసలుతోంది. అందుకనే ఆమె మనస్సులో అనుకున్నది గట్టిగా చెప్పలేక పోతోంది. రామం అన్నయ్య యీ యింటినుంచి కదలటానికి వీల్లేదు, మీరు గట్టిగా చెప్పండి, అని ఆమె మామగారిని బ్రతిమాలితే ఫలితం వుంటుందనే విశ్వాసం ఆమె



కుంది. మామయ్యకు చెప్పేపాటి తెలివి కూడదనే ఆమె యింతసేపు నాలిక చివరను ఆడుతున్న యీ మాటల్ని జారవిడువలేక పోతోంది.

వీధిలోనించి "రంగయ్యగారూ!" అన్న కేకతో అక్కడనుంచి ముగ్గురు కదిలారు. నరసమ్మ, పార్వతి మేడ దిగారు. వెంకట్రావు మేడమీదకు వచ్చాడు. చేతికి విసనకఱ్ఱ అందిస్తూ కుర్చీ చూపించారు రంగయ్యగారు. వెంకట్రావు విసనకఱ్ఱ అందుకుంటూనే, "ఎందుకండీ? అసలు నీలగిరిలాంటి స్థలమిది." అన్నాడు.

"ఆ! అడిగానండీ!" అని మళ్ళీ ప్రారంభించాడు. రంగయ్యగారు సర్దుకుని కూర్చుంటూ విషయాలు సాలోచనగా వింటున్నారు.


"అడగటంమాత్రం గట్టిగానే అడిగాను. ఠంచన్‌గా నిల్చుని లెంపలు వాయించినట్లు అడగవలసిన నాలుగు ముక్కలు అడిగేశాను. మీరేమనండి, నా దగ్గర లౌక్యం పనికి రాదు."


రంగయ్యగారు చిరుబొజ్జను నిమురుకుంటున్నారు.

"నాకు తెలుసు, నా లిమిట్స్ నేను దాటిపోకూడదని. మీ రామం తప్పుగా తీసుకోడని ధైర్యంవుంది. ఎంచేతంటే రామం మీ అబ్బాయిలా తొందరపడే మనిషి కాదు. ఇంత చదువు దండగంటారా? యోగ్యుడు మరి ఫడ ఫడమని లెంపలు వాయించినట్లు అడిగితే, చాల మర్యాదగా, నెమ్మదిగా జవాబు చెప్పాడు."

రంగయ్యగారు స్విచ్ వేసి చేతులు జోడించి దీపం మాచి, లేచి చుట్టూతిరిగి గోడలకున్న దేముని పటాలన్నిటికి మ్రొక్కారు. "రామయ్య తండ్రీ!" అంటూ కుర్చీలో మళ్ళీ కూర్చున్నారు. వెంకట్రావు కొంత సర్దుకుని విసురుకుంటూ, "ఏం తీసుకపోతామండీ రంగయ్యగారు! డబ్బు మూలనున్న ముసలమ్మ గడిస్తుంది."

రంగయ్య దగ్గటంవల్ల ఆ విషయం కొంత వెనక్కుపోయింది. చిన్న తువ్వాలుతో ముసలాయన మూతి తుడుచుకుని, "దేనికైనా అదృష్టం వుండాలి బాబూ! అది లేకపోతే బంగారం పట్టుకుంటే బూడిదై పోతుంది. నేనెప్పుడైనా యీ మాత్రం కడుపునిండా తింటాననుకున్నానా? ముడుకులుదిగని గావంచాతో వచ్చాను మరి..." మెల్లగానవ్వి, "నీయింటి సంపదంతా నీ





రెండు సినిమాల్లో బుకింగ్ రాగానే ఆవిడ వాయిదాల పద్ధతిమీద మొత్తం డబ్బు చెల్లించే ఏర్పాటుతో ఒక కంపెనీ వద్ద అప్పుచేసి కొత్త కారు కొనుక్కొన్నది. కొన్ని రోజుల పాటు ఆ కారులో తెగ తిరిగింది. ఆ తరవాత ఆవిడ అదృష్టం బాగుండక మళ్లీ బుకింగ్ రాలేదు. కారు కోసం చేసినఅప్పులు బకాయి పడిపోయాయి.

అప్పు యిచ్చిన ఆ కంపెనీ వాళ్లు రోజుకొక వుత్తరం చొప్పున ఆవిడకు వ్రాశారు. ఒక్కదానికీ డబ్బు వూడిపడక పోయేసరికి ఆ కంపెనీ మేనేజరుకి కోపంవచ్చింది; అయినా ఖాతాదారులతో కటువుగా వుండటం పాడిగాదని "మీరు మాకు యివ్వాలేలిన బాకీ చెల్లించక పోతే, మేము ఆకారును జప్తుచేయక తప్పదని తెలియచేయ విచారిస్తున్నాము. అలా చేయటమే సంభవిస్తే, మీ యిరుగు పొరుగుల వారు ఏమనుకొంటారు!" అంటూ ఒక వుత్తరం వ్రాసి ఆవిడకు పంపించాడు.

ఆరురోజుల తరువాత ఆ వుత్తరానికి సమాధానం వచ్చింది. అందులో యిల్లా వ్రాసివుంది.

"మీ వుత్తరం అందాక నేను మా యింటి ప్రక్కల వున్న వాళ్లందరినీ సావధానంగా కలుసుకొని మాట్లాడాను. వాళ్లల్లో ప్రతిఒక్కళ్లూ కారును జప్తుచేసి పట్టుకుపోవటమనేది సిగ్గుమాలిన పనేననే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు కనుక మీకా విషయము తెల్పడమైనది."

గోడమీద బొమ్మ

అదృష్టమటోయ్! మా కోడలు, పిల్లడి అదృష్టం గానీ!"

వెంకట్రావు తన పెళ్లాం, పిల్లడి విషయం ఒప్పుకోకండా "ఈ సంపదంతా మీ అదృష్టమంటే వొప్పుకోను!" అన్నాడు. రంగయ్యగారు చప్పున అందుకున్నారు. "అబ్బెబ్బే! నాదికాదని నాకు తెలుసు- అదే, ఆ పల్లెటూరినుంచి యీ పట్నానికి తిగలకపోతే..."

"ఆ వరసమ్మగారికి ఆ దేవుడు ఆ ఒక్క అనర్థం తెచ్చిపెట్టేశాడు. అయినా ఏం లోటు వచ్చింది? లక్ష్మీకళ వెయ్యోత్తి దండం పెట్టాలనిపిస్తుంది!"

రంగయ్యగారు తన భార్యనుగూర్చి యిలాంటి మాటలువినడం యిది తొలిసారి కాదు. ఈ వ్యక్తి నోటివెంబడే యిదివరకు లెఖ్ఖలేనన్ని సార్లు విన్నాడు. కాని యీ సారి నవ్వలేదు. రంగయ్యగారే అసలు విషయంలోనికి వచ్చారు.

"అయితే, ఆఫీసులో నేనా యిదంతా?"

"అవునండి. కేరియరులోని రెండు రేకను మెతుకులూ వమిలి గబగబ వెళ్ళాను. లంచ్ టైమయినాకూడా ఏదో కాగితాలతో తల మొత్తుకుంటున్నాడు. బయటకు పిలిచి అడగవలసిన నాలుగు ముక్కలు గబగబ అడిగేశాను."

"ఏమన్నాడు?"

"నా కోపంకొద్దీ రాళ్ళవర్షం కురిపించేశాను కానీ-" కాస్త ఆగి దీర్ఘంగా, "వాడన్నదీ నిజమేననిపిస్తోంది. పాపం! సుందరమ్మ మొగుడు యెనిమిది చేతులతో దోచి చచ్చాడా? ఆడముండ యేం నిలుపుకుంటుందండీ! మగదక్షత అంటూవుంటే...!"

"వాడు చెప్పిన జవాబేనా అది?"

"హాఁ...చాలా యోచించే మాట్లాడేడనిపిస్తుంది."

"బాబూ! నువ్వెందు కడిగావోయ్!" రంగయ్యగారు లేచి కిటికీ దగ్గరగా వెళ్ళి నిల్చున్నారు. వెంకట్రావు కాస్త తొట్రుబాటుపడినా, తమాయించుకుని జోరుగానే అన్నాడు. "మీ కోడలు ప్రొద్దున్నే చెప్పింది; యిలా అత్తారింటికి వెళ్ళిపోతున్నాడని. మరి భరించలేకపోయాను. పసికందుని తెచ్చి పెంచారే! బి. ఏ. వరకూ చదువు చెప్పించి, వుద్యోగంలో వేయించి యింతా చేశారు—కన్న కొడుకుకన్న ఎక్కువగా చూసారే, ఈ ఆరు నెలల్లోను అత్తారి వాడవ వలసిందే? ఎవడో చాతకానివాడయితే నాకెందుకీ ఆరాటం? చెప్పకోదగ్గ మనిషండీ వాడు—మంచికీ, వయసుకీ ముడి పెట్టకండి! చిన్న పిల్లాడు మంచివాడైతే మనం మ్రొక్కవలసిందే!"

ఇంత పెద్ద సమర్థనతో కూడుకున్న సమాధానంకు రంగయ్యగారు ముఖంత్రిప్పి, "నువ్వడగటం తప్పని అనలేదు నాయనా! నీ మాట నిలబెట్టే పరిస్థితి కాదు. నీకు తెలీదు!"

దాని తరువాత ఆయన మాటలకు ఎదురుచూస్తున్న వెంకట్రావు కొంతసేపటికి, "నాకేం అర్థంకావడం లేదండీ! ఎవడో తప్పు చేసాడంటే వాడి వయసు, ప్రపంచానుభవం కూడా చూడాలి. రామం గడ్డితిన్నాడని మీకు తోస్తే పిలిచి లెంపలు వాయించి మరీ చెప్పడం మీవిధి. నాదగ్గర లౌసుగు పనికిరాదు."

రంగయ్యగారు దగ్గరగావస్తూనే, "కోపగించుకోకు బాబూ! దురుద్దేశంతో వున్న మనిషికీ, టక్కుతో వున్నవానికీ, పొరబోతుకీ యెవరూ యేం చెప్పలేం?"

"అయితే రామంకు......" అర్థోక్తిలో రంగయ్యగారు వెంకట్రావును అడ్డి, "రామ రామ! నా యింటిసంగతి నీకు పూర్తిగా తెలియదు నాయనా! అందులో నా పరిసితి...!"

ఎదురుగా కొండంత మనిషి గాలికి ఎగిరిపోయినట్లు మాట్లాడుతూంటే వెంకట్రావు ఒళ్ళు గగుర్పాటు చెందింది.

అయితే ఆయన యిచ్చిన సమాధానంలోని అంతరార్థం తెలుసుకోని యింటికి వెళ్లి ఆలోచించేవరకూ స్ఫురించలేదు.

వెంకట్రావు వెళ్ళిన అయిదు నిమిషాలకే రామారావు వీధిలోంచి వచ్చాడు. ఇల్లంతా మూగపోయినట్లుంది. పార్వతి కూడా అన్నయ్యవైపు చూడలేదు. నరసమ్మ వాకిట మంచంమీద చారబడి వుంది. రామం దగ్గరకు వెళ్ళగానే ఆమె లేచి కూర్చుంది. రామం ప్రక్కనే కూర్చున్నాడు. నరసమ్మ ముఖం మేనల్లునికి చూపించకూడదని ప్రక్కకు త్రిప్పివేసింది. చెల్లాయి తను వచ్చినట్లు గమనించనట్లే సంచరిస్తోంది. ఇల్లు కదలటం తను వూహించినంత సులభమైనపని కాదని తనకు యిప్పుడే యిదివరకు కన్నా బాగా తట్టింది. ఐనా తను ఈయిల్లు కదలాలనే చెక్కుచెదర లేదు.

కాళ్ళీడ్చుకుంటు మేడమెట్లుయెక్కాడు. అప్పుడే కాళ్లు వణికి పోతూండడంవల్ల చేరువగా నున్న గోడనానుకుని నిల్చున్నాడు. రంగయ్యగారు, ముఖం చూపించడానికి సిగ్గుపడుతున్న మేనల్లునితో, "రా బాబూ!" అంటూ ప్రశాంతంగా పిలిచారు. జంకుతూనే వెళ్ళి నిల్చున్నాడు. "కూర్చో నాయనా!" అంటూ కుర్చీ చూపించారు. అయినా రామం యిదివరలా ఆయన కెదురుగా కూర్చోలేదు. రంగయ్యగారు, ప్రసన్న భావంతో అన్నారు: "అవునురా! ఇంకా చిన్నపిల్లాడివే? పెద్ద చదువు చదివావు, నలుగురి గుమస్తాలమీద పెద్దననిపించుకుంటున్నావు, మాకు నీ కొడుకు నెత్తుకునే అదృష్టంవుంటే అదీ... కూర్చోరా బాబూ! కూర్చో!"

రామం కూర్చున్నాడు. మేనల్లుడు ఎందుకు వచ్చాడో తనకు తెలుసు. తను చెప్పాలనుకున్నది, వాడి నోటివెంబడి ఆ విషయం వొక్కమాట రానిదే తను చెప్పకూడదని అనుకున్నారు.

కొంతసేపటికి రామంఅలా తలదించుకునే, "అంతా మీకు తెలుసు!" అని మరి పెదవి కదపలేకపోయాడు. రంగయ్యగారికి నిజంగా అంతా తెలుసు. ముఖంప్రక్కకు త్రిప్పి "అయితే బాబూ! వెళ్లటానికే నిశ్చయించేవన్నమాట!" జవాబులేకపోయినా అవునన్నట్లు తల ఆడించటం రంగయ్యగారు చూశారు. పెద్దకంఠం కొద్దిగా దిగజారింది. "బాబూ! అత్తవారింట అల్లుడు వుండకూడదని పెద్దలంటారు. వెంకట్రావుతో నువ్వు చెప్పింది సమంజసంగానే వుంది. అయినా నాకొక అనుమానం—అదే అసలు కారణమైతే—యీ నాలుగేళ్ళలోను, మొగదిక్కులేకండా దివ్యంగా గడిపిన సుందరమ్మకు యిప్పుడే ఆ అవసరం యెందుకువచ్చిందా, అని...?"

జీవితంలో మొట్టమొదటిసారిగా మేనమామదగ్గర నిజాన్ని మరుగుపరుస్తున్న రామం, యీ మాటలతో సగం నీరసించిపోయాడు. మళ్లీ రంగయ్యగారు మెల్లగా అన్నారు- "మేడ మిద్దెలు నేనూ గడించాను నాయనా! ఏం వుంది? నా బ్రతుకేంటో నీకూ తెలుసు -" పెద్ద నిట్టూర్పువిడిచి, "ఏది ప్రాప్తముంటే అదే వొస్తుంది - అలా అని పెళ్ళాన్ని చంపేసి అమ్మా అంటూ తల మొత్తుకుంటే పలుకుతుందా? ఉన్న గౌరవం కొల్పుకుని, నలుగుర్లోను హాస్యంగా బ్రతికాలంటే—యేమిలాభం? అందంగా వున్నాయని కోడి వెంట్రుకలు బుర్రను దోపుకోకూడదు బాబూ! మన కట్టుబొట్లలో మనం వుండాలి!"

రామం యింతవరకూ చిత్తస్థైర్యాన్ని మంటకలిపేసుకున్నాడు. మామయ్య చెప్పిన విషయాలన్నిట్లోకన్నా ఒకే ఒక మాట తన హృదయాన్ని పట్టుకుని బాధిస్తోంది. ఇంకా ఆయన చెప్పాక వెళ్ళిపోతున్న మాటలన్నీ మనస్సుకు పట్టలేదు. తన బ్రతుకేంటో రామంకు తెలిసినంతగా యింకెవరికీ తెలీదు. తనేదో మామయ్యకు ద్రోహం తలపెట్టాడు. చప్పున, "క్షమించండి" అంటూ ఆయన మాటలకు అడ్డువచ్చాడు.

రంగయ్యగారు వెనువెంటనే "నిన్ను వెళ్ళవద్దని అనలేదు బాబూ! సాధకబాధకాలు చెప్తున్నాను. వెళ్ళాకమాత్రం యెటువంటి పరిస్థితుల్లోను తిరిగిరాకు. వాళ్ళ యింటిమనిషిలా మెసలి ఆసంసారం చక్కజేయి నాయనా! వాళ్ళ తప్పులు ఒప్పులుగా తీసుకో, వాళ్ళ అసహనాన్ని సహించు. వాళ్లు కోపంతో అంటే సంతోషంగా స్వీకరించు..."

ఆగిఆగి అంటున్న ఆ మాటలు, తను యిల్లు కదలటానికి అసలైన కారణాన్ని చెప్పాలన్న ఆతృతను అణచివేశాయి. కంటిరెప్పలు చెమ్మగిల్లాయి. గొంతుక పట్టుకపోయినా "నే వెళ్ళను" అని మాత్రం అనగలిగాడు.

"తప్పు నాయనా! మాటిచ్చి లేదంటే మహాపాపం! మాకు నేనేదో బాధపడిపోతున్నాననుకుంటున్నావా?" చిన్ననవ్వు నవ్వి, "నా కెప్పుడూ నీ విషయమై విచారమే లేదోయ్! ఎక్కడున్నా, యెప్పటికైనా నా కష్టసుఖాలను అయ్యవాడవి నివ్వే. ఇన్నాళ్ళూ దాచింది మరి మనసులో దాచుకోలేకపోయాను. అన్నిటికీ ఆ రామయ్యతండ్రి వున్నాడు నాయనా! వెళ్లు, వెళ్లి నీ మంచిచేత ఆ

★ గోడమీద బొమ్మ ★

సంసారాన్ని బాగుచేశావంటే పెంచిన వాళ్ళం; మాకు గర్వం కాదురా!"

ఇంతసేపు వుత్సాహంతో అన్నా రామం ముఖంపైకెత్తలేదు. రంగయ్యగారు దగ్గరగా వంగి రామం ముఖం పైకి లేవనెత్తి, "అదేంటిరా! చిన్నపిల్లాడిలా యేడుస్తావ్? నువ్వేమీ తెలివితక్కువ వాడివనా, నేను బుద్ధులు చెప్పటానికి. నీయిష్టం వచ్చినట్లు కానీ — వెళ్ళాలని వుంటే వెళ్ళు — లేదా అంటే..."

మెట్లదగ్గర అడుగులు జార్చినట్లు అయింది. ఆ చీకటిలో మెరపుతీగలా మాయమయిపోయింది పొంచి వింటున్న పార్వతి. నరసమ్మ యెదుటపడి, రెండు చేతులు నొక్కుకుంటూ, సంతోషంతో హోఁ హోఁ అని నవ్వుకుంటూ, ఆ నవ్వులోనే "అ...న్న...య్య......మా... అన్నయ్య...యిక్కడే...అక్కడకు వెళ్ళరు...వెళ్ళరు!!" అంటూ పిచ్చిదానిలా గెంతుతోంది! అప్పుడే తలుపు త్రోసుకుని వచ్చిన భర్త నిల్చుని చూస్తున్నాడని ఆమె గమనించలేదు.

గడచిన ఆరు నెలలలో సాధారణంగా జరగని విషయం యీరాత్రి జరిగింది. తండ్రీ, కొడుకు, మేనల్లుడు ఒకేసారి భోజనాలవద్ద కలిశారు. భద్రం యింత వేగంగా రావటం మామూలుగా జరగదు. రంగయ్యగారు రెండు మూడు నెలలై సరిగ్గా బట్టల వ్యాపారంలో ఆసక్తి చూపించలేదు. దీనికి కారణం ఆయన దగ్గిరి స్నేహితులకైనా తెలియలేదు. ఎవరైనా తప్పిజారి అడిగితే, "కాలం వస్తోందా పోతూందా అండి! రామాకృష్ణాయని యిప్పుడైనా అనుకోవద్దా?" అనేస్తారు తేలిగ్గా.

పార్వతి మేడమీదకు వచ్చి, అన్నయ్యను, మామయ్యను భోజనానికి లెమ్మంది. తన సంతోషంలో అసలు సంగతి మరచిపోయింది. అన్నయ్యను పిల్చాక, భర్తను పిలవటానికి గదిలోనికి వెళ్ళింది. భద్రం కొరకొర చూసాడు. గబగబ మేడదిగి అందరికన్న ముందుగా పీటమీద కూర్చుని, తొందరగా భోజనం చేస్తున్నాడు. రంగయ్యగారు వెండి కంచం ముందు కూర్చునేసరికి భద్రం సగంభోజనం సరి! ముసలాయన అన్నమునకు నమస్కరిస్తూనే గతుక్కుమన్నారు. ముక్కుసూటిగా భద్రం అడిగిన ప్రశ్న అంత సంక్షోభింప చేసింది. రామం మాత్రం కదలకుండ మెదలకుండ వూరకున్నాడు.

"వూరుకుంటే లాభంలేదు-చెప్పు!" అని మళ్లీ గద్దించాడు భద్రం. ఇద్దరికీ మధ్యగా వున్న రంగయ్యగారు లేచిపోవాలనుకున్నా లేవలేకపోయారు. రామం తలెత్తి భద్రం వైపు చూశాడు. భద్రంకయ్యానికి కాలు మనిషిగా కనిపించాడు. జవాబివ్వకపోతే మామయ్యగారి పరిస్థితి ఏమవుతుందోయని, "అంత కోపం దేనికి బావా?" అన్నాడు.

"బాగా చదువుకున్నావనీ తెలుసు, పెద్దవుద్యోగం చేస్తున్నావని తెలుసు - కానీ యీ యిల్లు నీది కాదని తెలుసుకో! అందుకే యిప్పుడే కదలమంటున్నా...... నేను స్వయంగా మళ్ళీ చెప్పేవరకూ..."

ఆ యెంగిలినోటితో అంటున్న మాటలను వినలేకపోయినా, కయ్యమని వూహించి భరించలేని తల్లి చప్పునవచ్చి కొడుకు నోరుమూసేయటంతో మాటలు ఒకక్షణం ఆగినా, పరిస్థితి మరింత విషమించింది. భద్రం తల్లిచేతిని ప్రక్కకునెట్టి, "ఓహో! నువ్వూ వచ్చావూ? మూగదానివి-ఒక మూలపడివుండక." అనేశాడు. రంగయ్యగారు వెండిపళ్ళాన్ని చ్రున ముందుకు త్రోసి లేచిపోయారు. వంటయింట్లో మూలుగు. అది పొంగి పొరలిన దుఃఖాన్ని అణచి వేయాలని ప్రయత్నిస్తున్న పార్వతి వ్యర్థప్రయాస.

రామం, ఆ క్షణంలో భద్రం పీక నులిపివేశాననుకున్నాడు. కాని క్రింద పెదవి కఱచుకున్నాడు. భద్రం మేడ మెట్లెగ ప్రాకుతుంటే అంతసేపూ రామం చేతిలో అన్నపుముద్దను పట్టివుంచే, వెళ్లిపోతున్న మనిషివైపు కళ్ళప్పచెప్పి చూసాడు. చేతిలో అణగారిన అన్నం ముద్దను అక్కడే జారవిడిచివేసి చెయ్యి కడుక్కున్నాడు.

వంటయింటి గుమ్మందగ్గర నిలబడి, "వస్తానమ్మా!" అన్నాడు. దీనికి సమాధానం రానూలేదు, తను కాంక్షించనూ లేదు. కాలు కదుపుతూంటే ఒక్కసారి ఏడుపు విన్నాడు. ఇన్నాళ్ళూ మెసలిన యిల్లు గొల్లుమంటూందా అనిపించింది. ఏడ్చే ఆయింట యిల్లాలి పాదాలను వంగొని తాకాడు. ఆమె లేచి కొయ్యలా నిల్చుండిపోయింది. ముందుకు సాగిపోయే వాడ్ని గుమ్మంవరకూ సాగనంపి తలుపు గడియ వేసి వెనుకకు తిరిగింది. ప్రక్కనేనిల్చున్న కోడలు యేడుస్తూ, "అన్నయ్య వెళిపోయాడు"అంది. మళ్ళీ గట్టిగా ఏడుస్తూ, "అన్నయ్య వెళిపోయాడు. ఇప్పుడు సుఖంగా వుండండి." రెండు మెట్లెక్కి, "సాయంత్రం అన్నారు - ఒక్క మీ క్రిందే సేవ చేయటానికి వచ్చా కానీ, అందరిక్రిందా కాదని...ఇక చేయించండి... యీ రాయిచేత మీ యిష్టంవచ్చినపని చెయ్యించండి" ఇంకా పైకి యెగప్రాకి, "ఇక మీయింట్లో మీరు వుండండి! అయినా ఏం చేశారు? మా అన్నయ్యను మీరెవరు పంపించెయ్యటానికి - మా అన్నయ్యకీ యీ యింట్లో భాగంవుంది - మా అన్నయ్య కేంలోటు?" ఇంకా ముందుకుపోతూ, "చూడండి మావయ్యగారూ! ఇదేం న్యాయంగా వుందా? మా అన్నయ్య నిలా రాత్రిమీద గతిలేనివాడిలా, అత్తవారింటికి పంపేయటం - ఇంత అన్యాయం యెక్కడైనా వుందా మావయ్యా? మీరు నిజం చెప్తారు-చెప్పండి!"

నరసమ్మ దగ్గరకువచ్చి కోడలి వుద్రేకాన్ని ఆపబోయింది. బలవంతాన క్రిందకి తీసుకపోతూంటే, "మా అన్నయ్యలాంటి మంచి మనిషి యీ లోకంలో లేడు! మా అన్నయ్య కేంలోటు? చెడ్డవాళ్ళే పాడైపోతారని మా అన్నయ్య చెప్పాడు!"

రానురాను యింట్లో నిశ్శబ్దం అలముకుంది. పొరుగు డాబామీదనుంచి యిదంతా వింటున్న వెంకట్రావు డాబా దిగిపోతూంటే, "పాపం! మనిషంటే అలా

ఎదిగిపోయిందిగానీ - పార్వతి వయస్సెంతండీ! మొన్న మొన్నటి పిల్ల!!" అంది వెంకట్రావ్ భార్య రమణమ్మ.

"సరేలే! నువ్విక్కడ గొడబపెట్టక, నడూ!"

2

మరునటిరోజు సాయంత్రం ఐదు గంటలప్పుడు వెంకట్రావు గబగబ రెండో నెంబరు పోర్టు సిగ్నల్ స్టేషన్ నుండి పోర్టు యెడ్మినిస్ట్రేటివ్ ఆఫీసువద్దకు వచ్చాడు. రాముం యింకా కాగితాలు మూసి వేయటానికి ప్రయత్నించకపోవటం చూసి, "ఒకసారిలా వస్తావటోయ్ బావా?" అన్నాడు.

రాముం బయటకు వచ్చాడు. భుజంమీద చెయ్యి వేసి ముందుకు తీసుకపోతూ, "బుర్ర అట్టే పాడుచేసుకోకోయ్! అసలే యింత బలంగా వున్నావ్!" అన్నాడు.

రాముం ఆగాడు. వెంకట్రావు ప్రసన్న వదనంతో "ఆఫీసుకు వేళ కాకండా వచ్చి చీకటిపడ్డవరకూ ఏంటీ కొలువు? ఇంకా కుర్రాడివి—నీకు తెలీదోయ్, యీ దేశంలో బాగా పనిచేసేవాడిని ఛస్తే పైకి రానివ్వరు!"

రాముం నసుగుతూ, "దానికేం గాని బావా...!" అన్నాడు.

"ఆఁ ఆఁ...రక్తం పలచబడితే తెలుస్తుందోయ్! నాకు నలభై యేళ్ళంటే నమ్మేవా డెవడంటాను?"

దుబ్బుగా పొంగిన బుగ్గలతో, పేసవి క్రొవ్వుతో ఎదురుగా వున్న మనిషి వేపు రాముం వచ్చేనవ్వు నాపుకుని చూశాడు.

"ఈమధ్య తిరపతి వెళ్ళేటప్పుడు ఒక మనిషిని చూశాను! ఈకాలం వాళ్ళకి యేం చెప్పినా హాస్యంగా వుంటుందిలే! అడ్డమైనవాడు ఒక పెద్ద సంఘసంస్కర్తైపోతేను!"

"బావా! ఇంతకీ..." రాముం కొంత ఓరణి హెచ్చించగానే, "అందమైన పెళ్ళాం గల మగాళ్ళకే అహంభావం తక్కువంటావూ?" వాఖ్యానించాడు వెంకట్రావ్.

రాముం ముఖం మెత్తి, "ఏమిటి బావా యిదంతా..వేగంగా తేల్చేద్దూ?" అన్నాడు.

వెంకట్రావు మళ్ళీ కుంకుమ బ్రద్దలు కొట్టినట్లుగా చెప్పాడు. "నిన్న రాత్రికి రాత్రి అత్తారింటికి పరుగెత్తావు కదా—ముహూర్తం, మంచీ లేకుండా పారిపోవడమేనా? నిన్న అప్పుడు అనైనా తోచిందికాదేం? నువ్వు యే స్నేహితుడింటికైనా వెళ్ళావనుకున్నాను."

(52-వ పేజీ చూడండి.)

అజావిహాళుని సంతానమే పారసీకులు

పారశీకులు అనగా పర్షియా దేశవాసులు. వీరు క్షత్రియులయొక్క సంతతి వారని మనుస్మృతిలో చెప్పబడినది - (అధ్యాయము 10 శ్లోకము 43-45 చూడుడు)

శనకైస్తు క్రియా లోపాదిమాః క్షత్రియ జాతయః

వృషలత్వమ్ గతాలోకే బ్రాహ్మణదర్శనేనచ

పౌణ్డ్రకాశ్చౌడ్రద్రవిడాః కాంభోజాః యవనాః శకాః

పారదాః పల్హవాశ్చీనాః కిరాతాః దరదాః ఖశాః

"పారదాః" అని పై శ్లోకంలో చివరి పాదంలో చెప్పబడినవారే మాక్సుముల్లరు పండితుడిట్లు వ్రాసెను. భారత దేశమునుండి వాయువ్య దిశగా వెళ్ళిపోయిన వారే జోరాస్టరు మతస్థులు- (పరిషియా దేశములో ఉద్భవించి వ్యాపించిన దే జోరాస్టరు మతము. ఇండియాలో ఉన్న పారసీలు యీ మతస్థులే)

కర్నలు టాడ్ గారు "*Tales of Rajasthan*" రాజస్థాన కథావళిలో యిట్లు వ్రాసిరి.

మహాభారత యుద్ధమునకు చాలా పూర్వమే కొన్నాళ్ళు భారత దేశమునుంచి పరిషియాకు వలసపోయి యుండిరి. (మనుస్మృతి గ్రంథం మహాభారత యుద్ధానికి చాలా పూర్వ గ్రంధము) అజామీఢునకు నీల అను భార్య వల్ల 5 గురు కొడుకులు కలిగిరి...[illegible] సింధు నదికి [illegible] [illegible] గురితో [illegible] [illegible] ప్రస్తావించ బడలేదు. [illegible] [illegible] దేశము [illegible] భావించవలెను [illegible] దేశములో [illegible] మందు "Medes" [illegible] [illegible] Persians [illegible] Medes [illegible] [illegible] ఉండిరి. [illegible] [illegible] "బజస్వ" [illegible] [illegible] అజమీఢునకు [illegible] [illegible] [illegible] చున్నది.

సొంతసేద్యం

ప(త్రిక మడత విప్పి పైనుంచి క్రిందికి పారజూశాడు మాధవయ్య. ఏదో విషయం అతని దృష్టిని తీవ్రంగా ఆకర్షించగా ఆతురతతో చూడసాగాడు. నాలుగైదు లైనులు చదివాడో లేదో అతని తలలో వక భయంకరమైన అనుమానం ప్రవేశించింది. దాంతో అతని గుండె దడదడ కొట్టుకోనగా - చేతులు వణకసాగినై. కాళ్లుకూడా తేలిపోతున్నవేమో - నడివీధిలో కూలబడాల్సి వస్తుందని అతనికి భయమేసింది. కూర్చునేందుకు అనువైన చోటుకోసం చుట్టు కలియజూశాడు. వెనుకనించి వకరిద్దరు మెడలు చాచి - ప(త్రికవైపు తదేకదీక్షతో చూస్తూ వుండటం - యింకా కొంతమంది తనవైపుకే కదిలి రావటం చూసి - ప(త్రికేగనక తన దగ్గరుంటే-తాను చుట్టుముట్టివేయబడగల ప్రమాదం గలదని భీతిల్లి, మాధవయ్య ప(త్రిక మడవటానికి పూనుకున్నాడు. దానికొరకే కాచుకోనియున్న పోస్టు మనిషి ప(త్రిక వకమడత పడగానే - మాధవయ్య చేతిలోంచి చివ్వునలాక్కొని - జాగ్రత్తగా మడిచి - దాని అడ్డుసున్న రేపరులో దూర్చి - ఆ ప(త్రికకోసం చేతులు జాచిన ప్రముఖుల కందకుండా జారిపొయ్యాడు. ఇంతలో పశువులమంద వీధిలో దుమ్ము భయంకరంగా లేపుతూ రాగా మాధవయ్యతోపాటు అతనిచుట్టూ జేరిన జనం - వీధిప్రక్కలకుపోయి గోడలకానుకొని - సాగిపోయే పశువులను చూడసాగారు. ఆపశువుల వెనక పేడతట్టలతో బయలుదేరిన ముసలీ ముతకా స్త్రీలు - నలుగురైదుగురు దిసమొలలతో వున్న పిల్లలు - వకరినొకరు తిట్టుకుంటూ కేకలువేస్తూ - పేడకోసం పశువుల్లో జొరబడి - కోలాహాలం జేస్తున్నారు. మాధవయ్య యివేమీ చూచే స్థితిలో లేడు. పశువులటు మిగలగానే - అనుమానంతో పీకే గుండెలను అదుపులో పెటుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ యింటిదారిపట్టాడు. వీధిలో ఎవరో పలకరించగా వినబడనట్టు నటించి నడక వేగం జేశాడు.

ఇంట్లో అడుగుబెడుతూనే- 'ఏమేయ్' అంటూ వకపొలికేక పెట్టి - నులకమంచం వాల్చి-వుక్కపోస్తోందేమో వాకిలి కెదురుగుండాలాక్కొని కూలబడ్డాడు. వంటింట్లో పనిజేసుకుంటున్న అతనిభార్య ఆకేకతో కలవరపడి, చేస్తున్న పనివదిలేసి-"ఏమిటా పెడబొబ్బలు - ఎందుకూ -" అంటూ వాకిట్లోకి వచ్చేశింది.

'ఎందుకో అయితే యీలా ముచ్చెమటలు పోయగా - దడదడకొట్టుకొనే గుండెలతో యింటి కెందుకొస్తాను-'

'మీ సంగతి ఎవరికి తెలియదు గనుక - దేనికైనా యీలాగే నానా హంగామా చేస్తుంటారు —'

'అంతేలే - కొంపలో వున్న దానికి నీకేం తెలుస్తుంది. ప(త్రికలో వున్న ఆ విషయం నీకూ తెలిస్తే—'

'ఏమిటో ఆ బ్రహ్మాండమైన విషయం - మీరు చెప్పినాకూడా తెలియదా యేం—'

'ఏదో మనల్ని వుద్ధరిస్తారని నానా యాతనలు పడి రాత్రింబగళ్లు వారితో వూరేగిందానికి-భేష్ మంచి పనే చేయబోతున్నారు-'

'ఎవరండి - ఏమిటిదంతా - త్వరగా కానీండి. నాకు పొయికాడ తీరనిపనుంది-'

'ఇంకా ఎవరు. ధర్మపాలకులమని చెప్పుకుంటూ—'

'అబ్బా! మీ ధోరణి మీదే గాని - అక్కడ పొయిమీద కూర మాడిపోతుంది.'

'నన్ను చెప్పనిస్తేనా - అడుగడుక్కి అడ్డుపడుతుంటివి.'

'అసలు విషయం చెప్పకుండా - ఏదేదో చెప్పుకపోతుంటె-అక్కడ కూర మాడుతుందేమోనని నా భయం-'

'కూర మాడేది వక లెఖ్ఖటే-రేపు మనం మాడబోతున్నాం.'

'సరే యిక అయినట్టే - మీకెంతైనా పుణ్యముంటుంది-చెప్పదలుచుకొన్న దేదో కాస్త త్వరగా చెప్పండి- అక్కడ పొయి కాడ పనుందో అని మొత్తుకుంటుంటె—'

'ఇక ఆ పొయ్యిదగ్గరకు పోయే పని కూడా వుండదులే - ఏముంటె పోతావ్ -'

'ఏమిటబ్బా! యీ జాతర - పిల్లలు బడి నుండి వచ్చే వేళైంది. వూరికే దస్గతుంటె వాళ్లకు చద్దెన్నం పెట్టకుండా యిన్ని కాఫీనీళ్లిచ్చి బడికి పంపాను యిప్పుడు వాళ్లొచ్చి తిండి పెట్టమని నా యెదాన పడతారు. మీకేం పనా పాటా - ఏదో వకటి యిట్టనే తలా తోక లేకుండా మాట్లాడుతూ వుంటారు-' అని విసుగ్గా అంటూ తొలిశమ్మ వంటింట్లోకిపోయింది. మాధవయ్యకూడా మంచంమీదనుంచి లేచి వంటింటివాకిలివరకూ వెళ్ళి—

"అది గాదే - కాలంమార్పుకు చెప్తున్నా - చివరికి పెద్దవాళ్ళేదో యింత సంపాదించి యిచ్చిపోయినా దాన్ని అనుభవించేదానికి కూడా వీల్లేకుండా ఎన్నో ప్రతిబంధకాలు రాబోతున్నై-'

"మీ కూరికే ఏవో వకటి విధివిరామం లేకుండా వస్తూవుంటయి. మనకుండే వేల యెకరాలు లాక్కునిపోతారా! ప(త్రికలో ఏదో వకటి చూడటం - నానా హైరానా పడటం - మీ కీమధ్య యిదో పిచ్చి పట్టుకుంది. చీట్లాట పిచ్చి కాస్త తగ్గగానే ప(త్రికలపిచ్చి పట్టింది. ఏదో వ్రాసుకోటమే గాని అవి జరిగి యేడుస్తవటండీ. మీ కొక్క దండం పెడతాను. యికనా ప(త్రికలజోలికి పోబాకండి-"

దేశంలో బ్రహ్మాండమైన మార్పులు రాబోతయ్యనే నమ్మకం మాధవయ్య కెందువల్లనో యీమధ్య యేర్పడింది. తొలిశమ్మ ఆ విధంగా మాట్లాడటం అతనికి కష్టం కలిగించింది.

"ఎంత చులకనగావుండే నీకు-" అతి సీరియస్ గా అన్నాడు.

'మీకుండే ఆ మూడుముప్పాతిక ఎకరాలే పొప్పోతున్నే లాగేస్తారంటూరు.'

'పొలం లాక్కుంటారని ఎవరన్నారు. అంతకన్న ఘోరం సంభవిస్తుంటె.'

'ఏమిటో-అది.'

'మక్తాలు తగ్గించివేస్తారట - పంటలో నాల్గోవంతో అయిదోవంతో చేస్తారట.'

'ఆ. మరీ అంత అన్యాయమటండి' అయినా వాళ్ళేదో అంటూవుంటారు'

"చేనిచ్చిందిగాక సాగుబడికి పెట్టుబడి కూడా పెట్టమంటావా?"

వొక్కటి చేసినపాపాన పోవటంలేదు. ఇది మాత్రం చేస్తారనటానికి దాఖలాయేముంది.'

'ప్లానింగు కమీషను చేయబోతుంటే — దాఖలా యేముందంటావ్."

"చేయబోయేది — చేసిందాకా నమ్మకం లేదు లెండి.'

'నీ కబోపుత్రి(?). మొన్న పంజాబువారు ఆర్డినెన్సు జారీ చేశారా లేదా — యిదిమాత్రం రాదనటానికి నమ్మకమేముంది.'

'వస్తేనేవి ఎకరాలుంటేవా రుండెగా — మనకే వచ్చిపడ్డదటండి చెపద(?). ఎవరన్నా వింటె నవ్విపోతారు. మెదలకుండా వుండండి'

'నీ మొహంకాదూ — యిక సొంతంగా కృషిచేసి ఏదో మన తంటాలు మనం పడితే తప్ప యితరులమీద ఆధారపడ్డామా అంటే క్లేశ(?) — రోజులట్లా వస్తున్నవి.'

'మీరు చేసేకృషి — చేసినా దాక(?) చేస్తారు.'

'చేసేవారంతో అసహాయశూరులన్న మాట.'

'చేయండి — చేయండి. వద్దన్న దెవరు. బిల్లేదో వస్తుందని దానివల్ల సొంతసేద్యం పెడుతున్నానని మాత్రం ఎక్కడా చెప్పకండి. నవ్వులాటలేరం(?) అవుతుంది.'

'ఎందుకని—'

'అందరూ నవ్వుతారు. దేశంలో ఇంత నుంచి పొలాలు మక్తాకు యిచ్చేవాళ్లుండగా మన చేతకు నేలకు అపాయంవచ్చి పడుతున్నదీ అంటె మెవరైనా, నవ్వరటండి-'

'నీ మొహంకాదూ — అదే గనుక వస్తే బతికే వుపాయమేమిటా అని నేను అదిరి చస్తుంటె — నవ్వులాటట-'

'అప్పటికి కేదో జరుగుతూ వొస్తుంది. లేకపోతే సొంతసేద్యం పెట్టుకుందాం-'

'ఏమైనా వచ్చేయేడునుంచి మనమే చేసుకోవాల్సి వుంటుంది.'

"ముందుమాట కిందకో — మీదకో — అప్పటికి చూసుకోవచ్చు.'

'కాడి కున్న పోతులు చాలు — వాటి గొకరాలేగా—"

కాంబోడియా మొదటిరాజు కౌండిన్యుడు

చీనా భాషలో వ్రాయబడి నటువంటి అతి ప్రాచీనమైన చరిత్ర గ్రంథమొకటి కలదు - ఈ గ్రంథము పేరు "మా-టు-ఆన్-లిన్" దానిలో యీ క్రింది విషయములు వ్రాయబడెను-

భారతదేశ నివాసి యైనటువంటి కౌండిన్యుడు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. "నీవు ఫూనాన్ (అనగా కాంభోజ రాజ్యము) పాలించవలయును" అని అతనికి ఆకాశవాణి చెప్పినట్లుగా వినిపించెను-అప్పుడతడు భారతదేశము యొక్క తూర్పు ప్రాంతమునుండి బయలుదేరి దక్షిణముగా వెళ్లెను - పాన్ పాన్ దేశమునకు చేరెను- ఇది మలయాద్వీపములోని ఉత్తర భాగములో ఉండెను. అప్పుడు ఫూనాన్ దేశమునుండి (అనగా కాంభోజ దేశమునుండి) కొందరు ప్రతినిధులు పాన్ పాన్ దేశమునకు వచ్చి "కౌండిన్యుడు మాకు రాజు" అని ప్రకటించిరి-ఇది క్రీ॥ శ॥ 420 క్రీ॥ శ॥ 450 సం॥ల మధ్య జరిగెను"

ఫెర్గుసన్ గారు 2-9-1882 తేదీగల *The Indian Mirror* (ది-ఇండియన్-మిర్రర్) అను పత్రికలో యీలా వ్రాసిరి:

"అమరావతిలోని దివ్యములైన కట్టడములు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నవి - ఈ కట్టడమునుబట్టి చూడగా కృష్ణా గోదావరీనదీ ముఖ ప్రదేశములనుండి బౌద్ధులు మొదలైనవారు బయలుదేరి సముద్రమును దాటి పెగూ రాజ్యములోను కాంబోడియా రాజ్యములోను కాలక్రమమున జావాద్వీపములోను వలసలు స్థాపించిరని విదితమగుచున్నది"

కాబట్టి కాంభోజ రాజ్యమును స్థాపించిన కౌండిన్యుడు కృష్ణా గోదావరీ నదీ ముఖద్వారములనుండి బయలుదేరి బర్మాకు తూర్పుగా వెళ్ళి కాంబోడియా చేరియుండవచ్చును.

సొంత సేద్యం

'నాలుగుమాత్రం ఎక్కడుంది, పదిసెంట్లు తక్కువేగాదున్నలో - ఎద్దులో ఏవో వొకటి కొందురుగాని - అక్కడ రెండు తొటాకులు పట్టించండి - కొంకులతో వేగలేక చస్తున్నా.'

'ఆ దడి అంతా పోయిందే- రెండెక్కడ చాలవి. కేపాక మోపు తొటాకు వేయించి పట్టిస్తాము - రెండు దున్నలూ వందయాభైలోపల రావచ్చు-ఏమంటావు?'

'అప్పుడే ఎత్తుకున్నారూ. మీకేదిపడితే అదే. ఇక్కడ నాపని కొస్త తెమలనీండి - తీరిగ్గా జవాబుచెప్తూ వుంటాను.'

'ఇప్పుడు నీపనికెవరు అడ్డమొచ్చారు-'

'పచ్చికట్టెలు పెడుతున్నా - యిక పొగవస్తుంది'

'పొమ్మనలేక పొగబెట్టావా-'

తొలీశమ్మ చెప్పినట్టు పొగ పూపిరి తిరగకుండా యిల్లంతా అల్లుకుంది. మాధవయ్య అక్కడనుంచి కదలక తప్పలేదు. ఏదో వూహించుకుంటూ మంచంపై కూలబడి వాకిలిగుండా బయటకుమాడసాగాడు. ఎదురింటి వసారాపై పొగలేచి సుళ్లు తిరుగుతూ పైకి పోతూవుంది. నీళ్ళబిందెలు తీసుకొని పొరుగింటిస్త్రీలు కోనేటికి వెళుతున్నారు. ఇంతలో మాధవయ్యపాలం మక్తాకుచేసే పోలాయ్ వచ్చినిలబడ్డాడు. 'ఏంరా పోలాయ్ ఎక్కడికొచ్చావ్' మాధవయ్య వూహాలకు తాత్కాలికంగా ఆటంకం కలిగింది.

'తమకోసమే' నీళ్లు నమిలినట్లు మాట్లాడాడు పోలాయి.

'ఎందుకూ' మాధవయ్య స్వరంలో కటుత్వం కనబడింది.

'నీళ్ళమడవ కేపాస్తది. నాకేతకుగింజలు దొరకలేదు. నాము కైనా దొరకతయ్యేమోనని వూరంతా తిరిగాను. ఎక్కడా గింజ పుట్టలేదు.'

"అయితే నన్నేమి చేయమంటావ్ -" మాధవయ్యలేచి యింట్లోకి పోయి పొగాకు పట్టతో వరండాలోకివచ్చాడు.

'నల్తుం వడ్లు దయ బెడితే యీగండం గడసద్ది-"

'నాదగ్గ రెక్కడియి. మాకే చాలవ్. యింకెక్కడన్నా చూడు-' పొగాకుపట్ట విప్పి పొయవచ్చే కొడలు ఏరసాగాడు-

'ఎక్కడా దొరకక్కనేగదూ - మీదాకొవచ్చింది."

'నన్నేం చేయమంటావ్ - మనకే చాలవు-'

'తమురే యేదో వుపాయం యెతకాల - సేద్యం బెడతిరిగి పోద్ది.'

'నాదగ్గర లేవురా అంటుంటె - నీకిచ్చి మమ్మల్ని అవస్థపడమంటావా! మీకు లేకపోతే కూలోనాలో చేసుకొని పొట్ట పోసుకొంటారు. మాకు అదీ చేతకాదు.'

'అయితే మొగించినట్టేనా - గంపెడాశతో వచ్చాను తమురిదగ్గరకి - బలే యిబ్బందిపడతా -'

'అంత యిబ్బందని తెలిసినోడివి ముందే

జాగ్రత్తపడకూడదు. నీ వ్యవహారమే అంత- ఉన్నప్పుడు జొట్ట పొయిమీద పెట్టుకోటం - తర్వాత పూరిమీదకు బయలుదేరటం'

'మొన్న ముసిల్ది చస్తే - అయిపోయినయి. నేనేమో మొదట జాగ్రత్తపడినోణ్ణే-' మాధవయ్య పారేసిన పొగాకు యీనెలు జాగ్రత్తగా యేరసాగాడు పోలాయి.

"నీజాగ్రత్త నాకు తెలియదూ-'

'యింతకీ నాకేం సెలవిత్తరు—'

'నాదగ్గర దొరకవురా-' చుట్టచుట్టుతూ అన్నాడు.

'డబ్బున్నా చూడండి - ఎక్కడున్నా ఎతలు పడతాను—' పొగాకుయీనెల్ని నోటికి దురుక్కొని అడిగాడు పోలాయి.

'డబ్బు బలే తేలిగ్గా వుంది కదరా— కానీ డబ్బుపుట్టక నానాఅవస్థ పడుతుంటె నీకెక్కడ తెచ్చేది—' వక చుట్ట చుట్టడం పూర్తికాగానే అదివెలిగించి పొగ వదులుతూ మిగతా చుట్టలు చుట్టడం ప్రారంభించాడు మాధవయ్య.

'ఇంత కచ్చితంగా తమరెప్పుడూ శెలవీలేదే. చుట్టూ పైరెక్కిపోద్ది. నారేత యెనకచిక్కిందంటె సవరనూ వుద్దికయ్య.'

'దానికి నన్నేం చేయమంటావ్. చేనిచ్చింది గాక - సాగుబడికి పెట్టుబడీకూడా పెట్టమంటావా?'

'తమరి దయ - అట్టయితే చేను బీడు పెట్టాల్సిందే.'

'బీడే పెట్టు - నాకోసం చేను చేశేట్టుంది నీవూ. ఇంత లేవలేనివాడివి అసలు తీసుకోడమెందుకు. ఒకే మాట చెప్తున్నా. నలుగురితోపాటు పైరెక్కకపోతే - వకటి రెండు రోజులు చూసి యింకెవడికైనా యిచ్చేస్తాను. నేనా మొహమాటం పెట్టుకొనే మనిషిని కాదు.'

'ఇప్పుడే యియ్యరాదూ - ఆ చేసే మొగాడెవడో చూస్తాను'

'ఎవడూ చెయ్యకపోతే- నేనే తంటాలు పడతాను.'

'దాని కెవురు కాదంటారు. మారాజులా చేయండి. నేనూ కనిపెట్టుకొని పనికివస్తూవుంటా.'

'నీవు దున్నిందానికి యితర కూలీలకు ఎంతీమంటావు-'

'అదో పెద్దమనిషి చెప్పినట్టు పోదాం లెండి—' పొగాకు యీనెల్ని కసిబిసి నములుతూ అన్నాడు పోలాయ్. మాధవయ్య చుట్టలు చుట్టడం ముగించి గుప్పుగుప్పున పొగ వదులుతూ ఏవో వూహల్లో మునిగిపోయాడు.

ఇంతలో తొలిశమ్మ వచ్చి 'ఏంరా పోలాయ్ నీకూ అయ్యగారికీ ఏదో పొద్దుటి నుంచి తెగలేదే-' అని అడిగింది.

'ఏంలేదమ్మగారూ - నారేతకు గింజలడిగితే అయ్యగోరు నాదగ్గర లేవంటే లేవని చెపుతుండారు.'

'మనదగ్గ రెక్కడివి-తీరిగ్గా వడ్లడగటానికొచ్చావూ.'

'సరే - యింకెందుకు. అయ్యగోరుని మీరే చేయండి, నేను మీదగ్గరే కూలిచేసుకొని పొట్టపోసుకుంటాను-అని చెపుతుండాను.'

'అయ్యగారు చేయటమూ- నీకు గూడా తిక్కబట్టిందేమిరా—'

'ఏమిటమ్మో! అదేం బెమ్మవిద్దెనుకున్నారా-యీయేడు మందలకొచ్చి చేయించుకొంటె - ముందుకు సులబనూచ్చంగా చేయించుకుంటారు.'

'అదేం వుపయోగం లేదురా పోలాయ్- నువ్వే ఎట్టనో తంటాలుపడి వెయ్యి. ఆయన మెడకు మాత్రం చుట్టబాక—'

"నా కెక్కడున్నా గింజలు దొరికే పాగి వుంటె-కయ్యేందుకు వదలతా నమ్మగోరూ. ఇంతకి నాకు తినే పేస్తం లేదు. అయ్యగారు చేస్తె కనిపెట్టుకొని వస్తామని ఆశ-"

'యీ అయ్యగారివద్ద తప్ప కూలి మరో చోట దొరకనట్టుంది గదరా-'

'దొరక్కేమమ్మగోరూ, దొరకద్ది. కాని కనిపెట్టుకొని వస్తామని - యిప్పుడు నడమంత్రాన యే అయ్యగారిదగ్గరకు పోతే సేద్యానికి తీసుకొంటారు.'

మాధవయ్యకు సొంతసేద్యం పెట్టి తీరాలనే వుబలాటం జాస్తయింది. దొరికిన యీ సదవకాశం జారవిడవకూడదనే దృఢ నిశ్చయంతో—

'సరేలే - పోలాయ్ - నేనే సేద్యం చేస్తాను. నీవుమాత్రం పనికి వస్తూవుండు - ఏదో యింత ముట్టచెపుతాలే.'

'తమరిదగ్గర నాకా అనుమానం లేదులెండి-'

'నీకు యిప్పటిదాకా అయిన సాగుబడి కర్చులు వక పెద్దమనిషి చెప్పిన ప్రకారం తీసుకపో-'

'యిప్పుడు దానికి తొందరేమిలెండి - నారేత కాంగానే తీసకపోతాను.'

'మళ్ళీ యింకోసారి చెపుతున్నా. నీకేమాత్రం నారేత వేయించుకొనే వీలున్నా - వేయించుకో - పోనీ రెండు రోజులు నిదానంగా అయినా చూడు.'

'ఇంకేం దొరకతయిలెండి. ఆశ వొదులుకున్నాను. దేనికైనా తినే అదుష్టం వుండాలండి. మాబోటోళ్లకు ఆరాత లేదు-'

★ సొంత సేద్యం ★

'సరే నీ యిష్టం - యిదుగో పొగాకు కాడ-'

పోలాయి వినయంగా పొగాకుకాడ కోసం దోసిలిపట్టి - అందుకొని వెళ్లి పోయాడు. వాడటు వెళ్ళగానే తొలిశమ్మ భర్తతో -

'ఏమిటండి — సాగుబడికి వడ్లెక్కడ తెస్తారు.'

'ఎట్లాగో చూస్తాంలేవే - అయితే చేను బీడుపెట్టుకోమంటావా—'

'పోని యింకెవడికైనా చూడండి-'

'నీకెందుకుండవే - ఎరువు తోలి - దున్ని - నారేతకు సిద్ధంచేసిన చేను ఎవరికో యీమంటావ్.'

'దాని కేదో కట్టియ్యవద్దూ.'

'కట్టిచ్చినా - దానికా గడ్డిపోచ లమ్ముకుంటే ముజరావస్తుంది-'

'సరే—మీకే తెలుస్తుందిగా-'

'తెలియాలనేగా-యిదిగో యీపొగాకు పట్ట తీసుకపో-' అంటూ మాధవయ్య తేచి పుమ్మిడేయటానికి అనుకూలంగా వుండేందుకు వరండా గుంజ కానుకొని కూర్చున్నాడు, గుప్పుగుప్పున పొగవదులుతూ - నారేతకు కలుపు తీతకు షుమారు ఎన్నివడ్లు కావలసి వుంటవో లెఖ్ఖవేసుకోసాగాడు.

మాధవయ్య సొంత సేద్యం పెట్టాడు. నారేత వేయించాడు. పోలాయి కూడా దగ్గరుండి నారేత వేయించి - తనమాట నిలుపుకొన్నాడు. ఎరువుపోగులకు -దున్నడానికి - యితర కూలీలకు రొసభైరూపాయలు యిచ్చుకోవలసివచ్చింది మాధవయ్య. పోలాయి ఆడబ్బుతో కొన్ని చిల్లర బాకీలుతీర్చి - పెళ్ళానికి మరీ యిబ్బందిగావుంటె వక చీరకొన్నాడు. ఇంకా కొంచెము డబ్బు మిగలగా దానితో నాలుగురోజులు ఎక్కువనిషా తగ్గకుండా తాగేశాడు. ఆ నాలుగురోజులు ప్రొద్దటు వాటాలగానే వూరికి వుత్తరంగా వుండే చింతతోపుగుండా పోయి బాగా చీకటిపడ్డ తర్వాతగాని వచ్చేవాడు కాదట. వచ్చేప్పుడు తూలుతూ తనలో తాను గొణుక్కుంటూ వచ్చేవాడట - యీ విషయం మాధవయ్యకు తెలిసి నాలుగు చీవాట్లేశాడు కాని - వాడు నవ్వి వూరుకున్నాడు.

వెనుకచిక్కు హస్తకార్తెలో నారు వేశినా వారం రోజుల్లో పైరు బాగా పచ్చబడి - గంట చీలసాగింది. కలుపు తీత ప్రారంభమయింది. పోలాయి వాడిభార్య మాలక్ష్మి మాధవయ్య చేలో కలుపులకు పోతున్నారు. చెరో ముంతెడు కూలిదొరుకుతున్నై. తిండికిబ్బందిలేకుండా హాయిగా జరిగిపోతూవుంది. ముసల్ది చావటంతో వాడి కుటుంబము కూడా పరిమితమయింది; నాలుగేళ్ళకొడుకు, రెండేళ్ళ కూతురు.

ప్రతిరోజూ పొలానికి పోయిరావటం - నీళ్ళు మడవొచ్చినపుడు పోలాయిని తీసుకొనిపోతూ మాధవయ్య సేద్యపు పనుల్లో పూర్తిగా మునిగిపోయ్యాడు. కలుపుతీయటంతో వరి బాగా సర్దుకొని కదబడిపోయింది. మాధవయ్య చాలా వుత్సాహంగా వున్నాడు. అయితే నారేతకు కలుపుతీతకు తిండిగ్గా వుంచుకున్న ధాన్యం అయిపోయినై. కనీసం పందుమ్ము వడ్లన్నా కొనాల్సివుంది. మాధవయ్య ఎందరినో ఆశ్రయించాడుగాని అప్పు పుట్టలేదు. ఇంట్లో తొలిశమ్మ పెట్టేవ సభరించటం మరీ దుస్సహమై పోయిందతనికి. ఒకసారి కోపంతో చెయ్యిచేసుకోబోయి - పిల్లలుండటం జూసి వూరుకున్నాడు.

ఆ ... కి వడ్లు అమ్మేగురవయ్యే మాధవయ్యను జూసి జాలిపడ్డాడు. "మాధవయ్యా! సొంత సేద్యం మనకు

గిట్టుబాటు కాదు. పెద్ద కమతాల్లో— సాగుబడి కర్చులు తగ్గి గిట్టుబాటవుద్ది. కొద్దిగా వుండేవాళ్లు వొళ్ళొంచి కష్టం చేస్తే తప్ప కూలీలను పెట్టిచేయిస్తే పండి నొడ్లు ఆ కూలీలకే చాలవు.' అంటూ సానుభూతి చూపాడు.

'సరే–ఏదో జరిగిపోయింది.' గురవయ్య చెప్పింది వొప్పుకున్నట్లు మాట్లాడాడు మాధవయ్య.

'ప్రానోటు వ్రాసిచ్చి కొల్చుకపో–' మాధవయ్యకు కొండెక్కినంత పనయింది. అప్పుడే ప్రానోటు గీకిపారేసి ధాన్యం

★ సొంత సేద్యం ★

యింటికి చేర్చాడు. అప్పు బాపతు కొవటం చేత అప్పుడూ ఘంటే ధరకన్న యిరవై రూపాయలు నెత్తినపడ్డవి మాధవయ్యకు. అయినా ఉగాదివరకు భోజనానికి ఇబ్బంది పడకుండా సరిపోతవి అనుకొని కొంచెం స్థిమితె పడ్డాడు. కాని అతని కా స్థిమితం అంతలోనే పోయింది. చెరువులో నీళ్లు అయిపోయినవని జాగ్రతగా పెట్టుకొంటే వకతడి పారుతవని చెప్పుకో సాగారు. మాధవయ్య పోలాయిని వెంట తీసుకొని చేలోకివెళ్లాడు. పైరు గనిమలపై కెదిగి గాలికి వూగుతూ కన్నులపండుగ్గా వుంది. సాగుబడికాలువలన్నీ యింకిపోయి వున్నై. కయ్యల్లో కూడా మిట్టలమీద తడి లేదు. పోలాయి ఎగువ కాలవ దగ్గరికి పోయి వచ్చి మాధవయ్యతో—'మీరిక వెళ్లండి - జాముపొద్దు పోతేగాని మడవ కిందకి రాదట. నే నిట్లో తంటాలు పడతాను.' అన్నాడు

'నీకు తిండి—'

'వక్క పూటకు మరేం పర్వాలేదు లెండి. యిక్కడ కనిపెట్టుకొని వుండక పోతే-వొడ్డు తెగంగా నే-గద్దలు తన్నుకు న్నట్టు తన్నుకపోతారు. పొద్దు నిన్న సద్ది గంజి వుంచమని అమ్మగారితో చెప్పండి.'

పోలాయ్ ఆ రాత్రంతా పొలంలోనే వున్నాడు. కాని చేనుకు నీళ్లు పారలేదు. కరకర పొద్దు పొడిచేప్పటికి వొడ్డు తెగ గొట్టి నీటిని కిందకి వొదిలారు. కాని అక్కడేవున్న గరటయ్య సేద్యగాళ్లు నీటిని వేరే కాలవలకి మళ్లించారు. పోలాయ్ పార తీసుకొని గగ్గోలుచేస్తూ వొడ్డు దోయ బోయాడు. కాని వక్కడు - గరటయ్య గారి నలుగురుసేద్యగాళ్లు పోలాయిని బైటికి యీడ్చేశారు. కోపంతో మండి పోయి - చేసేదేమీ లేక వాళ్ళను నానా కూతలు కూయసాగాడు పోలాయ్. గరటయ్య మనుషులు కూడా వోపికున్నంత వరకు తిట్టి తర్వాత పోలాయిని దేహశుద్ధి చేసి వదిలిపెట్టారు.

మాధవయ్య పోలాయ్ స్థితికి చాలా నొచ్చుకున్నాడు. వంటినిండా బురద - తలపైన బొప్పి - వెన్నంటిన డొక్కతో వచ్చి వాడు తనకు జరిగిన పరాభవమంతా ఏకరువు పెట్టాడు.

'ఎగువ కాలవకి పారింతర్వాత మనకి రావాలశిన మడవని తన్ని లాక్కపోయా రండి'

'ఎవరూ—'

'గరటయ్యగారి మనుషులు-'

'గరటయ్య లేడూ-'

'ఎందుకూ- మెల్లిగా సేద్యగాళ్ల చెవుల్లో వూది పంపతాడు. తర్వాత ఏదో జరిగిపోయింది; పొరబాటని అంటాడు - బాగ్య ముంది-ఎందుకు, పాడు బుద్ధి'

'అయితే మనకు నీళ్ళు?-'

'వక తయ్యేమొ నాశనంగా పోయిందని -దానికి పారిస్తే యిస్తామంటారు.'

'వాళ్ల మాటలు నిజమేనా -'

'అందుకే నేను దబ్బున లగాత్తాల. దోసెడు సద్దినీళ్ళు పోస్తే కడుపులో ఎర్రి మంట పుడతంది.'

'దొడ్లోకి పోయి సద్దినీళ్ళు తాగు— నేనూ వస్తా పోదాం.'

పోలాయ్ దొడ్లోకి వెళ్లగానే మాధవయ్య చుట్టముట్టించి వాడినిగురించి ఆలోచించసాగాడు.

'వీడేం మనిషి - చేసే చేను పెరుకొక్కన్నాను. ఎంత బాధపడ్డాడో పైకిమాత్రం ఏమీ అనలేదు. వాడబ్బది పోయినట్టు కూలీలకోసం తిరిగి - వాళ్ళ వెనకుండి అది లిస్తూ - నాకేయించాడు. నీళ్ల మడవకోసం తిండి లేకుండా రాత్రంతా జాగరణ చేశాడు. వక్కడు నలుగురి నెదిరించి తన్నులు తిన్నాడు. చేసే పొలం లాక్కొన్నాననే అని కొంచెం కూడా ద్వేషం లేదు. పైగా యింత విశ్వాసంతో చాకిరి చేయటం - వాణ్ణేమనుకోవాలి-' చుట్టపొగ పీల్చి వదులుతూ వచారు చేయసాగాడు—

కళ్లతో కోపతో వచ్చి గోడక్రింద నీడలో కూలబడ్డాడు. 'ఏం రా-పోలాయ్-ఏం సంగతి-'

'రెండురోజులనుంచి పోయిరాజేస్తే పట్టు-పిల్లకాయల గోడు సూడలేక యిటొచ్చాను-'

'వాన కురిసీ - మనం కోలుకునేదుందా-ఇప్పుడే యీ విధంగా వుందే.'

'ఈలోపలనే మాబోటి వాళ్లు చచ్చేట్టుంది. ఎందుకండి మారాజులు - యిటువంటి యేళ్లల్లో ఆదుకోకపోతే-'

'కరువొస్తుందనే భయంతో - ఎవరూ గింజ బైటపెట్టడం లేదు'

'వానకురవకపోతే మేము చావాల్సిందేనా-ఏదో కొస్త యిప్పించక పోతే'

'నాదగ్గరెక్కడివిరా - నీకు తెలియదటరా పోలాయ్-ఎన్నని యిచ్చేది మొన్న నాలుగు ముంతలు పట్టుకపోయావా-'

'మొన్నెప్పుడు-'

'అదే లేరా - వారం రోజులయింది.'

'వారం రోజులప్పుడు యిస్తే-యిప్పుడు చచ్చేది తప్పించండి-'

'నేనూ వుండినోణ్ణికాదు - యింతకు ముందు యిరసొడ్లు బాకీ - మొన్న నాలుగు ముంతలూ-'

'తమురిని కనిపెట్టుకోని వుండినోణ్ణి - ఈకష్టకాలంలో ఆదుకోకపోతే - మేం బతికేదెట్లా - మాకూళ్లో పెట్టే వాటిలో తగ్గించుకోండి'

ఏదో రెండు ముంతలన్నా యిచ్చి పంపదామా అనుకున్నాడు మాధవయ్య. ఇంతలో అతనికి తాను మెత్తపడుతున్నట్లు అనుమానమేసింది. అది మహాప్రమాదమని గుర్తించి తన వూహాలను మరో దిక్కుకు మరలించాడు. తన స్థితి యేమిటి-వాన కురుస్తుందా - కురువకపోతే ? అతని గుండెల్లో బండపడ్డది. నిరాశానిస్పృహలతో అతని హృదయం బరువెక్కింది. చుట్టనోట్లోనుంచి తీసి - 'ఇక్కడుంటె పెట్టొచ్చురా - పెట్టుబడిలో తగ్గించుకోనా - ఇంతకీ లేని యేమ్ప" అన్నాడు.


'అంతవుట్టుకు నిన్న మావాడంతా గరటయ్య యింటికి పోతుంటే మామూలచ్చిమి కూడా పోయిందంట. దాన్ని మాసి - వి మే - నీమొగుడికి మేం వక లెఖ్ఖాపక్కా లేదే, ఏం బుట్టతీసుకొచ్చావని అడిగాడంట గరటయ్య. యిది పలకలేదంట- 'అయినా' నీ మొహం చూసి యిస్తుండా'నని నాలుగు ముంతలు గంపలో పోయించి పంపాడంట. ఇటువంటి కష్టకాలంలో ఆదుకోటానికి కాకపోతే ఎందుకు తమురిని కనిపెట్టుకోని వుండటం -' పోలాయి నిష్ఠూరంగా అన్నాడు.

'నాకంత శక్తిలేదురా పోలాయ్ - నిన్ను మేపాలంటె - నేను మొదట ఎత్తుపడతాను' - మాధవయ్య గోడవైపుకి ముఖం మళ్ళించి అన్నాడు.

"అయితే పొమ్మంటారా-' పోలాయి లేచి నిలబడ్డాడు.

'ఇన్నిసార్లు చెప్పాలటరా-'

పోలాయి కడపదిగి వీధికి మరలిందాకా మాధవయ్య చుట్టపొగ గుప్పుగుప్పున వదులుతూ - తన మనసు రాయి జేసుకొనే ప్రయత్నంలో మునిగిపోయ్యాడు. ★



"తీయని తలపులు"

చిత్రకారుడు :
శ్రీ ఆర్. వెంకటరావు.

తెప్ప తిరునాళ్ళు

శ్రీమతి అయ్యగారి రామమ్మ

ఆని శేషసురోజులు. 'పండనిచోట్ల అనేక ప్రజలు నకనకలాడుతూంటే పండినోళ్ల నోట్లో మట్టి గొట్టి కట్టుకుపోతామంటున్నారు గవర్నమెంటోరు; ఇదేం అన్యాయం బాబూ" అంటూ గోల పెట్టారు రైతులు గ్రామాధికారి సూరయ్యగారివద్దకు వచ్చి.

సూరయ్యగారు కొంచెం ఆలోచించారు. నిజమే మరి; ఇదివరకోసారి కుటుంబానికి సరిపోయినవి పోగా మిగిలినవి గవర్నమెంటు కివ్వమంటే ఆ వెఱ్ఱిబాగులరైతులంతా అలాగే అర్పించారు. దగ్గరుండి యిప్పించిందితానే. మళ్ళీ యిప్పుడున్నంతలో తలో రెండు బస్తాలు, అసమం ఒక్క బస్తా అయినా తెమ్మంటే ఎలా యిస్తారు? గంపెడు సంసారాలు, కబుర్లంటే చెప్పొచ్చునుగాని ఒక్కపూటైనా కూడు లేకుండా గడపడం ఎంతకష్టం:—'సరే లెండి నే చెబుతాను వెళ్లండి' అన్నారు సూరయ్యగారు.

మర్నాడు ఇనస్పెక్టరుగారు వచ్చారు. ధాన్యపుగాదులన్నీ పరిశీలించారు. రైతుల కాయేడాదికి తిండికికూడా రెండు నెల్ల గ్రాసం తక్కువగా కనిపిస్తోంది, ఏగాది చూచినా. ఇనస్పెక్టరు తెల్లబోయి వెళ్లిపోయాడు.

మరునాడు రైతులంతా అనుకోకుండా సూరయ్యగారింటికి అందఱూ తలొక ధాన్యపు బస్తా తీసుకురావడం ఆయన్ని ఆశ్చర్య పరచింది. అలా యివ్వలేని వాళ్లు ఏవో అపరాలు తమ శక్త్యానుసారం తీసుకొచ్చారు.

'ఇవన్నీ యెందుకు ?' అన్నారాయన.

'ఎందుకేంటండి బాబూ ఇంతకంటె మీ ఋణం ఎలా తీర్చుకోగలం; అందరిలాగా మీరుకూడా అధికారుల్లో గొప్పలు పొందాలని పట్టి మమ్మల్ని వేధించుకు తింటే మేమేం చెయ్యగలం; మీధర్మమా అంటూ మన ఊరంతా పచ్చగా వుంటుం దీయేడు; కడుపునిండా కూడు తింటాం. 'ఇంట్లో నే మీక్కావలసినవి అటకలమీద వాత్రిపెట్టుకోండి' అని మీరుచెప్పక పోతే మాకు దిక్కూ మొక్కూ బాబూ: మీరు ధరమరాజులు' అంటూ పట్టుకొచ్చినవి దించారందఱూ.

'నాకెందుకు; ఇవన్నీ: నాలాటివాళ్ళు మీరంతా బతకాలని నేచెయ్యవలసింది చేశానంతే: తీసుకెళ్ళండి: అన్నారాయన.

'కాదుబాబూ! తమలాంటోరి కడుపులో పడితే మా కష్టానికి ఫలితం బాబూ: మీఋణం తీర్చలేం; అంటూ మోసుకొచ్చినవి ఇంట్లో పడేసి వెళ్లిపోయారా రైతులు;

'పిచ్చివాళ్ళు' అనుకున్నారు సూరయ్యగారు.

ఆవేళ ఊరంతా కోలాహలంగా ఉంది; ఎవరికి వాళ్ళున్నంతలో కొత్తబట్టలు కట్టుకుని నగలు లేకపోతే ఎరువేనా తెచ్చి సింగారించుకుని దేవాలయానికి దారితీస్తున్నారు. పిల్లలసందడి చెప్పనక్కరేదు. ఆడపిల్లలు రంగు రంగుల పరికిణీలతోటీ జాకెట్లతోటీ సీతాకోక చిలకల్లా ఆడుకుంటూ పాడుకుంటూ వస్తున్నారు. మగపిల్లలు చిన్న చిన్న బూరాలు బాకాలూదుకుంటూ వస్తున్నారు. గుళ్ళో రాంఢోలు మేళాలు మారుమోగుతున్నాయి.

ఆచార్లవారు పట్టె వర్ధనాలు మొగాన తీర్చి దిద్దుకొని బిళ్ళగోచీపెట్టి పంచెలు కట్టుకొని నడుముకు కండువాలు చుట్టుకుని గర్భాలయంలో హాడావిడిగా గట్టిగా మంత్రాలు చదువుతున్నారు. జనం గర్భాలయం ముందుభాగంలో నుంచుని శ్రద్ధగా చెవులొగ్గి మంత్రాలు వింటూ దేవుడివేపు చూస్తున్నారు. స్త్రీలంతా అచ్చటనే బొగడచెట్టు క్రిందా పొన్నచెట్టు క్రిందా కూర్చుని మాటామంతీ చెప్పుకుంటున్నారు.

పన్నెండు సంవత్సరాల విమల కిది అంతా ఆశ్చర్యంగా తోచింది. ఆమెకీ కోలాహలం, దేవుని ఉత్సవాలు చాలా ఆనందాన్ని కల్గించాయి. ఏటా జరుగుతూన్నదే అయినా జ్ఞానం వచ్చిన తరువాత యింత చక్కని ఉత్సవాలను ఆమె చూడలేదు. ఈ యేడామెకా వాతావరణమంతా క్రొత్త భావాలని కలగజేస్తూంది.

సాయంత్రం కాగానే ప్రతిగుమ్మం ముందూ ముత్యాలతో తీర్చిదిద్దినట్లు ముగ్గులు వెన్నెల్లో మిలమిల లాడుతూంటాయి. ఆ ముగ్గులమీదుగా దేవుడు ప్రంగుమ్మంలోనూ భక్తితో గృహస్థులర్పించిన పళ్ళనూ, పూలనూ పూజారిరూపంలో తీసుకుపోతూంటాడు.

విమల కావేళ తమ గుమ్మం ముందు కూడా చక్కని ముగ్గులతో అలంకరించడం, దేవుడికి పళ్ళివ్వడం సరదా, సంతోషం కలిగించాయి. నిజమైన భక్తి దేవుడంటే ఏమిటో కూడా ఆనాడే ఆమె పన్నెండేళ్ల జీవితంలోనూ తెలుసుకో గలిగింది. చిన్నప్పుడామెను పెద్దవాళ్లు "దేవుడికి దణ్ణం పెట్టమ్మా! గోపాలకృష్ణుడులాంటి మొగుడొస్తాడు" అంటే 'ఈ బొమ్మలకుకూడా పెళ్ళిళ్ళు చేస్తారా!' అనుకొన్న రోజులు ఉన్నాయి. కాని యీ వయస్సులో యీ వినోదాల్లో మాత్రం దేవుడంటే ఆమెకు చాలా భక్తి శ్రద్ధా కలిగాయి. దేవుడానందస్వరూపుడనుకుంటూ మనసారా నమస్కరించింది.

మరునాడు తెప్పతిరునాళ్ల ఉత్సవం... సాయంత్రం స్త్రీలందరూ, పట్టుబట్టలూ, మడివస్త్రాలూ ధరించి ఒక చేత్తో పూజకు చెంబులూ, రెండో చేత్తో పూలసజ్జలూ పట్టుకొని కోనేరు దగ్గఱకు వస్తున్నారు. ప్రక్కనే నుంచున్న విమల "అమ్మా! తెప్పతిరునాళ్ళంటే ఏమిటమ్మా" అని అడిగింది తల్లిని.

'చూడూ! అడుగో వస్తున్నాడుగా దేవుడు' అంది వాళ్ళమ్మ. మరుక్షణంలో మహారాజులా ముందు మేళాలు మ్రోగుతూంటే ముత్యాలగొడుగు ధరించి గరుడ

వాహనంమీద వేంచేశాడు పెరుమాళ్ళు. మేనాలో అమ్మవారు దిగింది. గబగబా నౌకర్లు మూడు పీపాలు దగ్గఱ చేర్చికట్టి చెఱువులో వదిలారు. అది ఆ నీళ్ళలో తెప్పలా తేలుతోంది. దేవుడిని కూడా అమ్మవారి పల్లకీలో చేర్చి నెమ్మదిగా ఆ పల్లకీని తెప్పమీద చేర్చ ప్రయత్నంలో ఉన్నారు పూజార్లంతా! ఈ ఉత్సవం చూడటానికి పల్లె అంతా చెఱువుగట్టుకు తరలివచ్చింది. స్త్రీలూ, పురుషులూ, పిల్లా, పెద్దా వివక్షత లేకుండా అందఱూ దేవుడి పెళ్ళికి పెద్దలయ్యారానాడు. ఎవరి సందడివారిది.

విమల యీడు పిల్లలలో ఆ పల్లెటూళ్ళో చాలా భాగం పెళ్ళిళ్ళయిపోయాయి. నిజంగా ఆ వయస్సుదాకా విమలకు పెళ్ళిచేయకుండా అలా ఉంచడం వాళ్లందఱికీ ఆశ్చర్యంగానే ఉంది. ఆమెతోటి పిల్లలందఱూ మడిబట్టలు కట్టుకుని దేవుడికి దీపాలు పెట్టడానికి వచ్చారు.

ఒక వృద్ధస్త్రీ విమల తల్లిని "ఏమమ్మా! దేవుడి పెళ్ళికూడా అయిపోయింది మరి మీ అమ్మాయి పెళ్ళెప్పుడూ?" అని అడిగింది.

వెంటనే అందుకుని యింకో కామె 'ఏటా జరుగుతూనే ఉంటుందిగా దేవుడు పెళ్లి' ఈయేడు కాకపోతే మళ్ళీయేడు..' అంది.

"ఏమో యింటావంటా లేని ఆచారం! పెళ్ళయితే చాలుననుకొని తాటాతూటంగా ముడిపెట్టేశాం మా అమ్మాయికి - నలుగురి నోళ్ళలోనూ పడతామా" అంటూ బుగ్గలు నొక్కుకుంది మరో ఆమె.

"మేం పిల్లలకు చదువూ సంధ్యా అంటూ చెప్పించలేదు సుమండీ: ఏదో పూర్వాచార ప్రకారం మాహారేదో ఆడపిల్లల కెనిమిదేళ్ళొచ్చేటప్పటికి పెళ్లిచేసెయ్యాలంటారు." అందింకో ఆవిడ.

'అయితే పదేళ్ళొచ్చేదాకా ఎందుకుంచుకున్నావమ్మా' అందిఒకామె.

'బాగుంది చావమన్నావా యేమిటి: ఎక్కడా కుదరకపోతే.'


'అందరికీ అంతేనమ్మా; కుదిరేదాకానే చూస్తూంటారు; పెళ్ళి చెయ్యకుండా యింట్లో కూచోపెట్టుకుంటామని యెవరూ అనుకోరు.'

వీరందరికీ సమాధానాలు చెప్పలేక కష్టంగా ఉన్నా. 'అందరికీ అంతేనమ్మా' ఎక్కడా సంబంధం కుదరక చూస్తున్నాం అంది విమల తల్లి పార్వతమ్మగారు.

ఇంతలో దేవుడు దేవితోగూడి తెప్పమీదికి రావడం, తెప్ప బయలుదేరడం కూడా జరిగాయి. పూజారి దేవుడితో పాటు తెప్పమీద కూర్చుని మంత్రాలు వల్లె వేస్తున్నాడు. మేళాలు గట్టుమీద నుండి దేవుడితోపాటు బయల్దేరాయి. మగవాళ్ళంతా దేవుడితోపాటు చెఱువుగట్టున ప్రదక్షిణం చేయడానికి బయలుదేరారు.

వెంటనే స్త్రీలందరూ ఒక్కొక్కరే చెరువుగట్టుమీద కూర్చుని తాము నేతితో తడిపి అరిటాకు దొన్నెలతో తెచ్చిన దీపాలను వెలిగించి తెప్పవెనకాలే వదిలారు.

దేవుడు బయలుదేరిన ఆ జలవిహారంలో వెనకాలే ముత్యపు తెప్పల్లా బయలుదేరే దీపాల వరుసలు చూస్తూంటే కన్నులవైకుంఠం అక్కడే ఉందా, అనిపిస్తోంది. ఆ సమయాల్లో మానవ హృదయాల్లో కష్టసుఖాలూ రాగద్వేషాలూ మాయమయ్యాయి అందరి కళ్ళూ ఆ



కాలువగట్టు

ఫొటో— శ్రీ జి. ఎస్ భూషణ్.


★ తెప్పతిరునాళ్లు ★

దృశ్యంమీదే లీనమైనాయి. 'ప్రత్యక్ష దైవం అంటే ఇతడే' అనుకున్నారు పల్లీయులంతా... భక్తితో దూరాన్నుండీ అందరూ ఒక్కమారుగా చేతులుమోడ్చి నమస్కరించారు.

విమల కిది జన్మలో మరిచిపోలేని ఆనందంగా తోచింది. వాళ్లమ్మ నడిగింది 'అమ్మా! నాకొక్క దీపం ఇవ్వవూ! నేను కూడా వదిలిపెడతాను.'

"పెళ్ళికానివాళ్లు చెయ్యకూడదమ్మా" అంది తల్లి.

"రావే అనూ! దేవుడు బయలుదేరేముందుఆయన వెనకాలే దీపాలు వదిత్తే యెంత పుణ్యం అనుకున్నావు! అయిదో తనం



పూర్తిగా నిలుస్తుంది." అని యెదురుగుండా ఒక తల్లి తనకూతురుచేత దీపాలు పెట్టిస్తోంటే విమలకు చాలా సరదా వేసింది. 'ఏం తనేం తప్పుచేసింది; పెళ్ళికానివాళ్లు పూజలు చెయ్యకూడదా!' ఈ ప్రశ్న ఆమెను బాధించింది.

ముమ్మారు చెఱువుచుట్టూ కూడా వచ్చేపరివారంతో తిరిగి ఒడ్డుకు చేరుకున్నాడు దేవుడు. పూజారి మళ్ళీ వాహనాల్లో దేవుడినీ ఆయన దేవేరినీ కోవెల్లోకి తీసుకుపోతూంటే ముందు మేళాలు, వెనక పరివారమూ ఆయనను కొలిచి వెడుతున్నారు.

ఉత్సవం అయిపోయిన తరువాత పసిపిల్ల బాలాదీ అందఱూ గుళ్ళోకి వెళ్ళి దేవుడికి పువ్వులూ, ఫలాలూ సమర్పించి ప్రసాదం పుచ్చుకుని వెళ్లిపోయారు.

విమలమాత్రం తిన్నగా యింటికే వెళ్ళిపోయింది. "ఏం! పెళ్ళికానంతమాత్రాన తనపూజకే అంగీకరించని దేవుడు తను ప్రసాదాన్ని పుచ్చుకోడానికి మాత్రం అంగీకరిస్తాడా: అయినా దేవుడేం చేస్తాడు; ప్రత్యక్షంగా వచ్చి చెప్పేడా! ఇలాటి కట్టుబాట్లను పెట్టిన వాళ్ళననాలి" ఈ ఆలోచనలతో ఆమెకు రాత్రి నిద్ర కూడా పట్టలేదు.

పట్నవాసపు వాసనలింకా అట్టే సోకనిపల్లెటూ రది. సూరయ్యగారా పూరికి గ్రామాధికారి. ఆయనపిల్లల్లో పెళ్ళికెదిగినపిల్ల విమల. భారీగా అందరిలాగా పెళ్లిచేయడానికాయ నేమంత సంపన్నుడుకాడు. అయినా నూతనాశయాలు గలవాడు. ఊళ్ళోపిల్లలు చదువుకోవాలంటే రెండుమైళ్ళు నడిచి వెళ్లాలి. ఆడపిల్లయినా చదివించాలనే సరదా కొద్దీ ఆయన తనకూతురిని అంతదూరం పంపి చదివించేవాడు. ఆయన అలా చదివించడం అందరికీ ఆశ్చర్యంగా ఉంది. 'ఆడపిల్లలకు కూడా చదువుచెప్పిస్తే సంసారాలు జరగడ మెలాగయ్యా;' అని అడిగిన మహానుభావులుకూడా లేకపోలేదు.

కాని అంత ఉత్సాహంతో కూతురికి చదువు ప్రారంభించిన సూరయ్యగారు మళ్ళీ ఆరీతిగానే ఆ చదువుకు స్వస్తి చెప్పారు.

కూతురంది 'నాన్నా నేను స్కూలు ఫైనలయేదాకానైనా చదువుకోవద్దా!' అని.

'వద్దమ్మా; మనం సాంప్రదాయ కుటుంబంలో వాళ్ళం, వచ్చిన చదువు చాలు. ఇక పెళ్లిచేస్తే నాబరువు తగ్గుతుంది.'

మనస్సులో ఎంత కుతూహలమున్నా మరలించుకోక తప్పిందిగాదు విమలకు.

తొమ్మిది గంటలకు బడికి బయలుదేరిపోయి నాలుగున్నరకింటికివచ్చి స్కూల్లో పాఠాలన్నీ చదువుకొనేటప్పటి కెక్కడా తీరికుండేదిగాదు విమలకు; పిల్లలందరితోటీ కలిసి ఆడుతూ, పాడుతూ, చదువుకోడం...మంచి మార్కులు తెచ్చుకొని అందరిచేత మెప్పించుకోడం ఆమె జీవితంలో బాగా అలవాటుపడింది. స్కూలునుండి యింటికి వస్తుంటే పచ్చనిపొలాలూ, పచ్చికబీళ్ళూ, పళ్ళతోటలూ ఆ ఊరిసమీపంలో చాలా బాగుండేవి. వాటి నన్నిటినీ చూచే ఆమె చిత్రకళ నభ్యసించింది.

ఇప్పుడామె కేమీ తోచటంలేదు. పొద్దు గడవడమే కష్టంగా ఉంది. ఆమెకంతా శూన్యంగా కనిపిస్తోంది. మునుపటి పాఠాల్లేవు; పాటలు లేవు; ఆటల్లేవు. ఆ శూన్యవాతావరణంలో తెప్పతిరునాళ్ల ఉత్సవాలామెకు చాలా ఆనందాన్ని కల్గించాయి. కాని దేవుడిని మనసారా పూజించుకునే హక్కామెకు సంఘం ఇవ్వలేదు.

యుద్ధకాలంలో కలిగినవాళ్లకే సంసారాలు గడవడం కష్టంగా ఉంది. సూరయ్యగారివంటి మధ్యరకపు సంసారాలకు వేరే చెప్పనక్కర్లేదు. అయినా యెటువస్తే అటు వెళ్లి నాలుగుచేతులా సంపాదించే తెలివితేటలూ ఆయనకు లేవు. గ్రామాధికారిగా ఆయన రైతులకి చాలా సహాయపడ్డాడు. సూరయ్యగారి మూలంగా బ్రతికామనుకునే రైతుజనం చాలామంది ఉన్నారా వూళ్ళో. నాడు జరిగిన పెనుఘటనల్లాంటి వాటి కన్నిటికీ ఆయన వాళ్లకు చేయూత నిచ్చాడు.

కాని ఆయన కుటుంబానికి సాయపడే వాళ్లు మాత్రం యెక్కడా కనుపించరు. అదీ గాకుండా కూతురి పెళ్ళి ఆయనకో కొండలా ఉంది. ఆయన కేమీ తోచటం లేదు. చివరికి బంధువులనేవారు: 'ఏదో ఒకటి అయిందనిపించుకోవాలి గాని యెందాకానయ్యా! పోనీ ఆ చదువేనా పూర్తిచేశావా! అది కూడా మానిపించుకు కూచున్నావు! పెళ్ళి పెళ్ళంటే యెలా అవుతుంది? పెద్దమాట కావాలి!'

ఆవేళ మామిడితోటలో వనసంతర్పణ. ఆడవాళ్లు మొగవాళ్ళూ కూడ వేరువేరు పంక్తుల్లో చెట్లక్రింద భోజనాలకి కూర్చున్నారు. భోజనాలదగ్గఱ లోకాభిరామాయణం...

'ఈవేళ పరమాన్నం చాలా బాగుందండీ'

'వంకాయకూర భేషుగ్గా ఉంది...'

'పెరుగు ఎక్కడ తెప్పించారో కాని మహా బాగుందండీ'......'అయినా యీ దిక్కుమాలిన కాఫీహోటళ్లు వచ్చిన తరువాత పల్లెటూళ్లు కూడా పాడవుతున్నాయి. నా చిన్నతనంలో ఈ ఊళ్లో పాలు పెరుగూ అమ్ముకోడం ఎరగరండీ మన బోటివాళ్లం అడిగితే, ఇప్పుడా భక్తి లేదు; ఆ రుచీ లేదు'

(43-వ పేజీ చూడండి)



విజ్ఞానవీధులు

"డాక్టర్"



84. సముద్రపులోతు ఎలాగు కొలుస్తారూ ?

నేల తగలగానే మోగే గంటకి తాడు కట్టి సముద్రములోకి దింపి, గంట మోగగానే దింపడము ఆపి, తాడు మీద వేసిన గుర్తుల వల్ల అక్కడి లోతెంతో తెలుసుకునే వారు ఒకప్పుడు. కాని కెరటాల అల్లరీ, ఉంటేగింటే సముద్రంలోని ప్రవాహాలూ ఈ కొలతని పెంచేస్తాయి. ఆధునిక పద్ధతులలో ఈబాధ చాలా అల్పము.

ప్రతిధ్వని ఇస్తుందని తెలిసిన గోడకి గానీ, కొండపక్కకి గానీ ఒకటి రెండు ఫర్లాంగుల దూరంగా ఉన్నామనుకోండి. మనము చప్పట్లు చరిచినట్లైతే కొంతసేపటికి ఆ చరుపు తిరిగివచ్చి వినబడుతుంది. చప్పట్లు చరిచిన క్షణమునుంచి మళ్లీ శబ్దము తిరిగివచ్చి వినబడిన క్షణముదాకా ఏమి జరిగిందీ ? చరుపు చేసిన శబ్దము మన చేతులనుంచి గోడదాకానూ, తిరిగి గోడనించి చెవిదాకానూ ప్రయాణించింది. చరుపుకీ అది తిరిగివచ్చి వినపడ్డప్పటికీ ఎంతకాలము పట్టిందో కొలిచివుంటే శబ్దము గాలిలో ఎంతవేగంతో ప్రయాణిస్తుందో తెలుసుకోవచ్చును. అలాక్కాక, శబ్దముయొక్క వేగమూ, అది వెళ్ళి తిరిగి రావడానికి పట్టేకాలమూ మట్టుకే తెలిస్తే, ఆ వ్యవధిలో శబ్దం ఎంతదూరము ప్రయాణించగలదో లెక్కగట్టి దానిలో సగము దూరము గోడకీ మనకీ ఉన్న దూరమని గ్రహించవచ్చును.

సముద్రపులోతు కొలవడానికీ పద్ధతినే ఉపయోగిస్తారు. ఓడ అడుగు భాగాన్న టెలిఫోను ప్రేషకమువంటి సాధనమొకటీ, రిసీవరువంటి సాధన మొకటీ అమర్చి, ద్విముఖ విద్యుత్ప్రవాహము పంపి ప్రేషకముయొక్క భేరీపొరను కంపింపజేస్తారు. ఈ కంపనములు సాధారణ శబ్దాలకు సంబంధించినవై యుండవు. చప్పట్ల శబ్దము గోడను తన్ని తిరిగవచ్చినట్లే, ఈ శబ్దము సముద్రపు అడుగుభాగానికి తగిలి తిరిగి వస్తుంది. అప్పుడు రిసీవరు దానిని పట్టి రికార్డింగు గదికి పంపుతుంది. ప్రేషకాన్ని కంపింపజేసిన తరువాత ఎంతసేపటికి శబ్దము తిరిగివచ్చినదో రికార్డింగు గదిలో గుర్తుపడిపోతుంది. సముద్రపునీటిలో శబ్దము ఎంత వేగముతో ప్రయాణిస్తుందో తెలుసును కనక ఈ అంతరములో సగము కాలంలో శబ్దము ఎంతదూరము వెళ్లుతుందో - అంటే సముద్రపులోతెంతో లెక్క కట్టేస్తారు. ఈ రీతిగా 6 అడుగుల లోతునుంచి నాలుగైదుమైళ్ళ లోతు వరకూ కొలిచారు.

85. భూమి అక్షము ఎటు వాలియున్నది?


"భూమి అక్షము $23\frac{1}{2}$ డిగ్రీలు కుడివైపునకు వాలియున్నదా ఎడమవైపునకు వాలియున్నదా ?" అని సంగారెడ్డి నుంచి బి. రామకృష్ణ గారు అడుగుతున్నారు.

ఇది చక్కని ప్రశ్న. తీగ లాగితే డొంక అంతా కదిలినట్లు ఈచిన్నప్రశ్న వల్ల మన ఖగోళ విజ్ఞానము చాలా కదులుతుంది. పటములో —

అశ్వని, భరణి, మొదలైన నక్షత్రాలు ఉండే నక్షత్రపథమూ, 'సూ' ర్యుడూ, సూర్యుడిచుట్టూ తిరిగే భూమి కక్ష్యా చూపబడ్డాయి. పటాన్ని జాగ్రత్తగా గమనిస్తే ఏది ఏమిటో తెలుస్తుంది.

భూమి I అన్నచోట ఉంది అనుకోండి. పశ్చిమమునుంచి తూర్పుకి తిరగడమువల్ల సూర్యుడూ, జ్యేష్ఠా మొదలైన నక్షత్రాలూ కూడా తూర్పున ఉదయించి పశ్చిమానికి సాగిపోతూన్నట్టు కనబడతాయి. I దగ్గర భూమి ఉన్నప్పుడు పున్నమనాడు చంద్రుడు జ్యేష్ఠానక్షత్రములో వుంటాడు. అంటే అది జ్యేష్ఠమాసమన్నమాట. అప్పుడు భూమి గట్టిగీత మాదిరిగా వంగిన అక్షముతో వుంటుంది కనక ఉత్తరార్ధగోళానికి వేసవికాలము. ఇప్పుడు దక్షిణార్ధగోళానికి చలికాలము.

అదేరీతిగా భూమి III దగ్గర వున్నప్పుడు ఉత్తరార్ధగోళానికి (సూర్యుడికి దూరంగా మొగ్గివుండడాన్నిబట్టి) చలికాలము. పున్నమనాడు చంద్రుడు మృగశిరలో వుంటాడు. అంటే అది మార్గశిర



మాసమన్న మాట. అంటే భూమి అక్షము ఎటువైపు వంగి ఉన్నదన్న మాటా? చంద్రుడు జ్యేష్ఠలోనూ సూర్యుడు మృగశిరలోనూ ఉన్నప్పుడు ఉత్తరార్ధగోళము వారికి వేసవి తెచ్చేటట్లు, అనగా, పటములో భూమి బొమ్మలలో గట్టిగీత వాలి యున్నట్లు వాలియున్నది. I దగ్గర భూమి ఉన్నప్పుడు, చుక్కలగీత మాదిరిగా గాని భూమి అక్షము వాలియున్నట్లైతే, జ్యేష్ఠ మాసములో, దక్షిణార్ధగోళానికి వేసంగీ ఉత్తరార్ధగోళము వారికి చలికాలమూ అవాలి. అలాగు కావడము లేదుగాదా? కనక పటములో చూపినట్లు ఉత్తరధ్రువము కుడివైపునకే వాలియున్నది.

—తిరు|

86. మన దేశపు గడియారాలు

ప్రాచీనకాలంలో 'అన్ని దేశాలలోనూ గడియారాలు ఉపయోగించేవారు. "గడియారము చెప్పిన కథ"*లో చదువరులు ఎన్నో రకాల గడియారాలని గురించి చదివి వుంటారు. పూర్వకాలపు గడియారాల్లో ఇసుక గడియారమూ, నీళ్ల గడియారమూ ఎక్కువగా వాడుకైన గడియారాలు. అయితే మనదేశంలో ఏ రకపు గడియారము వాడేవారూ? అని ప్రశ్న.

సారంగు తమ్మయ్య రచించిన విప్రనారాయణచరిత్ర పడకటింటి హంగులు గురించి చెపుతూ "గడియారముంచ ముక్కాలిపీట" అంటున్నది. అంటే ఆ గడియారము ముక్కాలిపీటమీద ఉంచ గలిగినంత ఇమిడిక కలిగిన దన్నమాట. ఇది ఇంటి గడియారము. వల్లభరాయని క్రీడాభిరామంలో "ఉడువీధిక్ శిఖరావలంబియగు నంధ్రోర్వీశు మోసాలపై, గడియారంబున మోసె రెండెనిమిదుల్ ఘంటాఘణత్కారముల్, సడలెక్ భానుడు పశ్చిమంబునకు వైశ్యాపూట కూటింటికిన్ కుడువంబోదమె లెక్క యిచ్చి కదునా కొన్నార మిప్పట్టునన్" అన్న పద్యము కోటగడియారాన్ని గురించి చెప్తున్నది. అయితే ఇది నేటి గంటస్తంభపు గడియారాలవంటిది కాదేమో. ఇసుక గడియారమో, నీటి గడియారమో పెట్టుకుని ఒక బంట్రోతు కోట మొగసాలమీది గడియారపు గదిలో సదా కనిపెట్టుకుని వుండి గడియల సంఖ్యను ఘంటాఘణత్కారాలవల్ల తెలిపేవాడను కోడమే సబబుగా కనపడుతుంది. దినమునకు 1440 నిమిషాలు. వీటిని—మానవజీవిత పరిమితిని ప్రభవ, విభవ—ఇత్యాది అరవై ఏళ్లుగా విభజించినట్లే—60 గడియలుగా విభజించుకుంటే గడియకు 24 నిమిషాలుగా తేలుతాయి. పశ్చిమదేశాలవారు 60 సెకనులు నిమిషమైనట్లే 60 నిమిషాలు 'గంట' అనుకున్నారు. 24 అరవైలూ, అరవై ఇరవైనాలుగులూనూ—ఏదయితే నేమి? కాగా, పైన క్రీడాభిరామంలో చెప్పిన 16 గంటలు సూర్యోదయానికి అనంతరము జరిగినవని లెక్క వేస్తే అప్పటి వేళ నేటి లెక్కల ప్రకారము 12-24 అవుతోంది. అప్పటికి "సడలెక్ భానుడు పశ్చిమంబునకు" కూడా సరిపోతుంది.

అంధ్రోర్వీశు మోసాలపైనుంచి వచ్చినట్లే, ముక్కు తిమ్మనగారి—పారిజాతాపహరణ గాధలోని—'నలినాయతాక్షు గడియారమునందుకూడా' ఘంటారవంబులయ్యెడ వినంబడియె. కాని ఎన్ని గంటలో తెలియడము లేదు. (తిమ్మనగారికీ తెలియదూ, ప్రబంధ రచనలో నిమగ్నులైపోయారు మరి!)

అయితే పినవీరభద్రుడు మాత్రము రక్షించి మన సమస్య విడగొట్టే పద్యము రాశాడు. అదీ మొదట్లోనే. జైమినీ భారతము చూడండి. "జడముడి, జాహ్నవీతట నిశాకరపోతము జూచి యెవ్వరీ, కోడిమెలు గట్టి పెండ్లికొడుకుం గడియారము మోవ జేసి రంచనుగ వివాహవేదిపయి నంబిక నెచ్చెలిజూచి నవ్వునా మృడుడు నృసింహశౌరికి నమేయ ఫలప్రతి పాదిగావుతన్." అన్న పద్యము నీటిధార అయిన జాహ్నవినీ, అర్ధచంద్రునీ చెప్పి గడియారపు పోలికని జ్ఞాపకము తెస్తున్నది. అంటే గడియారము అర్ధచంద్రాకారపు గిన్నెను నీటిలో తేల్చుటవల్ల ఏర్పడియుంటుందన్న మాట ఆనాడు. ఆ గిన్నెకు చిన్నకన్నముంటుంది. దాని ద్వారా నీరు గిన్నెలోనికి ప్రవేశిస్తూ తన బరువువల్ల గిన్నెను ముంచేశేది. అప్పటికి ఒక గడియ అవుతుందన్నమాట.

అయితే సారంగు తమ్మయ్యగారి గడియారము సంగతేమిటి? అది పడకటింటి గడియారము. గడియారపు గిన్నె పెద్దదై యుంటుందనీ గడియ గడియకీ దానిలో చేరే నీటిమట్టము దగ్గరకు గిన్నె లోవైపున గీత ఉండియుండవచ్చుననీ, సగము రాత్రి లేచిచూచినప్పుడు నీరు ఎన్ని గీతలు దాటి వచ్చినదో అన్ని గడియలు దాటినట్లు తెలుసుకునేవారనీ ఊహించవచ్చునేమో!

—"కన్యాకుమారి అగ్రము దగ్గర దేవి కుమారి తలమీది మణిని చూచి ఓడలు దీపగృహమనుకొని ఒడ్డుకి వచ్చి ప్రమాదమునకు గురి అయ్యేవిట. ఆ సంగతి ఎంతవరకు నిజం?"—దీపగృహము సాధారణముగా సముద్రములోనూ, సముద్రపు ఒడ్డున, వున్న కొండలమీద ఓడలు చేరువకి రాకుండా కాచుటకే ఏర్పాటు చేస్తారు. మద్రాసు దీపగృహమువంటివి ఏదో రేవుని సూచించడానికి ఉంటాయి. ఇక దేవి శిరోరత్నము ఈ రెండింటిలో ఎలాంటిది అంటారు? శిరోరత్నము వెలుతురు లేనిదే మెరవదు గదా? ఆ రత్నము వెలగించే వెలుతురేది? సూర్యరశ్మి కాదు, ఇక ఏది?

—ఒకప్పుడు భూమి అంతా జలమయమై వుండేది" అనే మాట నిజము కాదు.

—గ్రహణపు మొర్రి, చంద్రుని చుట్టూ వుండే గిరి, పిడుగు, చేతబడులు, శకునాలు, గురించి మాకు నచ్చినది ఇది వరకటి సంచికలలో రాశాము. రాసినవే మళ్లీ రాయడములో ఉపయోగము తక్కువ.

—గంగాధరభట్ల లక్ష్మణరావుగారికి, (1) (శ్రీకాకుళం.) మీకు అన్నీ భవిష్యస్వప్నాలే రావడము నిజమైతే చిత్రమే! మాకెవ్వరికీ అన్ని స్వప్నాలూ దాఖలా ఇవ్వవు. ఏ స్వప్నాలేనా ఏదో జామములో వస్తాయి కాదూ? అవి అన్నీ ఎన్నాళ్లకి నిజమైనా చెప్పుకోవలసినదే. స్వప్నాల్లో చాలాభ రాఖల ఇవ్వనివే.


—స్మశానాల్లో ఎముకపొడిలోని భాస్వరము గాలికి వెలుగుతూ మంటలనే భ్రాంతిని కలిగించడము కద్దు. ఈ "మంటలు" భగ్గుమనవు. వెలుగుతాయి అంతే. మరి "కొరివి" అని ఎందుకన్నారూ? దయ్యాలనగా యేమిటి? కొరివిదయ్యాలు భయభ్రాంతుల ఊహాకల్పితాలంటాను నేను.

—గాజు వేడిమికి వాహకము కాదు. అంటే వేడిమిని ఒక కొసనుంచి వేరొక కొసకి పోనివ్వదు. వేడి గాజుపలకమీద నీరు దులిపితే నీరు పడ్డచోట గాజు చల్లబడుతుంది. అందువల్ల కుంచించుకుంటుంది. ఒక్కచోటే కుంచించుకోవడము వల్ల గాజు పగిలిపోతుంది. గాజు పలకని ఒక్కచోట దీపముతో వెచ్చబెట్టితేనూ పగిలిపోతుంది.

—శిలలు నిద్రపోవునని ఇంతవరకూ వైజ్ఞానికులకు తెలియదు. మీరు నిరూపిస్తే గొప్పమాటే.

* 'గడియారం చెప్పిన కథ' లోగడ ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడింది.

హైదరాబాద్



నానాలనగర్ లో అధ్యక్షోపన్యాసమిస్తున్న
పండిట్ నెహ్రూ.





కాంగ్రెస్ పతాక
ఆవిష్కరణ

హైదరాబాద్ నగరవీధులలో ఊరేగింపు.



కాంగ్రెస్ మహాసభ





ప్రతినిధుల నాహ్వానిస్తున్న ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ రామానందతీర్థ.

విషయనిర్ణయసభకు వెడుతున్న కర్ణాటక, ఆంధ్ర, తమిళ కాంగ్రెస్ అధ్యక్షులు నిజలింగప్ప, సంజీవరెడ్డి, కామరాజ నాడార్ గార్లు.



మేలుకొలుపు

శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు

మిల్లు కూసెను; కాఫీకి గొల్లవాడు
పాలు తెచ్చెను; నాన్న జపంబు ముగిసి
మిల్లునకు పోవు వేళయ్యె - మేలు కోర!
మేలుకోర! నా చిన్నారి! మేలుకోర!

రేడియోలో ప్రభాత భేరీరవాలు
సాగె నప్పుడె; ఊరక సాగి సాగి
పోదు వేమిట్లు? బద్ధకమ్మేది ఇంక
నిదుర లేర! నా కన్నయ్య! నిదుర లేర!

పాచి చిమ్మంగ దాసీది వచ్చినదిర
దాని పాప నీకంటె ఎంత పసి బొట్టె!
మరి గిలక్కాయవలె లేచి తిరుగు చుండె
ఇంత నిద్ర నీకెటుల దాపురించి నదిర?

అదిగో! చూడు-కాఫీ అంత అన్న ఒకడె
త్రావుచుండె నీకొక చుక్క దక్కదింక
వడిగ లేచి నీవు మొగమ్ము కడిగికోర
లేచిరార! బంగరుకొండ! లేచిరార!

బడికి పిలువంగ పిల్లలు వచ్చిరదిగో!
ఎనిమిదైన నిద్రయె లేవవీవు చిట్టి!
ఒక్కనాడు వచ్చెన-శ్రీయు, చుక్కగాని
నీకు? నన్ను వాగించక నిదుర లేర!

అయిను, పీచు మిఠాయిలు అటమటించి
పోవుచున్నవిరా తండ్రి! నీవు కాన
బడక, ఆగంట మనవీథి విడిచిపోదు
మేలుకోర! తెలుగు పాప! మేలుకోర!

సీరియల్

విచిత్ర వ్యక్తి



మూలం:- మార్క్ ట్వేన్

జరిగినకథ:—ఆస్ట్రియాలోని ఈ జెల్ డార్ఫ్ మా స్వ(గామం. నా యీడు వాళ్లైఅయిన సెప్పీ, నికొలాస్ అనే మరి ఇద్దరు బాలురతో కలిసి ఎప్పుడూ అడవుల్లో, కొండల్లో తిరిగేవాణ్ణి. ఒక రోజున మేము ఒక కొండమీద మా ఆట స్థలంలో కూర్చుని ఉండగా ఒక కొత్తవ్యక్తి వచ్చాడు. తన పేరు సైతాను అనీ, తను దేవతననీ చెప్పాడు. మాకు చాలా వింతలు చేసి చూపించాడు. అతడు మాతో ఉన్నంతసేపూ మానవజాతిని నానాబూతులు తిట్టాడు. మానవులు తామేదో గొప్పవారమని అనుకుంటారుగాని నిజానికి వారిలో ఉన్న నైచ్యం ఇంకెక్కడా ఉండదని అన్నాడు. చివరికి మాయమైపోయాడు. మావూళ్లో ఫాదర్ పీటర్ అని ఒక మతగురువు ఉన్నాడు. ఆయన ఏ నేరమూ చెయ్యకపోయినా, పదవినుండి తొలగించబడ్డాడు. ఆయనకి సహాయం చేద్దామనో, ఏమో సైతాను పదకొండువందల బంగారు నాణాలు ఆయనకి దొరికేట్టు చేశాడు. ఫాదర్ పీటర్‌కు విరోధియైన ఒక జ్యోతిష్కుడు ఆడబ్బు తన దగ్గరనుండి దొంగిలించబడిందని ఆరోపణచేశాడు. వెంటనే ఫాదర్ పీటర్‌ను జైల్లో పడేశారు. ఆయన కుటుంబానికి సైతాను మళ్లీ సహాయంచేశాడు. ఆ సహాయం ఎవరు చేస్తున్నారో తెలియక (గామస్థులు తికమకలు పడి ఫాదర్ పీటర్ కుటుంబానికి సైతానుతో సంబంధమున్నదని అనుమానించారు. ఆసంగతి పరీక్ష చెయ్యటానికి నిశ్చయించారు. కాని సైతాను మాయచేసి వారిని కికురించాడు తప్ప రహస్యం బయట పడనివ్వలేదు. ఒకసారి సైతాను నన్ను చైనా తీసుకు వెళ్లాడు. మానవుడు తన జీవితానికి బానిస అనీ, తాను మానవునికి స్వాతంత్ర్యం ఇవ్వగలననీ చెప్పాడు. నా స్నేహితుడైన నికొలాస్‌ను జీవితం నుంచి విముక్తుని చేస్తానన్నాడు. అంటే అతడు చనిపోయేట్టు చేస్తాడని అర్థం. ఆనెల 13 వ తేదీ వుదయం 10-6 గంటలకి నికొలాస్ పోతాడని సైతాన్ మాతో చెప్పాడు. సరిగ్గా ఆరోజు వుదయం నేనూ, సెప్పీ, నికొలాస్ యింటికివెళ్లాం. నికొలాస్ గాలిపటం తేస్తానని (కిందికివెళ్లాడు. మెట్లమీద చప్పుడు అయింది. అప్పటికి రెండునిమిషాలు తక్కువగా పది అయింది. ఇంక నికొలాస్ (బతికినట్లైననుకొన్నాం.

కాని వచ్చింది నికొలాస్ కాదు; అతని తల్లి. నికొలాస్ తయారుచేసిన గాలిపడగ తీసుకు వచ్చింది. "ఎట్లావుంది? చాలా బావుంది కదూ? ఇవ్వాళ పొద్దుణ్ణించీ కూర్చుని కష్టపడి తయారుచేశాడు," అన్నది. గాలిపడగ గోడ కానించి, కొంచెం దూరాన నుంచుని, మెచ్చుకుంటున్నట్టు చూసింది. "గాలి పడగ మీద బొమ్మలుకూడా తనే వేశాడు. చాలా బాగా వేశాడు కదూ? ఆచర్చి బొమ్మ అంత బావుళ్లేదుగాని వంతెన చక్కగానే వేశాడు. ఎంత బావుందో? ఏడీ వాడు? 'ఇప్పుడే వస్తాను, ఇది పైకి పట్టుకెళ్ల' మన్నాడే? పదిహేడు నిముషాలయింది. ఇంకా రాలేదే?"

"అన ఎక్కడి కెళ్లాడు?" అని ఆదుర్దాగా అడిగాము.

"ఆ, ఎక్కడికీ లేదు. ఇప్పుడే అలా పంపించాను. వస్తూవుంటాడీపాటికి."

"బయటికి వెళ్లాడా?" అని కంగారు పడ్డాము.

"అవును. వాడు కిందికి వచ్చేసరికి లిజా (బాంట్ తల్లి వచ్చింది. లిజా ఎక్కడి కెళ్లిందో కనిపించ లేదన్నది. ఆవిడ గాబరా చూసి కాస్త వెదికిరమ్మని నికొలాస్‌ను పంపించాను...అరె! ఏమిటి, మీా ఇద్దరూ అలా చూస్తారు? మొహాలు పాలిపోయి, వణికి

★ అనువాదం: శ్రీ నండూరి రామమోహనరావు ★

★ విచిత్రవ్యక్తి ★

పోతున్నారే? కూర్చోండి. ఇంతట్లోకే ఏం జబ్బొచ్చిందర్రా? ఆ రొట్టెముక్క పడలేదు గావును మీకు. ఆగండి, ఏదన్నా తెస్తాను...” అంటూనే ఆమె కిందికి వెళ్లింది.

నేనూ, సెప్పీ ఒక్క ఉదుటున వెనకవేపు ఉన్న కిటికీదగ్గిరి కెళ్ళి నదికేసి చూశాము. నది వొడ్డున పెద్ద గుంపు చేరింది. జనం ఊళ్లోనుంచి ఇంకా పరిగెత్తుతున్నారు. అది చూసి

“అయిపోయింది. అంతా అయిపోయింది. అయ్యో నికొలాస్! నికొలాస్!” అని ఇద్దరం గద్గదికంగా ఏడవ సాగాము.

“థియొడోర్! పోదాంరా. ఇప్పుడు వాళ్ళమ్మ వస్తుంది. ఆమెను చూడలేము. అయిదు నిమిషాల్లో ఆవిడ కెలాగూ తెలిసిపోతుంది,” అన్నాడు సెప్పీ.

కాని మేము తప్పించుకుపోవటానికి వీల్లేకుండా నికొలాస్ తల్లి మేడ మెట్లెక్కి వచ్చేసింది. మమ్మల్ని కూర్చోమని చెప్పి ఏదోమందు గొంతుకలో పోసింది. మందు పనిచేస్తోందో లేదో చూసింది. పని చేసినట్టు కనబడలేదు. ‘అయ్యో. ఆ వెధవరొట్టె మీ కెందుకు పెట్టానర్రా’ అని చింతించ సాగింది.

ఇంతలో మేము అనుకున్నంతా జరిగింది. ఇంటి ముంగిట జనం మూగిన సద్దు అయినది. చాలా మంది మనుషులు టోపీలు చేతపట్టుకుని ఇంట్లోకి ప్రవేశించారు. కొందరు రెండు శవాల్ని తీసుకొచ్చి మంచాలమీద పడుకోపెట్టారు.

“అయ్యో దేవుడా!” అంటూ నికొలాస్ తల్లి కొడుకుశవంమీద పడి గోలగా ఏడవసాగింది. ఏడుస్తూ, కొడుకుముఖం ముద్దులు పెట్టుకుంటూ “నాతండ్రీ! నాయనా! నన్ను విడిచిపోయావా? చేతులారా చంపుకున్నానురా. ఇంట్లోనే ఉంచితే చచ్చిపోయేవాడివి కాదురా. బయటికి పంపించి చంపానురా. చిట్టి తండ్రీ! అయ్యయ్యో! ఇంక నేను బతికెందుకురా. అప్పుడే నీకు నూరేళ్లు నిండాయిరా,” అంటూ ఒకటే విధంగా రోదించింది.

చుట్టూ వున్న ఆడవాళ్లు కళ్ల నీళ్లు పెట్టుకున్నారు. ఆవిడని ఓదార్చటానికి ప్రయత్నించారు. కాని ఆమె ఓదారలేదు. తనే వాణ్ణి బయటికి పంపించి చంపుకున్నానని, ఇంట్లోనే వుంటే బతికేవాడనీ పదే పదే అనుకుని ఏడుస్తోంది.

దీన్నిబట్టే తెలుస్తుంది, మానవులు ఎంత తెలివితక్కువ వాళ్లో. తమకి కర్తృత్వం లేకపోయినా, తప్పొప్పులన్నీ తమకే ఆరోపించుకుంటారు. అందుకే సైతాను అన్నాడు: మానవుడు చేసిన మొదటిపని మిగతా పనులన్నిటినీ నిర్ణయిస్తుంది. తనంతట తను ఏ మానవుడూ తన భవిష్యత్తు మార్చుకోలేడు.

ఇంతలో పెద్ద పెట్టున ఏడుస్తూ మరొక కంఠం వినిపించింది. లిజాబ్రౌంట్ తల్లి పరుగు పరుగున వచ్చి కూతురు శవం కావిలించుకుని "ఓరి దేవుడో!" అంటూ ఏడవసాగింది. ఆమె దుఃఖం మరీ చూడ శక్యం కాకుండా వుంది. జుట్టు పీక్కున్నది; వళ్లు రక్కుకున్నది; కూతురును కావిలించుకుని నలిపివేసింది; విడవకుండా ముద్దులు పెట్టుకున్నది. చివరికి లేచి నుంచుని గుప్పిళ్లు బిగించి ఆకాశంకేసి చూసి ఇలా అరిచింది:

"పది రోజుల్నించీ నాకు ప్రతిరాత్రీ కలలు వచ్చాయి. నా ఒక్క కూతురూ చచ్చిపోతుందని కలల్లో కనబడింది: అప్పటినించీ భయపడి పోతూనే వున్నాను. రాత్రింబగళ్లు దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను నా కూతురుకే ఆపదా రాకుండా చెయ్యమని. చివరకి దేవుడు చేసింది ఇదీ—"

మళ్ళీ కూతురుమీద పడి ఏడ్చింది. జుట్టూ, కళ్లూ, నుదురూ, చెంపలు, చేతులూ అన్నీ ముద్దు పెట్టుకుంది. తిరిగి లేచి "ఛీ! దేవుడికి దయలేదు. ఈ జన్మలో మళ్లీ ప్రార్థన చెయ్యను," అన్నది. కూతురును బుజానవేసికొని, గుంపును ఒత్తిగించుకుని, ఇంటికి వెళ్లిపోయింది. ఆమె దేవుణ్ణి తిట్టడం విని జనం నిర్ఘాంతపోయారు. సైతాను అన్నది నిజం. మానవులకి ఏది మంచో, ఏది చెడో తెలియదు. మంచి జరిగితే చెడుఅనీ, చెడు జరిగితే మంచి అనీ అనుకుంటారు. దీర్ఘరోగులను కాపాడమని అనేకులు ప్రార్థించటం విన్నాను. నేను మాత్రం ఎప్పుడూ ప్రార్థించలేదు.

రెండు శవాలకూ మర్నాడు అంత్యక్రియలు జరిగాయి. ఊళ్లో జనమంతా శ్మశానం వద్దనే ఉన్నారు. సైతాను కూడా వచ్చాడు. అతడు రాకుండా ఎలా? అతని పనేగదా ఇదంతా. నికొలాస్ మతగురువు దగ్గిర లేకుండా చనిపోయాడు గనక అతని ఆత్మ నరకానికి పోకుండా ఉండగలందులకై చర్చిలో ప్రార్థనలు చేయించవలసి వుంది. దానికిగాను నికొలాస్ తల్లి తండ్రులు వచ్చిన వారందరివద్దా డబ్బు పోగుచేశారు. కావలసిన డబ్బులో మూడువంతులు మాత్రమే పోగయింది. మిగతా డబ్బు ఎవరివద్దనైనా బదులు తీసుకుందామనుకుంటున్నారు. సైతాను మిగతా డబ్బు తను సర్దుతానని చెప్పి ఇచ్చాడు. తరవాత అతడు మాకు రహస్యంగా చెప్పాడు: "నరకం గిరకం ఏమీ లేదు. అయినా నికొలాస్ తల్లి దండ్రుల సంతృప్తి కోసం ఆడబ్బిచ్చాను."

శ్మశానంవద్ద లిజాబ్రౌంట్ శవాన్ని మా వూళ్లోని వడ్రంగి వచ్చి పట్టుకున్నాడు. వాడికి లిజాతల్లి యాభై నాణాలు బాకీవున్నది. ఆబాకీ ఎన్నాళ్లకీ తీర్చలేకపోయింది. అందుచేత వడ్రంగి ఆశవం లాక్కున్నాడు. లాక్కుని ఇంటికి తీసుకుపోయాడు. ఇంట్లో ఒక చీకటి కొట్లో నాలుగు రోజు లుంచాడు. ఆ నాలుగు రోజులూ లిజా తల్లి వడ్రంగి ఇంటిచుట్టూ తిరిగింది. తనకూతురుశవం తనకిచ్చివెయ్యమని ఎంతో బతిమాలింది; మొత్తుకుంది; ఏడ్చింది; తల నేలకు కొట్టుకుంది. ఎంత చేసినా వడ్రంగి కరగలేదు. అయిదో రోజున శవం తీసుకెళ్లి పశువుల దొడ్లో పాతి పెట్టాడు. అంత్యసంస్కారాలేమీ జరగలేదు. తల్లిగుండె ఘోషించింది. దుఃఖంతో పిచ్చెక్కినట్లయింది. రోజూ తల విరబోసుకుని ఊరంతా తి[illegible]. వడ్రంగినీ, చక్రవర్తినీ, చర్చినీ, దేశాన్నీ ప్రపంచాన్నీ, దేవుణ్ణీ బండబూతులు తిట్టేది. ఆమెను చూస్తే ఎంత రాతిగుండె వాడికయినా గుండె నీరవుతుంది. సైతాన్ని నెప్పీ అడిగాడు, ఆమెను రక్షించమని. కాని సైతాను నవ్వి "వడ్రంగి మానవుడు. మానవులంతా చేసేపనే అతడూ చేస్తున్నాడు. ఒక గుర్రమో, మరే పశువో ఆవిధంగా చేస్తే నేను అడ్డపడే వాణ్ణి నెప్పీ! నీకెక్కడన్నా అలా ప్రవర్తించే

విచిత్రవ్యక్తి

కనపు కనిపిస్తే నాతో చెప్పు. నేను తప్పకుండా జోక్యం చేసుకుంటాను. చెబుతావు కదూ?”

అన్నాడు.

కొన్ని రోజులు గడిచాక లిజాతల్లి దుస్థితి భరించలేక పోయాము. సైతాన్ను అడిగాము—ఆమె జీవితం బాగుచేసే మార్గం వుందేమో చూడమని.

అతడు ఆమె జీవితం పరిశీలించాడు. "ఆమెకు నలభై రెండేళ్ల కంటె ఎక్కువ ఆయువులేదు. ఆమె జీవితం ఎలా మార్చినా దుఃఖం, బాధ, ఆకలి, అవమానం తప్పవు. కావాలంటే ఒకపని చేస్తాను. ఇంకొకమూడు నిమిషాల్లో ఆమె భవిష్యత్తు మార్చటానికి వీలున్నది. మార్చమంటారా?" అని అడిగాడు. ఏమనటానికీ తోచలేదు. ఆలోచిస్తూ కూర్చున్నాము. సైతాను గడియారం తీసి "ఊ. త్వరగా చెప్పండి. టైములేదు." అన్నాడు. "మార్చేయ్," అన్నాము.

"ఆ. మార్చాను. ఇప్పుడామె ఒక సందు మలుపు తిరుగుతున్నది. ఆమె ముందుకు వెళ్లకుండా వెనక్కి వచ్చేట్టు చేశాను. దీనివల్ల ఆమె జీవితం మారిపోతుంది."

"అంటే?"

"ఇదిగో ఇప్పుడే జరుగుతోంది. ఆమె ఫిషర్ అనే సాలెవాణ్ణి కలుసుకుంది. అతణ్ణి బూతులు తిట్టింది. అతడు కోపం పట్టలేక ఆమెకు హానిచేయ నిశ్చయించుకున్నాడు. ఆమె సందుమలుపు తిరిగి ముందుకు పోతే ఇదంతా జరిగేది కాదు. వెనక్కి రావటం మూలానే ఇది జరుగుతోంది."

"ఫిషర్ ఏం చేస్తాడు?"

"అతడు ఆమె రోజూ దేవుణ్ణి, చర్చినీ తిట్టడం వింటున్నాడు. ఈసంగతి మతాధికారులకు ఫిర్యాదు చేస్తాడు. చేస్తాడేమిటి, అదుగో, వెళ్ళి అధికారులతో చెప్పుతున్నాడు. దీని ఫలితంగా లిజా బ్రౌంట్ తల్లి మరి మూడు రోజుల్లో సజీవంగా కాల్చివేయబడుతుంది."

ఇది విని మాకు భయంతో నోటమాట రాలేదు. ఆమె జీవితంలో జోక్యంకలిగించుకోకుండా ఉంటే బాగుండేదనుకున్నాము. మా ఆలోచన సైతాను కనిపెట్టాడు.

మీరు సరిగ్గా మానవులమల్లేనే, అంటే పరమ మూర్ఖంగా ఆలోచిస్తున్నారు. నేను ఆస్త్రీకి ఉపకారం చేస్తే అపకారం అనుకుంటున్నారు. ఇంకా 29 ఏళ్లపాటు ఆమె భూలోకంలో యాతనామయ జీవితం గడపటం మంచిదా? లేక మూడు రోజుల్లో స్వర్గానికి వెళ్ళి 29 ఏళ్లు ఎక్కువగా స్వర్గ జీవితం గడపటం మంచిదా?" అన్నాడు.

అంతకు ముందు నిమిషంవరకూ, సైతాన్ను ఇకమీదట ఏమీ అడగకూడదనీ, ఎవరి జీవితం బాగు చెయ్యమన్నా చంపటమొక్కటే అతనికి చేతనైనపని అనీ మేము అనుకుంటున్నాము. కాని లిజా బ్రౌంట్ తల్లి ఇప్పుడు చనిపోవటం మూలంగా 29 ఏళ్లు ఎక్కువ స్వర్గజీవితం పొందుతుందనేసరికి మాకు ఆనందం కలిగింది. మేము సైతాన్ను ఆవిధంగా కోరటం మంచిదే అయిందనుకున్నాము.

తరవాత ఫిషర్‌ను గూర్చి ఆలోచన కలిగింది. సైతాన్ను అడిగాను: "ఈ సంఘటనవల్ల ఫిషర్ జీవితం కూడా మారుతుందా?"

"ఓ. పూర్తిగా మారిపోతుంది. ఇందాక లిజా తల్లి నతడు కలుసుకుని ఉండకపోతే వచ్చే సంవత్సరమే చనిపోయి ఉండేవాడు. ఇప్పుడు తొంభైఏళ్ల దాకా బతుకుతాడు. బాగా డబ్బు గడించి, దర్జాగా బతుకుతాడు."

కనీసం ఫిషర్ కయినా మంచి జీవితం లభించినందుకు సంతోషించాము. సైతాను మాత్రం మా సంతోషం చూసి నవ్వుతున్నాడు. మా కనుమానం కలిగింది. కాస్సేపాగి అడిగాను: "ఎందుకు నవ్వుతావు సైతాన్! ఫిషర్ అదృష్టంలో ఏమైనా లోపం ఉంటుందా?"

"పెద్ద లోపమేమీ కాదనుకో. అతడు మామూలుగా అయితే స్వర్గానికి వెళ్లేవాడు—"

"ఇప్పుడో?"

"గాబరా పడకండి. ఇప్పుడు నరకమే అతనికి గతి. భూలోకంలో సుఖాలనుభవిస్తాడు గనుక, మీరాట్టే భయపడవలసిన అవసరం లేదు."

"అయ్యయ్యో! ఇలా ఎందుకుచేశావు సైతాన్! మాకు ముందే చెబితే మేము అసలు ఎవరి జీవితాలూ మార్చమని కోరేవాళ్లమే కాదే? పాపం, ఫిషర్ శాశ్వత నరకం పొందటానికి మేమే కారకుల మౌతా మన్న మాట" అని గోల చేశాము.

(ఇంకావుంది)

నాకు ముగ్గురు అత్తయ్యలు. ప్రతిసారి శెలవల్లో మాచిన్న అత్తయ్య తప్ప, మిగతా వారంతా మా యింటికి వచ్చేవారు. పెద్ద అత్తయ్యకు యిద్దరు, రెండో అత్తయ్యకు నలుగురు కొడుకులు. అంటే నాకు మొత్తం ఆరుగురు బావలన్నమాట. ఆరుగురు బావలను పిలవటం నాకు చాలా కష్ట మనిపించేది. పెద్దబావ మాత్రం పెద్దత్తయ్య పెద్దకొడుకు. చిన్న బావ పెద్ద అత్తయ్య చిన్న కొడుకు. మరి చిన్నత్తయ్య కొడుకులు అందరూ చిన్న బావలేగా! నే నేం చేశానో తెలుసా—

చిన్నత్తయ్య పెద్దకొడుకు పంపులోంచి నీళ్లు కొట్టేవాడు. పల్లెటూరు కాబట్టి మా పంపుకు ఒక కడ్డీ తగిలించిఉండేది. దాన్ని కిందికి కొడితేగాని నీళ్లు పడేవిగావు. ఈపని అంతా ఆబావే చేసేవాడు. అందువల్ల ఆబావ 'పంపుబావ' అయ్యాడు. నేను ఆబావని 'పంపు బావ' అని కాకుండా ఇంక ఎట్లా పిల్చినా పలికేవాడు గాదు.

చిన్నత్తయ్య రెండో కొడుకు మహాగొడవ చేసేవాడు. బజారుకు పోయి కావల్సిన సామాన్లన్నీ తెచ్చేవాడు. 'చాలురా' అన్నా సరే, బజారు పోవాల్సిందే - కొని తేవాల్సిందే! కానీ కూడా బేర మాడకుండా ఖర్చు పెట్టేవాడు గాదు. అస్తమానం బజారుపోయే బావను చూసి నాకు నవ్వొచ్చేది.

శ్రీమతి వేటూరి గిరిజ

ఎవరు ఏం పిలిచినా నేను మాత్రం అతనిని 'బజారు బావ' అనే పిలిచే దాన్ని. అట్లా అంటే ఆబావ ఉడుక్కునే వాడు బాగా.

చిన్నత్తయ్య మూడో కొడుకు బుద్ధిమంతుడల్లే కూర్చునే వాడు. అల్లరి చేశేవాడు గాదు. ఇంకొకరు చేసినా ఊరుకొనే వాడుగాదు. మా ఆరోబావని ఎన్నోసార్లు కొట్టాడు అల్లరిచేస్తే. అస్తమానం ఒకచోట కూర్చుని ఏదో చదువుకుంటూ వుండేవాడు. మావాళ్లంతా అతన్ని చూసి 'బుద్ధిమంతుడు-బుద్ధుడంతటి వాడు' - అనేవారు. నేనల్లరి చేస్తే చెవులు మెలేశేవాడు - నాతోమా అమ్మ అనేది 'నువ్వు వాణ్ణిచూసి బుద్ధి తెచ్చుకోరాదా' - అని. ఆ 'బుద్ధుడు బావని' చూస్తే నాకెందుకో చిన్న కోపం-అంత మంచివాడని! నేను 'బుద్ధుడు బావా' అని పిలుస్తూంటే మా అమ్మ, అత్తయ్య నవ్వేవారు కూడా.


మా ఆరోబావ నాకన్న చిన్న. వాణ్ణి 'ఏరా బావా' అనేదాన్ని నేను. మా అమ్మ అందుకు కోప్పడేటప్పటికి అల్లా అనడం మానేశాను. వాడికి 'ఆరోబావ' 'అల్లరిబావ' అనే రెండు పేర్లూ బాగున్నాయి. అందుకని వాణ్ణి 'ఆరో అల్లరిబావ' అనేదాన్ని.

ఈపేర్లు పెట్టడం అంతా నాకు ఆరేళ్లప్పుడు. కాని ఇప్పటికీ వాళ్లని నేనల్లాగే పిలుస్తాను. వాళ్లూ అల్లా పిలిస్తేనే పలుకుతారు. వాళ్లకి కోపంరాదు-నేనూ ఏమనుకోను.

"అదికాదు బాబాయ్! మాబావ మరదని మించిన బద్ధకస్తుడు యింకొకణ్ణి నే చూడలేదంటే నమ్ము!"

"అల్లాగా! నేను అతన్ని చూసి పదేళ్లు అయివుంటుంది. నే చూసినప్పుడు యింత కుర్రాడు. ఇప్పుడు బాగా అంత ఎత్తు వున్నాడా?"

"ఏమో ఎంత ఎత్తు ఎదిగాడో ఎవరికి తెలుసు-వాడు కూర్చున్న చోటినుంచి ఎప్పుడైనా లేచి నిలబడితేనా!"



తగువులు తీర్చే సంక్రాంతి

'ఒరేయ్ రామూ! నీకోసం రామచంద్ర రావు వచ్చి వెళ్లాడ్రా' అంది మా బామ్మ నేను యింట్లోకి పోగానే. ఆశ్చర్య పోయాను. రామచంద్ర రావు నా కోసం మా యింటికి రావట మేమిటీ! క్రిందటి దీపావళినాడు మా యిద్దరికీ లడాయి వచ్చింది. మేము మాట్లాడుకోవటం మానేసి చాలా నెల లైందే!

'ఏమిటాలోచిస్తున్నావ్? ఇది సంక్రాంతిపండగ మర్చిపోయావా?' అంది ఆవిడ అందుకొని.

'అయితే?' అన్నాను ఏమీ అర్థంకాక.

'అయితే మీకు తగూ ఎప్పుడు వచ్చింది?'

ఇంటిల్లపాదికీ మాకు తగువు ఎందుకు వచ్చిందో, ఎప్పుడు వచ్చిందో తెలిసివుండగా, యీవిడ యీ వేళ ఎందుకబ్బా-యీ ప్రశ్నలు వేస్తున్నదను కొంటూనే 'అక్టోబరులో; దీపావళికి ముందు' అన్నాను.

'ఊహు. దీపావళికి వచ్చిన తగూ సంక్రాంతికి తీరపోవాలి. ఈ పండుగనాడు ఎటువంటి తగూలు, పోట్లాటలూ వుండకూడదు, ఎవ్వరికీసి' అందావిడ.

ఎందుకనో నాకేమీ బోధపడ లేదు. రామచంద్ర రావు నాకోసం రావడం; యీవిడ యిది చెప్పడం, యీ రెంటిని బట్టీ చూస్తే దీని వెనక ఏదో ఇతిహాస ముంటుందని గమనించా. తెలియనివి వుంటే అడిగి తెలుసుకోవడం మంచిది కాదూ?

అందుకని-'బామ్మా! తగువులు ఎందుకు వుండ కూడదో సరిగా చెప్పవూ? నీకు పుణ్య ముంటుంది?' అని వేడుకొన్నాను.

'ఈ సంక్రాంతి మనకు ప్రతియేడూ వస్తుంది. ఇది మనకు పెద్ద పండుగ. ఈరోజే మన యిళ్లకు కొత్త ధాన్యం వస్తుంది. పల్లెటూళ్లలో యీరోజు ఎంత సందడిగా ఉంటుందో నీకేం తెలుసు? పల్లె సీమలన్నీ కళకళ లాడి పోతుంటాయ్. ఈనాడే మనం కొత్త బియ్యంతో 'పరమాన్నం' వండు కొంటాము. అది తింటూ పాత పోట్లాటలన్నీ మర్చిపోవాలి.'

'ఎందుకని?'

'ఎందుకనా? - అయితే చెప్తా విను.

'పూర్వం అంటె మీ ముత్తాత నాటి కాలంలో సంఘటన యిది: అప్పటికి నాకు పదిహేను సంవత్సరాలుంటాయను కొంటాను. మీ తాతయ్య తండ్రికి యింకా అప్పటికి వందెకరాల పొలం వుండేది. ఆ గ్రామానికి ఆయనే పెద్ద. ఆవూరివారంతా ఆయన ఎంత చెబితే అంత; దారిని వస్తుంటే అందరూ భయపడే వారే.

'ఆయనకు ఓ తమ్ముడుండే వాడు -'సీతయ్య'అని. రౌడీ అంటే రౌడీ ఆయనే. నిజంగా ఆయన్ను చూస్తుంటే అందరికీ హడలెత్తి పోయేది. ఆ గ్రామాన్నంతా ఓ చేతిలో పెట్టకొన్నా డాయన వాళ్ల అన్నయ్య (రామయ్య)తో మాట్లాడ్తున్నా ఆయనక్కూడా యితనంటే భయము. కాని ఏమీ చేసేవాడే కాదు.

'ఒకనాడు వారిద్దరు (రామయ్య సీతయ్యలు) మాట్లాడు కొంటూండగా ఒక షావుకారు వచ్చాడు. ఆయన బీదవాడు కావటంచేత వ్యాపారం చేసుకొందామని వచ్చి రామయ్యను అడిగాడు. 'ఏమండి. ఎక్కడన్నా ఒక్కగది యిప్పిస్తే మీ బజారులో కొట్టు పెట్టు కొంటా'నని. 'ఏమంటావురా' అని సీతయ్యను హెచ్చరించాడు రామయ్య.

'ఆలోచన యెందుకు?- ఈ తోటలో గది ఖాళీవుందిగా పెట్టుకోమను'అన్నాడు సీతయ్య. అంటూనే ఆ షావుకారు వైపుకి తిరిగి ఆజ్ఞాపిస్తున్నట్లుగా 'పోవోయ్. నిలబడ్డావేం? పోయి నీపని చూసుకో?' అన్నాడు. షావుకారు వెళ్లి పోయాడు.

కాలం గడచిపోతూంది. సీతయ్యకు మళ్లీ ఏం గుబులు మళ్లిందో

తగవులుతీర్చే సంక్రాంతి

ఏమో - ఒకనాడు అన్నగారి దగ్గరకువచ్చి, 'ఏంరా ? ఆకొట్టు తీసెయ్యించ వద్రా?' అన్నాడు బుసలుకొట్టుతూ. 'కనుక్కొంటాలే వుండు' అని అన్నగారు సమాధానం యిచ్చాడు.

'తీయకపోతే కొట్టు గిట్టు లేచి పోతుంది. జాగ్రత్త' అని చెప్పి అంటూ వెళ్ళి పోయాడు సీతయ్య.

'రోజుకో తెగులు. నిన్నటిదాక ఉంచుకోమని, యీవేళ తీసెయ్యమంటూ డర్థంలేకుండా. అదేమంటే కొట్టవచ్చినట్లు చూస్తాడు. ఛీ. ఛీ...' అని విసుక్కొన్నాడు రామయ్య. అదే ధోరణిలో 'గొంతుమీద కూర్చుని తీసెయ్యమంటే ఏలా తీస్తాడు, ఆ షావుకారు మాత్రం ? ఆచ్చేముందే వుండాలి, ఆ ఆలోచన. ఆలోచన లేని పనులు చేస్తే యీలాగే తగలబడుతాయి.

'నేనున్నా నంటే అందరికి గౌరవమే... కాని వీడి మూలంగా నా పరువు కూడా పోతున్నది. ఛీ-ఛీ-' అని గొణుక్కొంటూ వుండగా, ఆయన భార్య తను కల్పించుకొని 'ఎందుకండిఅలావిసుక్కొంటారు?' అని అడిగింది.

'మోసే వాడికి తెలుస్తుంది బరువు. ఇంట్లో కూర్చుంటే ఏం తెలుస్తుంది? మొగాడు సంపాయించి తెస్తుంటే, ఆడది ఇంట్లో కూర్చుని...' అంటూ ఆయన తమ్ముడి మీద కోపంతో ఆవిడమీద విరుచుకు పడ్డాడు.

'నాకెందుకులే' అంటూ లోపలికి పోయింది ఆ యిల్లాలు. రామయ్యకేమీ అర్థం కావడం లేదు. ఈ సమస్యను పరిష్కారం చెయ్యడం ఎలాగో తెలిసిందికాదు. ఇంతలో షావుకారు వచ్చి లబోదిబో మంటూ 'రామయ్య గారూ! మీ తమ్మయ్యగారు నా సరుకంతా వీధిలోకి గిరాటు పెట్టుతున్నాడండీ' అంటూ గోల పెట్టాడు.

'రామయ్యకు కోప మొచ్చింది. ఏం జేయగలడు? తమ్ముడై పోయాడు. అదే గనక యింకా ఎవరన్నా అయితే అనుకొని...

'షావుకారు గారూ! మీ సరుకు మా వసారాలో తెచ్చుకొని పెట్టుకోండి ప్రస్తుతానికి తరువాత చూద్దాం' అని అతఁకి అభయ హస్తం యిచ్చాడు.

'అక్కడ సీతయ్య రామయ్య మీద కూడా ఎగిరి పడ్తున్నాడు- షావుకారు నాదరించి నందుకు.

'ఆ తరువాత కొద్ది రోజులకే నరక చతుర్దశివచ్చింది. ఆ ఉదయం వీధిలో పెద్ద గలాటా జరుగుతూంది. ఏమిటా అని చూద్దును గదా రామయ్యను కొట్టి పంపాడు సీతయ్య. ఇంకా ఏదో వాగుతున్నాడు రామయ్య మీద. కాని



రామయ్యా మాత్రం మారు మాట్లాడలేదు. మధ్యవర్తులు కూడా మాట్లాడడంలేదు.

'రేపు, దీపావళి రాత్రి 'తోటా' వెలిగించి వీడి కొంప కంటించకపోతే నాపేరు సీతయ్యే కాదు. వీడెంతా? వీడి బ్రతుకెంతా?' అంటూ ఆగకుండా అరుస్తూనే వున్నాడు సీతయ్యా.

'ఊరుకో సీతయ్యా, అయిపోయిందానికి... అటువంటి పిచ్చిపనులేమీ చేయకు' అన్నాడొక ముసలాయన, ఎలాగో ధైర్యం తెచ్చుకొని. 'వాడిసంగతి నీకేం తెలుసు పూరుకోవయ్యా! పెద్ద చెప్పవచ్చావు పో పో!. అని కసిరేశాడు సీతయ్యా ఆ ముసలాయనను.

'దీపావళి రాత్రి పూరంతటా దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. పూరూవాడా కళకళలాడి పోతూ కన్నుల పండువుగా వుంది. అందరూ టపాకాయలు కాల్చుకొంటున్నారు. ఉన్నట్లుండి జనం ఒకయింటి వైపు పరుగులెత్తారు. అక్కడ ఒక యిల్లు తగులబడి పోతున్నది. ఆయిల్లు రామయ్య ఇల్లే! అన్నంత పనీ చేశాడు సీతయ్యా - అంతపని చేసినందుకు సీతయ్యను అరెస్టు చేయిద్దాం అనుకొన్నారు - కాని వూళ్లో అందరికీ ఆసీతయ్యా అంటే భయమేగా? ఆ ఆలోచన అంతటితోనే ఉపసంహరించుకొన్నారు.

'అన్నదమ్ములిద్దరూ మాట్లాడుకొని కొన్ని నెల్లయింది. ఇంతలో సంక్రాంతి పండుగ వచ్చింది. అందరూ యిళ్లకు వెల్ల వేయించి అందాల భవనాలుగా తయారు చేసుకొంటున్నారు; పిల్లలు గొబ్బెమ్మలతో ఆడుకొంటున్నారు.

'ఇంతలో 'రామయ్యా' అని కేక వినిపించింది. ఆ పిలిచింది యింకెవరో కాదు - సీతయ్యే! ఇంటిల్లిపాదీ గడగడలాడిపోయారు, - యితగాడు మళ్ళీ ఏ అఘాయిత్యం చేస్తాడోనని.

'సంక్రాంతి పండగొచ్చింది. మన రెండు కొచ్చిన తగువులు కాస్నీ, రారా మా యింటికి పోదాం' అన్నాడు సీతయ్యా ఆప్యాయంగా! రామయ్యా వెళ్లాడు.

'అప్పటినుంచీ ఆ రెండు కుటుంబాలవాళ్లూ హాయిగా ఉంటున్నారు. వాళ్లిద్దరూ తర్వాత చనిపోయారనుకో ... చెప్తా..." అంటూ ముగించిది మా బామ్మ.

'అయితే బామ్మా! నేనూ పోయి, రామచంద్రరావుని పిల్చుకవస్తానుండు' అంటూ పరుగెత్తాను వాళ్ల యింటికి.

నేనూ రామచంద్రరావు పినతల్లి పెత్తల్లి బిడ్డలం. తేలికపడిన మనస్సుతో నేను వాళ్లయింటి గుమ్మంలో కాలుపెట్టి చూసేసరికి వాడు కాఫీ త్రాగ బోతున్నాడు. వాడుకూడా ఎంతో ఆప్యాయంగా నన్ను పిలుచుకెళ్లి కాఫీఇచ్చాడు. తగాదాలన్నీ పూర్తిగా మరచిపోయి కాఫీతాగి హాయిగా కూర్చొని వాడితో కబుర్లాడాను.

అప్పటి నుండి నేనూ, అదివరకు ఎవరితో పోట్లాడినా కూడా, సంక్రాంతి వచ్చేసరికి వాళ్లతో మాట్లాడేసి కులాసాగా కూడి ఆడుకోవటం అలవాటు చేసుకొన్నాను. ★



జంతుకోటిలో మానవలక్షణాలు

(గతసంచిక తరువాయి)

అమెరికాలో యిటీవల విల్లీ అనే పేరుగల పెంపుడు పిల్లి ఒకటి వుండేది. ఈ పిల్లి ప్రతిసోమవారం సాయంకాలం సరిగ్గా 7-45 గంటలకు ఒక చిత్రమైన పని చేసేది. ఈ వార్త విన్న డా॥ గస్టావ్ ఎక్‌స్టీన్ అనే ఒకానొక శాస్త్రవేత్త పని గట్టుకొని ఆ పిల్లి వుండే యింటికి వెళ్ళి అక్కడ కొద్దివారాలపాటు వుండి, దాని చర్యలనన్నిటినీ వేయి కళ్లతో కనిపెట్టిచూశాడు.

విల్లీ అనే యీ పిల్లి వారం పొడుగునా, మిగిలిన అన్ని రోజుల లోనూ, మిగిలిన అన్ని పిల్లులలాగా వుండేదట కానీ, సోమవారం సాయంకాలం వచ్చిందంటే సరి, సరిగ్గా 7-45 గంటలకు తాను మామూలుగా పడుకొని వుండే ఆ వెచ్చనిచోటు వదలిపెట్టి నింపాదిగా లేచి, కార్లు బళ్లు విచ్చలవిడిగా తిరిగే ఆ వీధిలోకి వచ్చి పేవ్‌మెంటుమీదగా నడిచి పోయేది. మధ్యలో ఎక్కడైనా నాలుగురోడ్లు కలిసేచోట కార్ల కోసం పోలీసులు ఎర్రదీపం చూపిస్తే, యిదీ ఆగిపోయేది. మళ్లీ పచ్చదీపం వెలగటంతోటే మళ్లా సాగిపోయేది. అలా పోయి పోయి హాస్పిటల్ యింక అంతదూరంలో వున్నదనగా రోడ్డు వదిలేసి సైడు కాలువలు దాటేసి, ఆ హాస్పిటల్ వెనుకభాగాన్ని చేరేది. అక్కడ ఆ ఆస్పత్రిలో పనిచేసే నర్సుల మకాం వుంది. ఆ యింటి కిటికీలోకి ఎక్కి కూర్చొని రెండు కళ్లూ అప్పగించి ఆ యింటిలోపల జరిగేదంతా చూస్తూ వుండేది. ఆ యింట్లో ఆవేళప్పుడు ఏం జరిగేదో తెలుసా? ప్రతి సోమవారం రాత్రీ అక్కడ వుండే నర్సులు 7-45 నుంచీ 8-45 దాకా పింగ్‌పాంగ్ వంటి ఆట ఆడుకొనేవారు. వాళ్లు ఆ ఆట ఎప్పుడు ఆడినా ఆ హాలులోనే ఆ కిటికీకి ఎదురుగుండానే ఆడేవాళ్లు. మరి యీ పిల్లికి ఆ ఆట అంటే ఎందుకు అంత ఆసక్తి పుట్టుకొచ్చిందో మనకు తెలియదు కానీ, సరిగ్గా వాళ్లు ఆ ఆట ఆడే ప్రతిసోమవారం అక్కడకు హాజరయ్యేది. ఆ అంగసలు ఎగురులాడుతుండగా చూడటం యీ పిల్లికి కూడా సరదా కాబోలు! లేకపోతే—యిదెందుకు వెళ్ళినట్లు చెప్పండి! దాని కెవరైనా అక్కడ పంచభక్ష పరమాన్నాలు పెట్టి ఆ రిస్తారు కనుకనా? అదేమీకాదు - కేవలం అంగనల అంగవిన్యాసావలోకనానందాన్ని చవులూర, తనివి తీర, మనసార పొందటానికే. అందుకే ననటానికి మరొక తార్కాణం కూడాను-ఆట అయిపోయిన పుత్తరక్షణం అది కిటికీలో నుంచి దూకేసి తన పెంపుడు యింటికి వచ్చి చప్పుడుచేయకుండా మామూలుచోట చేరి పడుకొని వుండి పోయేది.

ఏరోజు సోమవారమో, ఎప్పుడు సరిగ్గా సాయంకాలం 7-45 అవుతుందో యీ పిల్లి ఎలా తెలుసుకోగలిగేదో, దాన్ని అంతగా పరీక్షించిన ఆ డాక్టర్ ఎక్‌స్టీన్ గారికి ఏమీబోధపడలేదు. కాకపోతే-ఒక్క విషయం మాత్రం బయటపడింది. విల్లీ అనే యీ పిల్లికి కాలజ్ఞానం పరిమితంగానైనావున్నదని తెలిసింది. అది ఏరోజూ

ప్రపంచయుద్ధానికి ముందటిరోజుల్లోకి పుష్కలంగా ఎలికపిల్లల నమ్ముకుని పట్టి తెరిచేసరికి, ... పంపి, రోగాలు పెట్టేది. ప్రతిరోజూ ఎలుకలన్నీ ... జరుగుతూవుండేటందు ... అవిశ్రాంతంగా ఉంటుంటే ... వుండేవి. ... మించారు.

ఆ దేశాల్లో ఆలుబంకీ యీ పిల్లికి ఎంత యిష్టమూ కుదురు అర్థమయింది. ... మాత్రం పేరు దీనికి ముసుగుల్లోంచే ... ఎక్కడ అనుకోవటానికి వీలులేదు. ఎందుకంటే ఇంటిగా ... అని ... అటువంటిల్లో అంతమంది ఆడా, మొగా, పిల్లా, మేకావున్నా, వాళ్లల్లో ఏ ఒక్కడికి పిల్లి యిది ... వుండేదికాదు. అటువంటి వాళ్ళు, వాళ్లంతట వాళ్లకే బుద్ధిపుట్టి యీ పిల్లిని దగ్గరకు తీసుకొని బుజ్జగించినప్పటికీ కాని, వాళ్ల చేతి బుజ్జగింపులు ... యిది ఎంతమాత్రం ... పడేది కాదు. ... అన్ని ... పిల్లి ... యీ పిల్లి, ... అన్ని ... మాత్రం కాదని తేలింది.

ఇలాంటిదే మరొక పిల్లి వుండేది. దాని పేరు, ... గురించిన ఎన్నో ప్రదంతాలు ... ప్రచారమైనాయి. ఆపిల్లి పేరు 'జూడీ'. దాన్ని ఒక ఆసామి పెంచుకొంటూ వుండేది. ఆవిడ అంటే యీ పిల్లికి విపరీతమైన అనురాగం వుండేది. ఆవిడ గారి ... యీ పిల్లి ఎన్నో ... ప్రతిరోజూ ... యీ పిల్లి ... పాలిండి, ... ఒక్క—

★ జంతుకోటిలో మానవ లక్షణాలు ★

'వెండెల్' పిల్లి కూర్చొని వుండేది. "నేను చేసిన పని బాగుందా?" అని అడుగుతున్నట్లుగా యజమానురాలి కళ్లల్లోకి యీపిల్లి చూస్తూ వుండేది. ఇది ప్రతిరోజూ అన్ని ఎలుకలను చంపుతూవున్నా, యీ పిల్లి ఒక్క ఎలుకనైనా తిన్నట్లు ఎక్కడా ఋజువుకాలేదు. ఎలుకమాంసం మరి ఆపిల్లికి కిట్టదు కాబోలు. మరి ప్రతిరోజూ అది అంత దీక్షగా వాటిని ఎందుకు పట్టి చంపేదా అని అడిగితే, వాటి నన్నిటినీ చూపించి యజమానురాలి మన్నన పొందటానికే నని తేలిపోతున్నది.

యజమాని వద్ద మెహర్బానీ సంపాదించటానికి పిల్లులు సామాన్యంగా పాకులాడవనటం శాస్త్రకారులు నిర్ధారణ చేసిన అంశం. కాగా-యీ 'వెండెల్' అనే పిల్లి తాను తినకపోయినా రోజూ అదే పనిగా అన్ని ఎలుకలను చంపి తద్వారా యజమానురాలి మన్నన పొందాలని ప్రయత్నించిందీ అంటే, అది ఆ ఒక్క పిల్లికి సంబంధించిన ప్రత్యేక లక్షణమని మనం అనుకోవాలి. ఇలాటి మనస్తత్వం ఆపిల్లికి రావటానికి అనేక కారణాలు వుండవచ్చు. ముఖ్యంగా ఆ యింట్లోనే ఒక పెంపుడు కుక్క కూడా వుంటూ వుండడమూ, ఆ కుక్క అస్తమానమూ కేవలం యజమానురాలి ఆదరణ పొందటంకోసమే ఏవేవో పనులు చేస్తూ వుండటమూ, -యీ కారణంచేత కూడా, ఆవాతావరణ ప్రాబల్యాన్ని బట్టియీపిల్లిలోకూడా, ఆ లక్షణం పొడసూపిందనుకోవటానికివీలులేకపోలేదు. ఏది ఏమైనా, యిలా ఒకానొక పిల్లి, జాతి లక్షణానికి విరుద్ధంగా యజమానురాలి మన్నన కోసం ప్రాకులాడడం ప్రారంభించిందనే విషయం గనుక మిగిలిన పిల్లులకు తెలిసిందీ అంటే, అవి తప్పకుండా యీ పిల్లిని దగ్గిరకు పిలిచి, నాలుగు పిల్లులూ కలిసి జాతికి అగౌరవం తెచ్చేపని చేస్తున్నందుకు దీనికి యింత గడ్డిపెట్టేవే సుమా!

కుక్కనీ, గుర్రాన్నీ వాడుకున్నంత యిదిగా మానవుడు పిల్లిని వాడుకోలేదు. కుక్కా, గుర్రం వీటికి వుండేటంత మిక్కుటంగా పిల్లలకిస్వామిభక్తిపరాయణత్వం అనేది వుండదు కూడాను. మానవుడు ఎవడైనా, తన వేడుక కొద్దీ పిల్లిని దగ్గిరకు తీసుకొంటే తీసుకోవాల్సిందే కాని, 'నీ అండ చేరుతా'నని ఏపిల్లీ ఏమనిషి వద్దకూ పోదు. ఏమనిషినీ పూసుకు తిరగదు. వన్నెల విసనకర్రలుగా, సీతాకోకచిలుకలుగా చెలామణీ అవుతూ మన సంఘంలో పురుష పుంగవులపై అపాంగవీక్షణాలు విసిరేస్తూ, ఆ వీక్షణాల తీక్షణతకు ఎవడైనా అల్పజ్ఞుడు లొంగిపోయి, ఆమెకై తపించి, దగ్గరకు వస్తే 'నీవు కోరుకున్నావు కాబట్టి ఒప్పుకొంటున్నాను' అంటూ అతగాడితో సహవాసం చెయ్యటంకోసం ఒకటి రెండు మెట్లు దిగి వచ్చే మగువల పగిది, యీ పిల్లులు కూడా మానవుడు ఎవరైనా దగ్గిరకు తీసుకొంటానంటే, అవి అందుకు తాము సమ్మతించటమనేది యితగాడి పూర్వజన్మ సుకృతఫలం వల్లనే నన్నట్లు వ్యవహరిస్తాయి. ఇతగాడి మెప్పుకోసం, మెహర్బానీకోసం యివి వీసమెత్తు కష్టపడబోవు. పాపం-కుక్కలు అల్లాంటివి కావు. తాను నమ్మిన, తనను నమ్మిన మనిషికోసం ప్రాణాన్ని యిచ్చెయ్యమన్నా నిస్సంకోచంగా మనస్ఫూర్తిగా యిచ్చేస్తాయి. వాళ్లు హీనమైపోయేటంతపని అయినా ఆ యజమానికి చేసిపెట్టుతాయి.

పిల్లిదగ్గిర యిలాటి పప్పులేమీ వుడకవు. మనుష్యులకోసం యిది చేసే పనిఅంటూ ఏదీ లేదనే చెప్పాలి. కాకపోతే ఎలుకలను చంపుతుందనుకోండి. ఎలుకలను చంపటం మనుష్యులకు వుపకారమే అయినా, అల్లాటి వుపకారం చేసి పెట్టుదామన్న జాలికొద్దీ కాక, ఎలుకలతో చెలగాటం తమకు యిష్టంకనుకనే ఆ పని అయినా యీ పిల్లులు చేస్తున్నాయి కానీ లేకపోతే అదీ లేదు.

అదేమి విచిత్రమో కానీ-మనిషికి పిల్లి యిచ్చే విలువ యింత హీనంగా వున్నా, పిల్లిని నెత్తిమీద పెట్టుకు తిరిగేవాళ్లు ఎక్కువమందే వున్నారు. అది పిల్లి చేసుకొన్న పుణ్యఫలం!

[ఇంకావుంది]

(25-వ పేజీ తరువాయి)

'మనుషులతో పాటే అదీ లెండి' అన్నాడు నవీనాచారాల్లో అడుగు పెట్టిన ఒక ఘరానా పెద్దమనిషి.

అయితే యేమిటీ సూరయ్యగారు కూతురికి పెళ్లి ఈ యేడైనా చేస్తారా! అనిఒకాయన ప్రశ్న."

"ఏమో మొన్న నే నేదో రెండో సంబంధం చెబితే "పిల్ల పాదం పెడుతూనే సవితికి తద్దినాలూ శార్ధాలూ పెట్టాలా" అంటూ పెదవి విరిచారు. ఇదేం మొగపిల్లాడండీ! మనకి కావలసింది తెచ్చుకోడానికి..."

"ఆఁహా! అదేమిటండీ; తద్దినాలూ శార్ధాలూ యేడాదికొక్కసారేగాని యెప్పుడూ వస్తాయా యేమిటి? అయినా యేమిటి! ఆయ నివాళ వనసంతర్పణకి రాలేదు."

"ఆయ నేదో ఊరికెళ్లారటండీ పనిమీద"

ఆడవాళ్ళ పంక్తి అంతా కలకల్లాడుతూ చాలా బాగుంది. ఆ ఊళ్ళో ఎవరెలా ఉన్నదీ పసిపిల్ల బాలాదికీ కంఠోపాఠమే. సూరయ్యగారి భార్యా కూతురూ ఆ సంతర్పణకి రాలేదనేది వాళ్లు తెలుసుకోడానికెంతోసేపు పట్టలేదు.

"అదేమిటమ్మా! పార్వతమ్మగారూ కూతురూ కూడా రాలేదు."

"కూతురి పెళ్ళయితేనేగాని ఆమె యెక్కడికీ రాదల్చుకోలేదేమో!"

"అదేమిటమ్మా! పసుపూ కుంకాలకి పదామడల దూరమేనా వెళ్ళమన్నారు. నిక్షేపంలా భోజనాలూ పేరంటాలూ మానుకోడ మేమిటే;" అని ఒక వృద్ధస్త్రీ సుద్దులు మొదలుపెట్టింది.

"అయినా ఆపిల్లనలా ఉంచేశారేమిటీ."

"అసలా పిల్లకి పెళ్లియోగం ఉందో లేదో" వీళ్లిలా మాట్లాడుకుంటోండగానే మగవాళ్ళ భోజనాలయిపోయినాయి, 'గోవిందోహరి' అంటూ వారంతా లేచారు.

రోజుకు రోజూ, చూచేవాళ్లకూ, బంధుగులకూ యీ సడింపు లెక్కువయాయి. దానితోపాటామె తండ్రి కూడా చాలా మూర్ఖామె పెండ్లివిషయంలో ఎంతో బాధపడడంకూడా ఆమె యెరుగును.

ఓనాడు తల్లి నడిగింది అమాయికంగా 'అమ్మా! పెళ్లి లేకపోతేయేం!'

తల్లి [illegible]ం కోపంతో యెఱ్ఱబారింది. 'ఇదిగో ఇలాగే నలుగురి నోళ్ళలోనూ పడిపోవాలి.'

"మరి నాతో చదువుకొనేవాళ్లుకొందరు కాలేజీల్లో చదువుతున్నారే."

"వాళ్ళు సమర్థులు. పట్టణాల్లో ఉంటారు. మనం అసమర్థులం; పల్లెటూరి వాళ్ళం..."

విమల కొక దెబ్బ కొట్టినట్లయింది. పల్లెటూరివాళ్ళకు చదువురాదు; పెళ్లి కాదు; దేవుడిపూజకు పనికి రారు. మనుష్యులకే కాదు దేవుడికి కూడాను పక్షపాతం...ఆమె కళ్ళవెంట అనుకోకుండా నీళ్ళు కారాయి.

పక్కింటివాళ్ళ పిల్లని పదివేలిస్తామంటూంటే వదులుకుని, జనార్దన రావంటివాడు విమలను పెళ్లిచేసుకుంటానని పట్టుబట్టాడంటే అందరికీ చాలా ఆశ్చర్యంగానే ఉంది. కారణమేమిటంటే జనార్దనరావు యూనివర్శిటీ డిగ్రీపొంది నెల కైదువందలు సంపాదిస్తూ పైకి వస్తూన్న వాడు. వాళ్ళది చాలా కలిగిన సంసారం. అతనికున్న అన్న ఒక్కడూ వకీలుగా పేరులో ఉన్నవాడు. అలాటివాడీ పల్లెపడుచును పెళ్ళాడగోరడం ఆశ్చర్యమే.

జనార్దనరావుకు అన్న చెప్పాడు 'పల్లెటూరిపిల్ల' అని. ఇంట్లో ఉన్న ముసలమ్మ అంది 'ఆపిల్ల యేమంత చక్కనిది కాదు.. నిక్షేపంలా బంతిపూవుల్లాంటి పిల్లలను కావలిసిన కట్నంతో కోరిన ముచ్చట్లతో చేస్తామంటూంటే...'

మధ్యలోనే అందుకున్నాడు జనార్దనరావు. 'అందం అనేది చూచేవాళ్ళ కళ్లల్లో ఉంటుంది. ఆ పిల్ల నాకళ్లకి చాలా బాగుంది. ఆమె కళోపాసన చాలా గొప్పది; మీకు తెలియదు.'

అతనికి కట్నాలిస్తామనే దగ్గర బంధుకు కూడా యిది కష్టంగానే తోచింది. చివరకొకామె అడిగిందా ముసలమ్మను 'మాపిల్లకేం లోటు; పదివేలిస్తామంటే; కాదంటే యింకో పదివేలు పెట్టగలం...'

ఆ ముసలమ్మకూడా ఏమనుకుందోగాని 'పెళ్లికూతుళ్లకు పెట్టని సొమ్ములు కొన్ని ఉంటేగాని పెట్టేసొమ్ములు రాణించవమ్మా; ఆ పిల్లేమో బాగా పాడుతుందిట. బాగాబొమ్మలు వేస్తుందిట...అందుకే మావాడికి నచ్చింది...'


అనుకున్న ముహూర్తానికి విమల పెళ్ళి యథావిధిగా జరిగిపోయింది. రెండు రోజులాలస్యమైనా విమల పూజ చాలా మంచిదన్నారు చూచినవాళ్లు. సూరయ్యగారి ధర్మమే ఆయన్ని రక్షించింది అనుకున్నారూళ్ళో అందరూ...'ఎలా వస్తే అలాఅనుకోడం లోకంపోకడ' అనుకుని నవ్వుకుందివిమల...

ఏడాదిలో తిరిగివచ్చింది మళ్ళీ తెప్ప తిరునాళ్ల ఉత్సవం...మంగళసూత్రం సౌభాగ్యంవల్ల దేవుని వెనకాలే దీపాలు వదలిపెట్టే అర్హత సంపాదించుకుందివిమల. ఆనాడా సౌభాగ్యాన్ని చూచి సంతోషించింది. చేయడాని కారాటపడింది. చేయలేకపోయానుకదా అని కన్నీరు కార్చింది.

ఇప్పుడు చేసి ఆనందంతో పరవశురాలైంది. 'కోరిక తీరిందా' అని జనార్దనరావామెను చిరునవ్వుతో పలకరించాడు. ★

భార్య: "ఏమండీ! ఏమగాడికైనా పెళ్ళి అంటూ అయన తరువాతనే తెలివి తేటలు వస్తాయంటాను. మీరు ఏమంటారూ"

భర్త: "అవును ఆమాట నిజమే కానీ, మగవాడి జీవితంలో జరగవలసిన పొరపాటు ఏదో అప్పటికే జరిగిపోతుంది. అప్పుడు తెలివి తేటలు వచ్చీ ఏం ప్రయోజనంలే!"



అంజలి వారి 'పరదేశి' లో అంజలిదేవి.

అపూర్వమైన వర్ణచిత్రం:

ఝాన్సీ-కీ-రాణీ

నిర్మాత, దర్శకుడు: సొహ్రాబ్ మోడీ (మినర్వా మూవీటోన్). ఛాయా చిత్రగ్రహణ: హాలర్. దుస్తులు, దృశ్యాలు: కనుదేశాయ్. తారాగణం: సొహ్రాబ్ మోడీ, మెహతాబ్, ముబారక్, ఉల్హాస్ మొదలైనవారు.


సొహ్రాబ్ మోడీ (మినర్వా మూవీటోన్) నిర్మించిన ప్రథమ భారతీయ త్రివర్ణ (టెక్నికలర్) చిత్రం ఝాన్సీ-కీ-రాణీ (హిందీ) ఈనెల 24 వ తేదీన భారత దేశంలో అనేక కేంద్రాలలో విడుదల కావటంతో, భారతీయ చలనచిత్ర పరిశ్రమలో మరొక ముఖ్యఘట్టం ప్రారంభమయిందని చెప్పవచ్చును. ఈ చిత్రం గురువారంనాడు (జనవరి 22) ఉదయం గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్ గారి అధ్యక్షత క్రింద పత్రికలవారికీ మద్రాసులోని సినిమా పరిశ్రమ అధిపతులకూ తదితరులకూ అశోక్ టాకీస్‌లో చూపబడింది. భారతదేశపు చారిత్రక ఘట్టాలను, భారతదేశంలోని అపురూప దృశ్యాలను ప్రకృతిసంపదను కళ్ళకు కట్టినట్లు చిత్రించవలెనంటే టెక్నికలర్ చిత్రమే అమోఘమైన సాధనం అని నిరూపించగలిగింది ఈచిత్రం. ఇంతే కాదు. టెక్నికలర్ ప్రాసెస్‌కి సార్థకత భారతీయదృశ్యాలలోనే ఉంటుందని కూడా చెప్పుకోవచ్చు. అమెరికా, ఇంగ్లండ్, రష్యాలనుంచి వస్తున్న వర్ణచిత్రాలలో లోపించే సజీవమైన దృశ్యశోభ ఈ చిత్రంలో మాత్రమే కానవస్తున్నది. మనుష్యుల శరీరచ్ఛాయలు యథాతథంగా చూడగలిగినదీ ఒక్క చిత్రంలోనే ననిపిస్తుంది. శతాబ్దకాలంనాటి దుస్తుల తీరు, అందము, మనోహరమైన వర్ణ వైవిధ్యమూ, ఆనాటి కోటలు నగరాలు, హర్మ్యాల దృశ్యాలు ఉత్సవాలు తిరిగి ఈనాడు వెలిసివచ్చినట్లుంటుంది. భారతదేశంలోని తరగని అపురూప దృశ్యాల కోసమే టెక్నికలర్ కనిపెట్టబడిందా అనిపిస్తుంది.

'ది రివర్', 'ఆన్' చిత్రాలతో భారతదేశంలో ప్రారంభమైన వర్ణచిత్రపరిశ్రమకు నిజానికి మోడీ చిత్రంతోనే ఒకస్వరూపం ఏర్పడిందని చెప్పాలి. శాంతారామ్, రాజ్‌కపూర్ మొదలైనవారు నలుగు రైదుగురు బొంబాయి చిత్రనిర్మాతలు వర్ణచిత్రాల నిర్మాణాలకు పూనుకుంటున్నారు. వీరందరికీ ఝాన్సీ-కీ-రాణీ మార్గదర్శకం కాగలదనటంలో సందేహం లేదు. వీరు కూడా వర్ణచిత్రాలవల్ల ప్రత్యేక ప్రయోజనాలు ఒనగూడగలవనీ, వర్ణచిత్రాలకు మన పరిశ్రమలో ప్రత్యేకస్థానమున్నదనీ తెలుసుకోడానికీ చిత్రం ఆధారమవుతున్నది. తనపైన ప్రత్యేక బాధ్యత ఒకటున్నదనీ, తన చిత్రాన్నిబట్టి వర్ణచిత్రాణం విశిష



"చండీరాణి" షూటింగ్ అవగానే కొంచెం చల్లని గాలి సేవించడానికి చెట్టుక్రింద జేరిన దర్శక నాయిక శ్రీమతి భానుమతి, చెంపను చెయ్యిజేర్చి, ఆలోచనలో పడింది. ప్రక్కనున్నది కెమెరామాన్ సెల్వరాజ్.






"పరదేశి"

సమీక్ష



[illegible]

[illegible]


జనవరి 29
విడుదల
నాచెల్లెలు
దర్శకుడు... చిత్రపు నారాయణమూర్తి బి.ఎ.

ప్రశ్నలు—సమాధానాలు

శ్రీ యస్. ఆర్. సూర్యనారాయణ,
—ఖర్గపూరు.

హెచ్చుగా చదివినవారైయుండి మంచి ఉద్యోగము చేస్తూ ఉన్నవారు పెండ్లి చేసికొనవచ్చునా? అట్లు పెండ్లయిన తరుపరి వారిని ప్రభుత్వము ఉద్యోగమునుండి తొలగించినయెడల, పైమీదిరిగా వారు జీవితశేషమును గడపుట ఎట్లు?

—బాగా చదివి మంచి ఉద్యోగమును చేయుచున్నవారు పెండ్లి చేసికొనడం దివ్యంగా ఉంటుంది. ఉద్యోగం చేస్తేనేగాని ఉద్వాహం చేసికోకూడదు అనే దీక్ష మంచిదే. కాని కొందరి విషయంలో ఉద్వాహం అయితేనేగాని ఉద్యోగం చెయ్యవలెననే దీక్ష, పట్టుదల, కలుగదు. ఉద్యోగం అంటే కేవలం నవుకరీ అని అర్థం చెప్పకూడదు. ఉద్యోగం అంటే జీవనోపాధికి ఆధారభూతమైన వృత్తి. ప్రభుత్వోద్యోగం లేకపోయినా, అంతకంటె ఉత్తమమైనది స్వతంత్రవృత్తి వ్యాపారం. కాయకష్టం చేసేవాళ్లు, చేతిపనులు చేసేవాళ్ళు, వ్యాపారం చేసేవాళ్లు, మీరు సూచించిన చిక్కుసమస్యలలో చిక్కుకొనడం లేదు. ఉద్యోగానికి ఉద్వాహానికి మీరు కల్పించిన అన్యోన్యాశ్రయసమస్య స్వతంత్రజీవులకు కన్పించలేదు.

*　*　*

శ్రీ పి. నరసింహమూర్తి—కాకినాడ.

'నా యిల్లు' సినీమాలో రోడ్డు తుడిచేవాడివేషంలోనున్న శివరాంను సంగీతసభలోకి ఎలా రానిచ్చారండీ? అందులో స్టేజిదాకా కూడా రానిచ్చారు పోలీసు ఉండి లాభ మేమిటండీ?

—సినిమాల్లో పోలీసులు అలాంటివారేనేమో మరి!

*　*　*

శ్రీ కే. యస్. మహబూబ్—సికింద్రాబాదు.

ఛందస్సు ఉంటేనే పద్యం అవుతుంది అని భావించడం వట్టి ఛాందసం అని జవాబిచ్చారు. అసలు పద్యమునకు ఉండవలసిన లక్షణ మేమి?

—రసభరితంగా ఒక విషయమును చెప్పగలవాడు కవి. అటువంటి కవి హృదయాన్ని ప్రతిఫలింపచేసేటటువంటి పదసముదాయమే పద్యం. ఇటువంటి పద్యములకు ఛందస్సు లేకపోయినా, ఆ రచన కవిత్వమే. ప్రభవ విభవ శుక్ల ప్రమోదూత అనే అరవై సంవత్సరాల పేర్లను సంబోధనమైన శ్లోకాలుగా గాని పద్యాలుగా గాని వ్రాసినంతమాత్రంచేత ఆ జాబితాలో కవిత్వం ఉన్నదనడానికి వీలు లేదు. అందులో ఉండేది రసంలేని రచన.

ఛందోరహితంగా వ్రాయబడిన పుస్తకమొకదానిని ఉదాహరిస్తారా?

—మన పురాణములలోను ప్రబంధములలోను కొన్ని ఘట్టములలో కొన్ని వచనరూపంలోనే అద్భుతంగా రసభరితంగా వర్ణింపబడినాయి గజేంద్రమోక్షములోని అరణ్యవర్ణన చదివి చూడండి. శ్రీరామ పండితునిచే రచించబడిన ఆంధ్రదేవిభాగవత పీఠికలోని అల్లూరు గ్రామవర్ణన రసభరితమైన హృద్యమైన రచన యని కీ॥ శే॥ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి గారు నిర్వచించియున్నారు. ఇంగ్లీషులో బర్న్సు మహాకవి వ్యాకరణంతోనూ, ఛందస్సుతోనూ నిమిత్తం లేకుండా కవిత్వం చెప్పియున్నాడు.

*　*　*

శ్రీ పి. వెంకటాచార్యులు—చిట్టుగూడూరు.

భానుమతి "ప్రేమ", అంజలీ "పరదేశి" గాథలలో కొంత సామ్యం వున్నట్టుగా తోస్తోంది; వీరిలో ఎవరు యెవరిమీద ఆధారపడియుండవచ్చో మీకు తెలుసునా?

—భానుమతి, అంజలీదేవి ఎప్పటికీ ఒకరిమీద ఒకరు ఆధారపడరనుకొంటాము. అంతగా మించివస్తే, యిద్దరూ కలిసి మరి ఏ యితర హిందీ యింగ్లీషు చిత్రాలమీదనో ఆధారపడతారు. ఇది వారిద్దరిలో మాత్రమే కనుపించే ప్రత్యేకలక్షణం కాదని కూడా జ్ఞాపకం వుంచుకోండి.

శ్రీ పి. వి. బాలాజీరావు—కర్నూలు.

లంచగొండితనాన్ని నిర్మూలించటానికి ప్రభుత్వమువారు ఏమి చేయాలి?

—సామ దాన భేద దండోపాయములు ప్రయోగించాలి. (1) సౌమ్యంగా బోధించి ప్రబోధించాలి. (2) సరసమైన హెచ్చు జీతాలిచ్చి చూడాలి. లంచాలు పుచ్చుకొనకుండా ప్రవర్తించిన ఉద్యోగులను సత్కరించి ఉన్నత పదవులను వారికి దానం చెయ్యాలి. (3)లంచం పుచ్చుకొనేవారికీ, లంచం పుచ్చుకొననివారికీ ఉండే భేదం కనిపెట్టవలెను. లంచం పుచ్చుకొనని నికరమైన ఉద్యోగులను తనిఖీదారులుగా నియమించి వారి ద్వారా లంచం తినేవారిని కనిపెట్టి పట్టుకోవాలి. (4) లంచం తిన్నట్లుగా ఋజువైనవారిని దండించాలి.

*　*　*

పి. ఎస్. సుందరం—వాల్తేరు.

"*The way of all flesh*" అన్న ఆంగ్ల నవల, చిత్రములను ఆధారంగా తీసికొని 'నా యిల్లు'ను చిత్రించినట్టు కనబడుతోంది. ఈ అనుమానమే నిజమైతే, 'నా యిల్లు' నిర్మాతలు తమ కథకు మూలాన్ని ప్రకటింపలేదు,—ఎందుచేత?

—మీరు ఆ పుస్తకం చదివారా? లేక యీ వదంతి విన్నారా?

*　*　*

శ్రీ పి. యన్. జి. రావు—సికింద్రాబాదు.

పుత్రసంతానము కొరకై వ్రతాలు, పూజలు చేస్తారు. కుమారుడు జన్మిస్తే ఆనందిస్తారు. కుమార్తె జన్మిస్తే దుఃఖిస్తారు. కారణ మేమిటి?

—కుమార్తె కలిగినయెడల, కొంతకాలం తలిదండ్రుల యింటిలో పెరిగి, వివాహం కాగానే తలిదండ్రులను విడిచిపెట్టి విధిగా భర్త యింటికి వెళ్లిపోతుంది. తల్లిదండ్రులకు యింటిలో కుడిభుజంగా కంటి యెదుట ఉండేది ఆడబిడ్డ కాదు. కుమారుడు తల్లిదండ్రుల యింటిలోనే ఉండి వారి వంశం యింకా వృద్ధి అయ్యేటట్లు చేస్తాడు. కుమార్తె పుట్టినప్పుడు మాత్రమే తల్లిదండ్రులు దుఃఖించరు కుమార్తెకు వివాహమై భర్త యింటికి (తల్లిదండ్రులను విడిచిపెట్టి) వెళ్లినప్పుడు కూడా తల్లిదండ్రులు దుఃఖిస్తారు.

*　*　*

డి. హేమచంద్రప్రసాద్—మచిలీపట్నం.

మీరు వారం వారం ప్రచురిస్తున్న "జంతుకోటిలో మానవలక్షణాలు" వ్రాస్తున్న దెవరండి?

—నిలయ విద్వాంసుడు.

★

[illegible] వారి "నా యిల్లు" తెలుగు సాంఘిక చిత్రం యిటీవల [illegible] [illegible] చూపించారు.

[illegible] [illegible]

చేసి, ఏవి కొరతలమూలంగా అజ్ఞాతంగా వుండిపోవలసివచ్చిందో, అటువంటి కొరతల వల్లనే [illegible] నిరాధారాలనీ, [illegible] [illegible] సంసారంలో ప్రవేశిస్తాయి. ఈ చిత్రానికి మూలంగా యిదే కథావృత్తాంతం.


తన చిన్ననాడు సంగీతరత్నాలు [illegible] కలలుగన్న యీ వ్యక్తి, తాను తన సంసారానికి దూరమై వుంటున్నప్పటికీ, తన పిల్లల [illegible] తన కంఠ్ఠ ఎదుట సంగీత కచ్చేరీలు [illegible] ప్రజాభిమానం [illegible] [illegible] [illegible] చేసేస్తుంది. ఈ చిత్రంలో నాగయ్యగారి నటన [illegible] గా మిగిలిపోగలదు.

[illegible] తెలుగు సాంఘిక చిత్రాలలో వినవచ్చే పాటలన్నిటికీ యీ చిత్రంలోని పాటలకూ చాలా వ్యత్యాసం వున్నది. [illegible] మన [illegible] యీ చిత్రంలో [illegible] సంగీతం వినిపిస్తుంది.

కథానాయకుని [illegible] చిత్రీకరించి, ఆంధ్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"[illegible]..." అంటూ భాగవత పద్యభాగాన్ని [illegible] —
[illegible] నాగయ్య గారి [illegible].





[illegible]

[illegible]

[illegible] "సుపర్ ఇండియా" [illegible] కలర్ చిత్రానికి [illegible]

* * *

1950 లో [illegible] చిత్రాలు తయారైనాయి.

1952 లో 78 చిత్రాలు [illegible]

(51-వ పేజీ తరువాయి)

[illegible] ఇంకా తీర్చవలసే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ చిత్రాన్ని చూస్తుంటే తెలుగు [illegible] విజయనగర సామ్రాజ్య [illegible]

గోడమీద బొమ్మ

(11-వ పేజీ తరువాయి)

రామం మెల్లగా జుత్తు సర్దుకుంటూ, "అంతా పిచ్చి పోనిద్దూ!" అని నవ్వాడు.

"నిన్నంటే యేం లాభంలే! మన నీతి, జాతి అంతా సర్వనాశనం అయింది - గాజుల గలగల లేనిదీ ఆడదే! మీసం లేని మొగాడు మొగాడే!"

"నాకు చాల పనుంది బావా! అందులో ఆఖరివారం."

"వెధవజన్మ ఎందుకోయ్! మూడేళ్లైలు ఏవడు బ్రతికాడు? ఉన్నఫేక్టు చెప్పాలి కదూ! నీ పెళ్లాన్ని గాజుబొమ్మ చేశావ్! నువ్వు మీసం మొండిచేశావ్ - మరి మనం మనుష్యులమని గుండెమీద చెయ్యివేసి యెలా చెప్తాం?"

"ఏం! ప్రొద్దున్నే నాకోసంగాని వచ్చావేంటి?"

"ఆఁ - నువ్వు వచ్చేటప్పటికి చీకటి పడ్తుందేమో! అలా క్రొత్తయింటికి వెళ్ళేటప్పుడు ఒకసారి మీ పాతయింటికి వెళ్లు! లేక పూర్తిగా తెగతెంపులు చేసుకున్నావా?"

"బావా!" అన్నాడు విసుగ్గా రామం. "అన్నీ తెలిసి యిలా అంటావేం?"

"రాత్రి చాల గొడవ జరిగిందిలే - అది చెప్పడానికి యిప్పుడు రాలేదు. నీ కెందుకా గొడవలు? యిప్పటినుంచీ ఇందులో పడ్డావంటే ఇక్కే ముసలాడి వైపోతావు. వస్తాను" అంటూనే వెంకట్రావు ముందుకు సాగిపోతున్నాడు.

రామం గబగబ అనుసరించి, "ఏం జరిగిందేమిటి బావా?"

"అబ్బే! ఏమీ లేదు. మీ భద్రం బావ ఏవో పందికొక్కు చేష్టలు చేశాడు. వస్తావుగా!" అంటూనే నిర్లక్ష్యంగా ముందుకు బూట్లు చప్పుడు హెచ్చిస్తూ సాగిపోయాడు.

రామం వెనుతిరిగి చీమునడకలు సాగించాడు. 'భద్రం బావ పందికొక్కు చేష్టలు చేశాడు'. యీ మాటలు ఆఫీసులో కూర్చున్నాక మరి కొంత కలవరపరచాయి. రామం, రంగయ్యగారి యిల్లు చేరేసరికి దీపాలు వెలిగించారు. తలుపు తీసిన పార్వతితో మెల్లగా, "బావ ఇంట్లోవున్నాడా?" అన్నాడు. ఆమె సమాధానంగా తల వూపుతూనే త్రోవలోనుంచి తప్పుకుంది. నరసమ్మ వరండాలో తలదించుకుని కూర్చుని వుండటం గమనించాడు. ఆమె దగ్గరగా వెళ్లి కొంతసేపు కూర్చున్నాడు. అంతసేపూ ఆమె తల యెత్తనేలేదు. అత్తా కోడండ్రు విషాద భారంతో క్రుంగి అతి వ్యాకుల చిత్తులైనట్లు వారి భీకర మౌనం వల్ల, పెడముఖాలవల్లను గుర్తించుకుని, మెల్లగా మేడ మెట్లు యెక్కాడు.

రంగయ్యగారు కుర్చీ మీద కూర్చొని యున్నారు. ముఖం బాగా వాడిపోయివుంది. ఆ పరిస్థితి చూచాక యెదురుగా నిల్చోవడానికి కూడ అభిమానపడ్డాడు. ఇంతవరకు ఆయన మంచి నీరైనా నోటిలో పోసుకోలేదని తెలియనే తెలుస్తోంది. కాని రామం అడగటానికి పెదిమలు కదలటంలేదు.

చాలసేపటికి నెమ్మదిగా, "ఎంతసేపని నిల్చుంటావ్!' కూర్చో నాయనా!" అన్నారు. ఖిన్నవదనుడైన రామం కూర్చోకుండానే ఏమో అనబోతూంటే, పార్వతి వచ్చి గోడచాటున నిల్చుని సన్నని కంఠస్వరంతో అంది - "నిన్న రాత్రినుంచి మామయ్య నోటిలో మంచినీరైనా పోసుకోలేదు."

"బావ యేదో అనేశాడు. పెద్దవారు మీకు తెలియంది యేమీ లేదు! మీరు భోజనం మానివేస్తే యింట్లో యెలావుంటుందో ఆలోచించండి!" అన్నాడు రామం. తన పాతికేళ్ళవయసులో మామయ్యతో పెద్దతరహా సంభాషణయెప్పుడూ జరపలేదు.

రంగయ్యగారికి వచ్చేదుఃఖాన్ని ఆపుకునే ప్రయత్నం విఫలమైపోయింది. అలా కూర్చునే తువ్వాలుతో కళ్ళు తడి వొత్తుకుంటూ, "ఇచ్చాడు నాయనా! యిచ్చాడు! ఇక చచ్చేవరకూ ఆకలివేయకుండా వుండటానికి సరిపోయేట్టు యిచ్చాడు!" ఆయన అరవై యేళ్ళలో యెప్పుడూ యిలా కంట తడిపెట్టలేదు. గోడచాటున వెక్కుతున్న పార్వతిని వోదార్చటంకాని, యెదురుగా మామగారి పరిస్థితి చూడగలగటంగాని చెయ్యలేని రామం నీరు చిమ్మునకళ్లు మూసివేశాడు. ఊపిరి బిగపట్టి బాధగా, "ఏడుస్తున్నారా?" అని గొణుక్కున్నాడు.

రంగయ్యగారు వేగంగా సర్దుకుని కుర్చీమీదినుంచి లేచి మేనల్లుని భుజం మీద చేయివేశారు. "నడుబాబూ! వాడు పుట్టకపోయినా నా యింట్లో వుండేవాడివి!" రామం శరీరమంతా వణుకు పట్టుకుంది. అంతా తెలిసిన మామగారు ఈమాటలు అనరానివని పించింది. పార్వతి ముఖం చూసైనా యీ మాటలు ఆయన మనసులోనే మూలగనిచ్చివుంటే బాగుండే దనుకున్నాడు.

ముసలాయన గుమ్మందగ్గర నిల్చుని, "మీరిద్దరూ చచ్చేవాడిని బ్రతికిస్తున్నారు! నడమ్మా! నీరు దించెయ్." అన్నారు.

రామం, మామయ్య స్నానం, పూజ, భోజనం అయ్యేవరకూ కూర్చున్నాడు. తరువాత నరసమ్మను భోజనం చెయ్యమని బ్రతిమాలాడు. ఆమె ససేమిరా కదల్లేదు. అయితే 'నువ్వు భోజనం చేసేవరకు నేను కదిలేది లేదు' అని కూర్చున్నాడు. నరసమ్మ ఏమనుకుందో లేచి భర్త విడచిపెట్టిన అన్నం

ఒకాయన ఒక హోటల్లోకి వెళ్ళి తినటానికి గారె తెచ్చిపెట్టమని సర్వర్ తో చెప్పాడు. అతడు గారె తెచ్చాడు కానీ-అది ఎప్పుడు చేసిందో ఏమో, గట్టిగా రాయిలా వుండి తుంచబోతే తునగ లేదు. ఆయన ఆసర్వర్ ని కేకవేసి "యీ గారె పట్టుకుపోయి మరొకటి పట్టుకురా?" అన్నాడు.

సర్వర్ ఆగారె కేసి పరీక్షగా చూసి "మీరు దీన్ని వంచేశారు. మేమిక దీన్ని తీసుకోమని" చెప్పి అక్కడ వుండకుండా వెళ్లి పోయాడు.

ఎదుట కూర్చుంది. నాలుగు మెతుకులు నమిలి లేచి చెయ్యి కడుగుకుంది. ఇంత వరకూ చెల్లెల్ని అసలువిషయమేమని అడుగుదామని ఆలోచన చేస్తున్నాడు. తనకు సంబంధించిన విషయాలను యెదుటి వాళ్ళతో చెప్పుకోవటం ఆమెకు చాత కాదు. అందులో ఆమెకు కష్టం కలిగించిన సంగతులు మనసులో అణచడానికి ప్రయత్నిస్తుంటుంది. అన్నయ్య ఆ యింటినుండి కదలటం ఆమెకు ససేమిరా యిష్టం లేకపోయినా, అన్నయ్యతో 'నువ్వు యిల్లు విడచిపెట్టడానికి వీల్లేద'ని చెప్పలేకపోయింది.

రామం పార్వతి ముఖం చూశాక తను అడిగి ప్రయోజనం లేదని నిర్ధారించుకున్నాడు. అక్కడినుండి కదిలేసరికి యెనిమిదిదగ్గర పడింది. పొరుగింటికి వెళ్ళాడు. వెంకట్రావు యింట్లో లేడు. రవణమ్మ వచ్చి లోపలికి తీసికొని వెళ్లి కుర్చీమీద కూర్చోబెట్టింది. ఐదేళ్ళ కుర్రాడు అప్పుడే నిద్రపోవటానికి తయారవుతున్నాడు. రామాన్ని చూసి మావయ్యా అంటూ దగ్గరకు చేరాడు. రవణమ్మ యెదురుగా కూర్చుని, మాటలు కలిపింది.

"అవును తమ్ముడూ! ఇదేం బాగుందా? ఆఖరికి అత్తారివాడివైపోయావ్?"

రామం జవాబు చెప్పలేదు. కాని నసిగాడు.

"ఏంటో మామయ్యగారి చెడు దినాలు గానీ—కష్టాలన్నీ ఒక్కసారే రావాలా? హాయిగా రామాకృష్ణా అని గడిపే రోజులివి!"

రామం ఒడిలో కుర్రాడ్ని కూర్చోబెట్టుకున్నాడు. రవణమ్మ అంది. "ఇంతకు ముందు ఒక యింట్లో లేరా! అసలు నీ పెళ్లినాటినుండి వచ్చాయి యీ కలతలన్నీ! భద్రం, ఛా—మనిషిలా మెసలలేదు రాత్రి తమ్ముడూ?"

"ఏం జరిగింది అక్కయ్యా!" అన్నాడు చప్పున.

"మీ బావగారి సంగతి తెలీదూ? చివర వరకు చూడనిచ్చారనా, విననిచ్చారనా? డాబా దిగేవరకూ నన్నక్కడ కొట్టినంత పనిచేసి మరీ పంపిస్తే!"

రామం నిరీక్షించి చూశాడు. రవణమ్మ ముఖకళ మారింది. కలవరపడుతూ, "పాపం! రాత్రంతా పార్వతి యిలాంటి మొండిని కట్టుకున్నందుకు యెంత యేడ్చిందో? ఇల్లు ఘనంగావున్నా, హీనంగావున్నా యెవర్నని పోతారు? ఇల్లాలుశోభే యిల్లు శోభ కదూ తమ్ముడూ!"

ఈ వ్యాఖ్యానాలు సహనంతో వినే ఓపికలేని రామం, "అయితే, భద్రం యేం చేశాడని?" అడిగాడు.

"చేశాడు. మూర్ఖుడికి యెవరేం చెప్తారు? ఒకరోజు, రెండురోజుల అన్నయ్యవా మొగుడు చెప్పగానే నీతో మాటలు మానేయటానికి? ఆరేళ్ళనుండి, అ, ఆలు రానిదానికి యింత చదువుచెప్పి యింతదానిని చేశావా? నిజం చెప్పాలి! నా స్వంత అన్నయ్యలు కూడ నన్ను నువ్వుపార్వతిని చూసినట్లుగా చూడరు. అలాం టప్పుడు రాత్రిమీద గతిలేనివాడిలా నిన్ను యింటినుంచి పొమ్మంటే యేడవదా తమ్ముడూ?" రవణమ్మ కంటిరెప్పలు చెమ్మగిల్లాయి. "ఏంటో, ఆ బాధ చూడలేక పోయాను. ఏడ్చింది - అనవలసిన మాటలు అంది."

రామం ఒడిలో కుర్రాడు జోగుతూ వుంటే భుజంమీద వేసుకుని, నిల్చున్నాడు. బాలాఖానీ రవణమ్మ కుర్రాడ్ని అందుకుని పరుపుమీద వేసి వచ్చి మళ్ళీ కూర్చుంటూనే, "పార్వతి యెప్పుడిలా యేడ్చిందో యీ రాత్రి యీ యింట్లో గొడవ జరుగుతుందని అనుమానపడ్డాను. డాబామీద చాప వేసి కుర్రాడ్ని పడుకోబెట్టుండేసరికి, భద్రం అరుపు వినబడింది. భద్రం గదిలోనే గొడవ చేస్తున్నాడు. 'ఏం మొగాడికి మొగుడులా వున్నావే?' అని అరిస్తే, పార్వతి పాపం యేమంటుంది? మళ్ళీ గట్టిగా అరిచాడు - 'ఓ భూతమా! నిన్నే! వాడితో ఎందుకు మాట్లాడావ్?' అని. పార్వతి మాటలువిని మీ బావగారిని వెళ్ళమన్నాను. నోరు మూసుకోమని కస్సుమన్నారు. 'మా అన్నయ్యతో మాటాడినందుకేనా యిలా జుత్తుపట్టుకోవలసి వచ్చింది?' అని అడిగింది. తను చెప్పినట్లువుంటే వుండమన్నాడు - లేదా అంటే తన్ని తగిలేస్తానన్నాడు. పార్వతి మాత్రం వూరుకోలేదు. మాటకు మాట జవాబిచ్చింది. నూతిలో గెంతమంటే గెంతుతాను కానీ మా అన్నయ్యతో మాటలు మాననంటే మాననంది. ఒకటేమిటి తమ్ముడూ! ఆమాటలన్నీ జ్ఞాపకం లేవు. 'అన్నం తింటున్న మా అన్నయ్యను లేపి పంపేశార'ని నిష్ఠూర్యం వేసింది. చాల సేపుగింజుకుంది. ఆపాపిష్టివాడు చెయ్యి చేసుకున్నాడు! రామరామ! వినలేక పోయాను!"

రవణమ్మ చెప్పలేకపోయింది. రామం పెదవులు బిగించి, తలవంచేసాడు. కొంత సేపటివరకూ ఎవరినోటి వెంట మాటరా లేదు. రవణమ్మ కళ్లుతుడుచుకుంటూ మళ్లీ ప్రారంభించింది. "దానికేవరున్నారు మరి? పాపం పుట్టిన దగ్గరనుండీ దానికన్నీ కష్టాలే! అత్తయ్యగారు కన్నారే కాని ఆ కొడుకు దగ్గరకే వెళ్ళలేరు! మరి మామయ్యగారి సంగతా అందరికీ తెలిసిందే! మాటపడే మనిషా ఆయన? అత్తయ్యమాత్రం గిజగిజ గింజుకుంటోంది. భద్రం చెయ్యిచేసుకున్నా అది అన్నయ్యతో నేను మాట్లాడడం మాననంటే మాననంటుంది. ఈడ్చి యీడ్చి పార్వతిని గది బయటకు లాగాడు. మామయ్య అప్పటికి గాని కలుగజేసుకోలేదు. రా అమ్మా రా అని తన గదిలోకి తీసికొని పోతూంటే, భద్రం పెద్దగుడ్లు చేసి, 'నా పెళ్లాం విషయంలో మీరంతా యెవరు? ఫోండి' అని కసిరాడు. శివమెత్తిందో లేక పిచ్చెత్తిందోగానీ—పార్వతిని చెయ్యి పట్టుకుని మళ్ళీలాగాడు.

రవణమ్మ అసంపూర్తిగా ఆపివేసింది. రామం తరవాత యేం జరిగిందని ప్రశ్నించకండానే "మీ బావగారి సంగతి చెప్పానుగా! మనిషిని ఒక పిసరనమ్మరు. నేను యిక చూడకూడదట, వినకూడదట! డాబా దిగేవరకూ వెంట తిరిగారు. తరువాత యేమైందోగాని గొల్లుమని యేడుపుమాత్రం వినిపించింది."

రవణమ్మ కథ చెప్పినట్లు సులభంగా చెప్పింది కానీ జరిగిన దృశ్యం తన కళ్ళకు కట్టినందువల్ల రామం కదలనూ లేదు, మరేమీ అడగనూ లేదు. రవణమ్మ సానుభూతి వాక్యాలు చెప్పకపోతూంది. "ఆయింటికి వెళ్ళడానికే భయం వేస్తోంది తమ్ముడూ! భద్రం కు కోపం యింతలా యెప్పుడూ లేదు. ఒకరి అదృష్టం వొకరికి వస్తుందా? గతిలేనిదాన్ని కొడుక్కిచేసి, మేనల్లుడికి పెద్ద సంబంధం మంచి అందమైన పిల్లనూ తెచ్చి చేశాడని మామయ్యగారిని గురించి అనుకుంటారు. కాని అవన్నీ మనం పట్టించుకుంటే యెలా?"

రామం జేబురుమాలుతో ముక్కు తుడుచుకుంటుంటే రవణమ్మ సాఫీగా అంది. "ఓ కావిడ యీ వేళ' తేలిగ్గా అనేసింది. నివ్వు అత్తారింట్లో హాయిగా బతికాలని

★ గోడమీద బొమ్మ ★

వెళ్ళిపోయావని, యెటొచ్చీ, ఆ పార్వతి బ్రతుకు నట్టేట మునుగుతోందని—ఏంటో లోకులు కాకులు!"

ఇంతలో వెంకట్రావు ప్రవేశించాడు.

"ఏమోయ్ బావా! మాలాంటివాళ్ళం యేదో ఆలస్యం చేశామంటే అర్థంవుంది." రామం మాట్లాడలేదు.

"చిత్రకారులు యెంత గొప్పవాళ్ళంటావ్? నీ పెళ్ళాంలాంటి వాళ్ళను చూసే నిరీక్షణ చిత్రాలు చిత్రించారు."

"బాగుంది సరసం!" అందుకుంది రవణమ్మ.

"అరె! తెలివితేటలు హెచ్చిపోతున్నాయే. పరాయి స్త్రీ నేరం చేసినా, పెళ్ళాం నేరంచేసినా, నిజం చెప్పేవాడికి అందరూ వొక్కటే నే! ఉన్నది చెప్పటానికి వావివరసలు చూడాలా?" బట్టలు మార్చటం పూర్తిచేసిన వెంకట్రావుని కూర్చోమని సైగచేశాడు రామం.

"మా యింట్లో నాకు మర్యాదెందుకోయ్! అరె! నువ్వు చాల నీరసంగా కనిపిస్తున్నావే! ఈతముల్లు విరగకొట్టే కాలం యిది. సరి! ఆకాలంలో నీలా నేనుంటే యిప్పటికి యీ మీసం పండిపోయేదే—మీఅక్కయ్య విడాకులూ పుచ్చుకోనేదీ!"

"ఛా! యేంటండీ ఆ మాటలు? ఎప్పుడూ ఆ పాత గొప్పలు చెప్పుకోవటంతో సరి!"

"అదిగదిగో అలాగే కుయ్యోద్దంటాను. గొప్పలు కావే అవి." రామంవేపు తిరిగి "ఉన్న ఫేక్టు చెప్పాలి బావా? నాలా లైఫ్ యెంజాయ్ చేసినవాడు ఎవడూ లేడు! 1930—1935 సంవత్సరాలలో నాలా షూట్లు వేసిన మగాడే డంటాను. అప్పుడు డిస్ట్రిక్ట్ కలెక్టరు దగ్గర తప్పించి అలాంటి షూట్లు యెవరిదగ్గరా వుండేవి కావు—ఇవన్నీ ఫేక్ట్స్—మరి నమ్మకపోతే నేనేం చేస్తాను?"

రామం మెల్లగా అన్నాడు. "ఇదీ అదీ రెండూ నువ్వే చెప్పాలా బావా?" ఇంతలో రవణమ్మ అందుకుంది—

"విసేవాళ్లుండాలి గానీ, తమ్ముడూ! యిలా భోజనం మానేసి, వీళ్ళగురించి, వాళ్ళగురించి కబుర్లెన్నయినా చెప్తారు."

వెంకట్రావు భార్యమాటలు చులకనగా స్వీకరించి "బావా! ఇప్పుడున్న *D. S. P* నా క్లాస్ మేటోయ్! వుత్తమొద్దు. వాడికి నేను ఇంగ్లీషు చెప్పేవాణ్ణి. రెండుసార్లు మొత్తేశాను కూడాను. పెద్దవాళ్ళ అబ్బాయిలు మొద్దబ్బాయిలైనా ఆఫీసర్లు కాక పోతారా?"

రామం మెల్లగా, "ఈ *D. S. P* గురించి చాలసార్లు చెప్పావు బావా!" అన్నాడు. గోడగడియారం వేపు చూసి, "అప్పుడే తొమ్మిది దాటిపోయిందోయ్. వేగంగా వెళ్లు మరి!" అన్నాడు వెంకట్రావు మాటల వరస మార్చివేస్తూ.

"సాయంత్రం విషయం చెప్తావని యింత వరకూ వున్నాను."

"ఓహో, అదా?" అని నవ్వాడు వెంకట్రావు. పెళ్ళాంవేపు తిరిగి, "ఏమే! మొన్న మనం తిరుపతి వెళ్ళినప్పుడు అక్కడ ఒక మనిషిని చూడలేదూ?"

"ఎందర్ని చూడలేదని - వారందరిలో మీరన్న..."

"అదికాదే! ముసలాడిగా లేని ముసలాడు."

రవణమ్మ నవ్వాపుకోలేక పోయింది. రామం, "దాని మాటకేంగాని బావా!" అని గొణిగాడు.

"అది కాదోయ్! అతడికి డెబ్భయి ఆరేళ్లట. మాస్తే యాభైలో వువాడిలా వున్నాడు. ఎలా యీ శరీరం వుంచగలిగావయ్యా అంటే చెప్పాడు - వాడి జీవితంలో కాఫీరుచి యెరగడట. చాప తప్పించి, పరుపులు, మంచాలమీద పడుకోవటం తెలీదట! - ఇంకో సంగతీ చెప్పాడులే-అది చెప్పకముందే గ్రహించాను." రామం తల నెమ్మదిగా మొత్తుకుని, "అబ్బా! అవన్నీ నాకెందుకు బావా! మా భద్రం బావ సంగతి!"

"అయితే! లే" అంటూ తనూ లేచాడు. రవణమ్మ తీక్షణంగా భర్తవేపు చూస్తున్నదల్లా గప్పున ముఖం త్రిప్పింది. గుమ్మం దాటగానే వెంకట్రావు గొణగటం ప్రారంభించాడు.

"బావా! ఉన్న ఫేక్టు చెబుతున్నాను. అక్కడ నేను ఆ విషయాలు చెప్తే అది విని అడగనివాళ్ళకికూడ చెప్తుంది! ఆడాళ్ల నోట్లో నూగింజ దాగదు. ఒక మర్యాదస్తుని గుట్టు యిలా ఆ నోటా యీనోటా ప్రాకితే యెంత అప్రతిష్ట!"

ఇంత నమ్మకుండా యీ యిరవైయేళ్ళు యెలా సంసారం చేసావ్ బావా అని, యింకో సమయంలోనైతే యెదురుప్రశ్న వేసేవాడు. వెంకట్రావు ముందుకునడుస్తూ, "ఏమని చెప్తానోయ్! అంతా చాల హృదయాన్ని పట్టుకు నేద్చేశ్యాలు. ఇంతకీ మీ మామయ్యనిఅనాలి" అంటూ ఎలక్ట్రిక్ స్తంభందగ్గర ఆగాడు. పైన దీపం వెలుగుతోంది.

"నేనే ఐతే ముష్టి వెధవ, కొడుకు పోతేనని విరగడయ్యేదని యింటినుంచి తగిలేసేవాణ్ణి. దెబ్బకు దయ్యమైనా జడుస్తుంది."

"భద్రం మా మామయ్య నేమన్నా అన్నాడా?"

"నోటికొచ్చినట్లల్లా కూసేడు...ఎందుకులే...మంచి చెడ్డా ఆలోచించిన మనిషనా మనం చెప్పుకోడానికి - చిన్నపిల్లైనా పార్వతోయ్, మనిషి జన్మయెత్తినందుకు నిజానికి కట్టుబడింది. అలాంటివాళ్ళు విగత జీవులైనా మనం యేడవనక్కరలేదు."

వెంకట్రావు తరువాత చాల చులకనగా అన్నాడు. "ఇంతే జరిగింది. మిగతావిషయాలు మేం ఏదో పడతాం. నువ్వెళ్ళు" అంటూ తిరిగి పోతూంటే రామం చెయ్యి పట్టుకుని, అడగాలనుకున్నది అడగలేక తటపటాయిస్తుంటే, వెంకట్రావు, "వాడు రాత్రి మహోఘనకార్యం చేసినందుకు తెల్లారేక అలకసాగించాడట! యీ వేళయింటికి రానేలేదు! పీడా పోయిందనుకుంటే యిదొకటి అఘోరించాంగా! ఆ ముసలాయన కడుపుచించుకుంటే కాళ్ళమీద పడుతుంది! ఆఫీసునుంచి వచ్చాక నాకదేపని..."

"కనిపించాడా?"

"ఎటుపోతాడు? వాడున్నాడుగా! రంగం అంటే రాజమండ్రీ పంపించే డిస్పాచింగ్ గుమస్తా!"

"కిష్టయ్యగారింట్లోనా?"

"వాడింట్లో లేడనుకో - సమయంవస్తే వుత్తవెధవ కాళ్ళు కూడ పట్టవలసివస్తుంది. ఆనతి వెధవ సంగతి తెలీదూ?"

"కిష్టయ్య నాలుగు చీవాట్లు పెట్టి పంపించేవాడే!"

"ఇంకా మనిషి తాహతు తెలంచలేవోయ్! నన్నడుగు వాడ్ని గురించి నిసలైన భోగట్టా చెప్తాను. నువ్వు నమ్మవులే. మా మావయ్య ప్రియమిత్రుడే

యిలా చేస్తాడా అని—వాడా, ఐదుగురు పిల్లలతండ్రైనా, పుర్రాళ్ళలో పుర్రాడు, చవటల్లో చవటానూ. సినీమాకి వెళ్ళటానికి కూడా పావలా అర్ధణాకి పెళ్ళం యెదట చెయ్యిచాపవలసిందే. ఆడదాని పరిపాలన. వాడూ మగాడేనా అని—!"

"మనం ఆవిషయం యెందుకను కోవాలి బావా!"

"అనుకోవద్దూ! పిల్లల తల్లిలావుంది కూతురు. వాడి వొంటిమీద యీగ వాలినట్లులేదే! క్రొత్తసినిమా వచ్చిందంటే సరి, ఆ పట్టబుర్ర గాంధీక్లాసులో మొదటి ఆటకే కనిపిస్తుంది. ఇక వెళ్ళి భోజనంచేసి హాయిగా పడుకో, బాగా అలిశావు."అని అంటూనే వంకరటూపు యింటి ముఖం పట్టాడు.

ఒక యింటికి చిచ్చు అంటుకపోవడానికి తనేవిధంగా కారకుడయ్యాడో, ఆ ఆలోచనలు మనస్సులో గాలికి రేగినమంటల్లా దహించివేయటం వలన కొంతసేపటివరకూ కదలలేకపోయాడు. రామంఅ ఎత్తైన కాలవగట్టునే నిలబడిపోయాడు. ఆఇంటిని చక్కబర్చడానికి చెయ్యవలసింది ఎంతైనా వుంది కానీ తను చెయ్యగలిగిందేమీ లేదు. లేవటానికి కుంటివాడై, అరవటానికి మూగవాడై, ఆ మంటలను యెవరో వచ్చి ఆర్పేవరకు ఆ భయానక దృశ్యాన్ని చూస్తూ వుండవలసిందే! ఇంతకంటె యే విధంగాను మెరుగైన పరిస్థితుల్లో లేడు. రవణమ్మ ఎవరో మనిషిమీద పెట్టి తన పుద్దేశాలను వెళ్ళగక్కటం, యీ ఆలోచనా ప్రవాహాన్ని మరింత బాధామయం చేసింది. తను పెళ్ళి చేసుకుని, తనచెల్లెలు సంసారాన్ని కూలద్రోశానని తన్ను తాను నిందించుకుంటూ మెల్లగా ముందుకు కదిలాడు.

తల వంచుకుని నడుస్తున్న మనిషి చప్పున ఆగిపోయాడు. కొదంబరివారివీధి-ఇంచుమించు రెండు బారల వెడల్పుగల సిమెంటు రోడ్డు, దీపం వెలుతురు పడుతోంది. రోడ్డుమీద బొగ్గుతో వ్రాసిన బొమ్మ వుంది. అడుగున పెద్ద అక్షరాలతో "కోతి" అని వ్రాసి వుంది. ఆ రెండు అక్షరాలు చూడకపోతే రామం ఆగేవాడు కాదు. అందంగా వున్న ఆ మనిషిబొమ్మ కోతి యెలా అవుతుంది? హేట్, అఫ్ సూటు, బూటు, నడుంకి బెల్టు, క్రాఫంగుతో బింకంగావున్న మనిషి, కులాసాగా నడుస్తున్నట్లుంది. నోటివద్ద "కబుర్లు, కోతలు" అని, కడుపులో "స్వంతలాభం" అని వ్రాసివుంది. ఆ బొమ్మవేపు కొంతసేపు దీక్షగా చూశాడు. కొట్లు ముందుకు వేస్తూ యింకో విషయం గమనించాడు. ఆ బొమ్మకు యెడమవైపు కమీజు మీద చిన్న గుండెకాయ బొమ్మ వుంది. అది చూసాక మళ్ళీ వెనుకకువచ్చి నిదానంగా ఆ బొమ్మ వేపు చూశాడు.

ముందుకు ఆలోచిస్తూ సాగాడు. రెండవ దీపంవద్ద రోడ్డుమీదనే యింకో బొమ్మ వ్రాయబడి వుంది. ఆ చేరువలో యే పిచ్చివాడైనా యింకా యిలాంటి బొమ్మలు గీస్తున్నాడేమో అని యిటు అటు చూసాడు. నిశ్శబ్దంగా వున్న ఆ వాతావరణంలో ఆ బొమ్మదగ్గర చాలసేపు నిల్చున్నాడు. చేతిలో కర్ర, నోటిలో చుట్ట, కాళ్ళకు కళ్ళకు జోళ్ళతో, షేర్వాణి పంచెకట్టుకుని వున్నట్లున్న ఆ బొమ్మ బొజ్జలో "మోసం" అని వ్రాయబడివుంది. మనిషి చాల అట్టహాసంగా వున్నాడు. షేర్వాణి రెండు జేబుల్లో రెండు కార్డులున్నాయి - ఒకదానిమీద "డబ్బు", రెండవదానిమీద "అధికారం" అని వ్రాసివుంది. ఈ బొమ్మకు కూడా చిన్న గుండెకాయేవుంది. రామం ముందుకు సాగుతూనే, ఆ బొమ్మకు చుట్టూ వ్రాసిన "పశువు" అన్న మాటలను మళ్ళీ మళ్ళీ చదువుకున్నాడు.

కొద్ది నిమిషాలక్రితం వున్నంత చంచలత్వం మనసులో యిప్పుడు లేకపోవటంచేత, తలెత్తి ముందుకు నడుస్తున్నాడు. అగ్రహారంవీధికి పోయే ఒక చిన్న సందు మొదటిలోని - పాడుగోడ యెదురైంది. ఆ వీధిలోని చివరదీపం ఆ సందు మొదట్లో వుంది. దీపపువెలుగు స్పష్టంగా ఆ పాడుగోడమీద పడుతోంది. దగ్గరగా నిల్చుని ఆ గోడమీది బొమ్మవైపు నిదానంగా చూశాడు. శరీరమంతా ఒక్కసారి పులకరించింది. మనసులో ధైర్యాన్ని చూపించే ఆలోచనలు దొంతర దొంతరలుగా క్రమ్మివేసాయి. ఇటువంటి అపూర్వమైన అనుభూతి యెప్పుడూ కలగలేదు. గోడమీద గౌరవంగా తల ఒకసారి ఆన్చాడు. తన జీవితంలో ఒక క్రొత్త వెలుగును చూపించిన ఆ బొమ్మను గీసిన వాని పేరు తల్చుకోడానికైనా తెలియలేదని విచారించాడు. తన చుట్టూ చూసుకున్నాడు. వక్షాన్ని కుడిచేతితో తడుముకొన్నాడు! "అవును తనది పెద్దగుండె కాకపోతుందా?" - "మనిషి, మనిషి" అని బొమ్మక్రింద వ్రాసివున్న అక్షరలను వుచ్చరిస్తూనే వెళ్ళిపోయాడు.

కాలక్షేపం

(5-వ పేజీ తరువాయి)

నిజమే. స్నానం చెయ్యకుండా కూర్చుంటే, భగవధ్యానం సులభంగా కుదురుతుందా? మెదడు నిర్మలంగా హాయిగా ... లక్ష్యంతో ఉంటుందా? ఆహారంలో కూడా మత్తు ఎక్కే పదార్థాలు భుజిస్తే భగవంతునిమీద బుద్ధి లగ్నమవుతుందా? "కంసరిపున్ యదూద్వహున్ స్తుతియొనరించి కల్మష విదూరుడ"ను కావాలి అంటే, ఆ కంసరిపుని స్తుతి చెయ్యడానికీ, అభజన చెయ్యడానికీ తగిన స్థిమితం సాధకం ఉండాలి. "స్నానజపాది విశేష సత్క్రియాతతికిని మ్రొక్కు"అన్నాడు. స్నానానికి జపానికి ఒక సలాం అన్నాడు. కాని, శ్రీకృష్ణుని స్తుతిస్తూ కూర్చుంటానన్నాడు. ఇదిమాత్రం జపంకాదా?

జపం అంటే ముక్కు మూసికొని ఎవ్వరితోనూ మాట్లాడకుండా తులసితావళం త్రిప్పడం కాదు. భజన చేయడం కూడా జపమే. "జిహ్వే కీర్తయ కేశవం మురరిపుం". కేశవుని, మురారిని నాలుకతో కీర్తించు. అదే జపం - భక్తిమార్గాన్ని అనుసరిస్తే నోములు, వ్రతాలు, దీక్షలు, మొదలైన కర్మకాండ ఏవీ అక్కరలేదు అన్నారు. ఈ వైష్ణవ బోధామృతసారం అంతా ఒక్క ముక్కలో చెప్పవలెనంటే భగవంతుడు భక్తిసాధనమూలంగాతప్ప మరొకవిధంగా మనకు చిక్కడుఅన్నారు.

"చిక్కడు వ్రతముల గ్రతువులఁ;
జిక్కడు దానముల శౌచ శీల తపములఁ;-
జిక్కడు యుక్తిని; భక్తిని
జిక్కినక్రియ నచ్యుతుండు-సిద్ధముసుండీ."

తా॥ వ్రతములవల్లను, క్రతువుల (యజ్ఞయాగాదుల) వల్లను, దాన ధర్మముల వల్లను, శౌచము (శుచి, మడి, ఆచారము) వల్లను, శీలము (సత్ప్రవర్తన) వల్లను, తపస్సులవల్లను, యుక్తివాదమువల్లను భగవంతుడు మనకు చిక్కడు. అచ్యుతుడు (భగవంతుడు) భక్తిమార్గమువల్ల జిక్కినవిధముగా, పై విధములవల్ల జిక్కడు. ఇది స్థిరమైన సిద్ధాంతము సుమ్మా అన్నారు.

శహబాస్. తథాస్తు! నిజమే. భవసాగరం యీదడానికి భక్తి అనేది గొప్ప తెప్ప. భవరోగార్తులైన వారికి భక్తిఅనేది పరమహంస క్రియ. సంసారవ్యామోహబంధములతో బాధపడేవారికి అది దివ్యౌషధం. కాని, ఔషధం అనేదిఉన్నప్పుడు దానికిఅనుపానం అనేది ఉంటుంది. దానికి పథ్యంకూడాఉంటుంది కాని, ఏవిధమైన నియమ నిషేధాలున్నా,

కాలక్షేపం

పథ్యపానములున్నూ లేకుండా ఇచ్ఛా పథ్యంగా (సుగుణశీలముతో కూడా నిమిత్తం లేకుండా) యథేచ్ఛగా సేవించదగినగో సాయిటకా యీ భక్తిమార్గం అన్నారు. నూనె, ఆవ, గుమ్మడికాయ, కంద, బచ్చలి కూడా తినవచ్చు. ఆవకాయతో అన్నం తింటూ భక్తిమార్గాన్ని సేవించవచ్చు. పురుషులకు స్త్రీపథ్యం గాని, స్త్రీలకు పురుషపథ్యంగాని అక్కరలేదన్నారు. ఇచ్ఛాపథ్యంగా సేవించదగిన భవరోగ నివారణౌషధం "భక్తి" అన్నారు. దీనినే శ్రీమాన్ ఆసూరి రామానుజులవారు గాలిగోపురం మీద కెక్కి ఉచితంగా అందరికీ ఉపదేశించారు. ఇందులో భేదం లేదన్నారు. భక్తిమార్గంలో అందరూ సమానులే గనుక కట్టుబాట్లుగాని, హెచ్చుతగ్గులుగాని, మిట్టపల్లములుగాని ఉండనక్కరలేదు. సంఘం అంతటినీ ఒక్కటే క్లాసుగా కూర్చోపెట్టి పాఠం చెప్తానన్నారు. చెరువునకు గట్లు అనేవి ఉంటేనే అది చెరువు అవుతుంది. గట్లను పడగొట్టి ఒక్కటే మైదానం చేస్తే అది చెరువు కానేకాదు. సంఘం కూడా అంతే కట్టుబాట్లు అనేవి ఉంటేనే సంఘం. కట్టుబాట్లుగాని, నియమ నిబంధనలు గాని లేనటువంటిది సంఘమే కాదు. బి. యే. క్లాసు మొదలుకొని ప్రయిమరీక్లాసు వరకూ అందరినీ ఒక్కటే తరగతిగా కూర్చోపెట్టి పాఠం చెప్పడంగాని, "ముక్తిసాధన చెయ్యండి" అనడం గాని సాధ్యమయ్యే పనికాదు. సర్వసమత్వదృష్టి అనేది పరమ హంసలకు సాధ్యం అవుతుందికాని పామరులకు కాదు. శ్రీమాన్ ఆసూరి రామానుజాచార్యులవారికి ఆ విషయం తెలిసినా, దానిని వారు లక్ష్యం చేయలేదు. స్టాలిన్‌గ్రాడ్ యుద్ధాన్ని హిట్లరు సాగించినట్లుగా తమ ప్రచారం సాగించారు. సమత్వం అనేది సంఘంలో ఎట్లా ఉంటుంది? గాంధీజీని మనము మహాత్ముడన్నాము. కాని, శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులుగారు గవర్నరుజనరలు ఉద్యోగం చేసినప్పటికీ, ఆయన ఆ మహాత్మునితో సరిసమానంగా వియ్యం, నెయ్యం చేసినప్పటికీ, ఆచార్యులవారిని "మహాత్ము"డని అంటున్నామా? కీర్తిశేషులైన పొట్టి శ్రీరాములు గారివంటి అహింసాధర్మ నిరతులు ఇంకొక 11 మంది దేశంలో ఉంటే చాలునని గాంధిమహాత్ముడు అన్నాడు. కాబట్టి పొట్టి శ్రీరాములుగారివంటి విశుద్ధ సంకల్పుల జాబితాలో శ్రీమాన్ రాజగోపాలాచారిగారు కూడా, మహాత్ముని లెక్క ప్రకారం, చేరలేదని అర్థమౌతోంది. కాబట్టి మహాత్ముని లెక్క ప్రకారంగా పొట్టి శ్రీరాములుగారికి గల ఉన్నత గౌరవస్థానము రాజగోపాలాచార్యులవారికి కూడా లేదని అన్వయించాలి. గాంధీజీ, రాజాజీ ఒక్కటే స్థాయిలో ఉండగల సరిసమానులు అవుతారా? వారి వారి ఆత్మసంస్కారమును బట్టి అంతటి తరతమ భేదాలు ఉంటునప్పుడు, "సర్వమానవ సమత్వం" అనేది భక్తిమార్గంలో మాత్రము సులభ సాధ్యమా?

రామానుజులవారు ఎప్పుడైతే యిచ్ఛా పథ్యంగా యథేచ్ఛగా భక్తిసాధన చేసి తరించవచ్చునన్నారో, ఎప్పుడైతే జప తప హోమాది కర్మకాండల కఠోర దీక్షలతో నిమిత్తం లేదన్నారో, ఎప్పుడైతే సంఘంలో క్లాసు తేడా లేదన్నారో, అప్పుడే, ఆయన మతం దివ్యంగా ఉన్నదని, జనం ఆయన వెంటబడ్డారు. "ధర్మం గచ్ఛామి, సంఘం గచ్ఛామి, బుద్ధం గచ్ఛామి, శరణం గచ్ఛామి" అని బుద్ధుని వెంటబడినట్లుగా "శ్రీమతే రామానుజాయ నమః" అని ఆచార్యులవారి వెంటబడ్డారు.

ఈ భక్తిమార్గంలో కన్పించే బ్రహ్మ ఏ రూపంలో ఉంటాడు? "ఆనందో బ్రహ్మ" అన్నారు. "ఆనందం" అనేది బ్రహ్మ. బ్రహ్మానందపదవి లభించడమే ఆ పరబ్రహ్మను చేరడం. ఆనందం అంటే ఎట్లా వస్తుంది? ఇంద్రియములన్నీ ఒక్క దానిమీద లగ్నమై, ఇంద్రియములన్నీ తీగలు శ్రుతిచేసినట్లుగా ఒక్కసారిగా రసోద్దీపన పొందినట్లయితే, ఆ పరవశత్వమే బ్రహ్మానందం. భజన చేసేటప్పుడు చక్కని సంగీతం చెవి కింపుగా ఉండాలి. ముక్కుకు చక్కని వాసనగల పరిమళం తగులుతూ ఉండాలి. రుచ్యమైన చక్కెరపొంగలి వగైరా ప్రసాదములు జిహ్వ కింపుగా ఉండాలి. ఒంటినిండా మంచిగంధం పూసికొని భజనకు కూర్చోవాలి. కంటికింపుగా స్వామికి అలంకారాలు చెయ్యాలి. ఈ విధంగా:

"కస్తూరి రంగరంగా!
కావేటి రంగ రంగా!
పరిమళ రంగా!"

అని భజనచేస్తూ శ్రీరంగనాథుని సేవించాలి. కఠోరములైన శివదీక్షలు యిక్కడ పనికిరావు. వీరశైవాన్ని ధిక్కరించింది శ్రీవైష్ణవం.

"నీ శివదీక్షాపరురాలనురా
శీలమెంతైనా విడువనురా"

అంటే లాభంలేదు. "అటువంటి దీక్షలన్నీ తుంగలో తొక్కివేయి" అన్నాడు శ్రీవైష్ణవుడు. భక్తిమార్గంలో "మామేకం శరణం వ్రజ" అని భక్తుడు పూర్తిగా శరణాగతుడు కావాలి.

శృంగారరసంలో భక్తిరసాన్ని మిళితం చేసింది శ్రీవైష్ణవం. రాధాకృష్ణ ప్రణయ తత్వరూపంలో జగత్తు అంతా రాసక్రీడలు చేస్తోంది అన్నారు వైష్ణవమత ప్రకాశకులు. జయదేవుని గీతగోవింద కీర్తనలు, నారాయణతీర్థులు గారి తరంగములు, సారంగపాణి పదములు, క్షేత్రయ్యగారి మువ్వగోపాల పదములు దేశాన్ని వైష్ణవ భక్తి ప్రభావ ప్రవాహంలో ముంచివేశాయి. రాధాకృష్ణ ప్రణయ పరమార్థములతో దేశానికొక నూతన ఆవేశం కలిగించాయి. ప్రపంచమంతా ప్రణయ రాగావళిగా, జగత్తంతా జావళిగా పరిణమించింది.

"చేతిలో వెన్నముద్ద
చెంగల్వ పూదండ
బంగారు మొలత్రాడు
పట్టుదట్టి
సందిట తాయతుల్
సరి మువ్వ గజ్జలు
చిన్నికృష్ణమ్మ నిన్ను నే చేరికొలుతు"

అని పాడుతూ, తమ పసిబాలురను ముద్దు పెట్టుకొనే తల్లులందరూ ఆ శ్రీకృష్ణుని భజనచేసే భక్తులే. ఈవిధంగా శ్రీకృష్ణావతార తత్వం మన జీవితంలో జీర్ణించిపోయింది. అయినప్పటికీ భగవంతుణ్ని మధ్యమధ్య మరచిపోతూనే ఉన్నాము. ఏ ధనుర్మాసంలోనో భజనలు చేస్తాము. మద్దెలలు తాళాలు పగలిపోయేటట్లుగా గంటకు 60 మైళ్ళ వేగంలో పంజాబు మెయిలు లాగున "పరాకు సేయుట, పరాకు సేయుట, పరాకు సేయుట. పాడి గాదురా" అని గొంతుక చించుకుంటాము. ధనుర్మాసంతో యీ భజన పూర్తి అవుతుంది. ఈ భగవద్భజన చాలించిన తర్వాత, భగవంతుని మీద పరాకు చిత్తగిస్తాము. నిజంగా పరాకు చిత్తగించేది మనమే గాని మన విషయంలో భగవంతుడు పరాకు చిత్తగించడు. అందువల్ల—

"పరాకు చేయుట పాడిగాదురా
పరమపురుష వరదా"

అనే పల్లవితో మాటిమాటికీ భగవంతుణ్ని ధన్యాసిరాగంలో హెచ్చరించవలసిన పని లేదు. ఆ హెచ్చరిక మనమనస్సుకు మనమే చేసుకొని "ధన్యోస్మి ధన్యోస్మి" అని దధ్యోదనం ప్రసాదం స్వీకరించడం మంచిది. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras


పంచతంత్రం
మిత్రలాభం
కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి
"కావుననే అత్యాశకు-పోవుటెపుడు హానికరము.- ఉన్నంతలో తృప్తి పడుట-భుక్తి, ముక్తి దాయకము..- ఇపుడింట్లో సరుకులేమి-వున్నాయో చెబుతావా?"
"కొంచెముగా బియ్యము, మరి కొంచెముగా నువ్వులు మన ఇంట్లో ఉన్నాయిగదా! వాటిలోనే వండుతాను."
ఆబ్రాహ్మణుడు సరేనంటు- వీధి లోనికేగాడు.- భార్య నువ్వులగింజ లపుడు-దంచి పప్పుచేసి వీధి- వాకిట్లో ఎండబెట్టి-ఇంటిలోకి పోయింది.
ఇంతలోన కోడిపుంజు వచ్చి నువ్వు పప్పునంత కాళ్ళతోటి కెలికి కెలికి చిమ్మి పాడు చేసినది.
"అయ్యయ్యో! నా రాతా!- నువ్వు పప్పు కాస్తా ఈ -పాడు కోడి ముట్టుకుంది.-రేపటికది పనికి రాదు.- నువ్వుపప్పు తీసుకుని- ఎవరైనా నువ్వులిస్తా-రేమో అడిగొస్తాను."
విప్రుని సతి నువ్వు పప్పు చేటలోన పోసుకుని ప్రక్క యింటికేగినది. 'పప్పు తీసికొని నువ్వులు ఇస్తారా' అని అడుగగ-....
ప్రక్క యింటి గృహిణి మురిసి- ఖరీదు మంచి చౌక బేరమనుకొని సంతోషించెను.- పప్పు పుచ్చుకొని నువ్వులు- తీసుకువస్తున్నదామె.- ఈ సంగతి భర్త చూచి-"ఏమని" అని అడిగాడు.
"మన నువ్వులు చేరెడిచ్చి చేటనిండ నువ్వుపప్పు వారినుండి కొంటున్నా!"
"ఓసి! వెర్రిదానా!- ఇందులోన మోసమేదో- తప్పకుండ వుండియుండు. -బహుశకా ఆ నువ్వుపప్పు- పాడై పోయినదేమో!" అని బేరం పడగొట్టెను.
(వీణాకర్ణుడు చూడాకర్ణునితో:-)
"అంతకుముందే నేనా- ఇంటికి భిక్షాటనకై- వెళియుండినందున ఈ- మాటలన్ని విన్నాను.- ఇంతకు నే చెప్పెడిది:-(ప్రతిదానికి ఏదో ఒక- కారణముండుంది గదా!"
సంభాషణ ముగియగానె- అలసిపున్న యతులిద్దరు- పడుకొని నిదురించారు.
హిరణ్యకుడు:
"వారి మాట విన్నప్పటి- నుండి నాకు గుండెలో- బండరాయి పడ్డది.- నా కొడుకును, బంధువులను- సేవకులను, అందరిని-వారిబారి నుండి ఎట్లు- తప్పించాలో తెలియక-కలవర పాటొందితిని."
"అందరినీ ఒక్కచోట-సమావేశ పరచి నాను.- రాబోయే ఆపద యిది- అని వారికి వివరించితి.- గత్యంతరమేది లేక- వెంటనే మేమందరమూ- ఇల్లూ వాకిళ్ళు వదిలి- దూర వనప్రాంతా లకు- పోదామనుకొన్నాము.
"పయిలుదేరి కొద్దిగజాలు నడిచామో లేదో ఒక మాయదారి గండుపిల్లి ఎదురై బెదిరించింది."
8


ఫిబ్రవరి విడుదల
భాస్కర్ ప్రొడక్షన్సు వారి చిత్రం
బ్రతుకుతెరువు
దర్శకుడు: రామకృష్ణ